


తెలుగు జాతీయ దినపత్రిక





epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 152 పేజీలు: 12 వెల: 6.50






# ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పండుగలు ప్రారంభం

## రూ.7,000ల ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీతో తొలి పండుగ నేడు

## ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి మూడవ సంతకం

## చారిత్రాత్మక నిర్ణయం.. ఇకపై రూ.4000 పింఛను

"నేడు మీరు అందుకుంటున్న రూ.4000లో మన ప్రభుత్వ హయాంలో పెంచిందే రూ.2875 అని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను"

"గత ప్రభుత్వం విడతల వారీ పెంపు అంటూ చేసిన మోసంతో ఒక్కొక్కరికి రూ.32000 నష్టం"





జూలై నెల పింఛను
రూ. 4000

+



ఏప్రిల్, మే, జూన్ నెల పింఛను పెంపు
రూ. 3000

=



మొత్తం
రూ. 7000

### పేదలకు అండగా "ఎన్టీఆర్ భరోసా"

- 28 వర్గాలకు చెందిన 65,18,496 మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ
- దేశ చరిత్రలో తొలిసారిగా ఒకే రోజు పింఛన్ల కోసం రూ.4408 కోట్ల పంపిణీ
- పెరిగిన పింఛన్లతో ప్రభుత్వంపై ప్రతి నెల అదనపు భారం రూ.819 కోట్లు,
- గడచిన మూడు నెలలకు పెంచిన పింఛను కోసం చేస్తున్న ఖర్చు రూ.1650 కోట్లు
- వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకు రూ.3000 నుంచి రూ.4000లకు పెంపు
- దివ్యాంగులకు ఎన్నడూ లేని విధంగా పింఛను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంపు
- తీవ్రమైన అనారోగ్యంతో వీల్ చైర్ లేదా మంచానికి పరిమితమైన వారికి పింఛను రూ.5 వేల నుంచి ఏకంగా రూ.15000లకు పెంపు
- కిడ్నీ, కాలేయం, తలసీమియా బాధితులకు రూ. 5 వేల నుండి రూ.10,000లకు పెంపు
- కుష్టువ్యాధి కారణంగా వైకల్యం పొందిన వారికి నెలకు రూ. 6 వేలు

## ఇకపై నెలనెలా 1వ తేదీన ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ

## మీ భద్రత – మా బాధ్యత

జారీ చేసిన వారు : కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం.



వెంకయ్య నాయుడిపై రూపొందించిన 'మహానేత' పుస్తకాన్ని ఆదివారం వర్చువల్‌గా ఆవిష్కరించిన ప్రధాని మోడీ

# అమ్మ పేరుతో ఓ మొక్క నాటండి

>> అమ్మ పేరుతో తాను ఒక మొక్కను నాటానని.. మీరు కూడా తల్లి పేరుతో మొక్కను నాటంటి అని సూచించారు.

గత మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరిలో మాట్లాడిన ప్రధాని మోడీ.. అప్పుడు చెప్పినట్లుగా మళ్లీ మీ ముందుకు వచ్చినట్లు తెలిపారు. తమ ప్రభుత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసం చూపించారని.. తాము దేశంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో రుతుపవనాల రాకతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. ఎన్నికల కారణంగా మన్ కీ బాత్ కార్యక్రమం కొన్ని నెలలపాటు ఆగిపోయిందని తెలిపారు. కానీ మన్ కీ బాత్ లక్ష్యం మాత్రం దేశంలో కొనసాగుతోందని వివరించారు. 2024 లోక్‌సభ ఎన్నికలు ప్రపంచంలోనే చాలా పెద్దవని.. సుమారు 65 కోట్ల మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో తాను కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు.

జూన్ 30 చాలా ప్రాధాన్యం ఉన్న రోజు అని.. మన గిరిజన సోదర సోదరీమణులు 'హల్ దివస్'గా జరుపుకుంటున్నారని ప్రధాని మోడీ తెలిపారు. వీర్ సిధు, కాన్హూలకు సంబంధించిన రోజు అని.. వారు బ్రిటిష్ వారి వివక్ష చట్టాలు, నిబంధనలను వ్యతిరేకిస్తూ సంతాలి ప్రజల కోసం తీవ్రమైన పోరాటం చేశారని నరేంద్ర మోడీ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. 'చీర్ 4 భారత్' హ్యాష్ ట్యాగ్‌తో ఆటగాళ్లను ప్రజలు ప్రోత్సహించాలని ప్రధాని సూచించారు.

# పెన్షన్ల పంపిణీ

>> అధికారులు డౌన్లోడు చేసుకోవాలని చెప్పారు. ఫించన్లు పంపిణీకి గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బందితో పాటు అవసరమైన ఇతర విభాగాల సిబ్బందిని కుడా వినియోగించుకోవాలన్నారు.

**నేడు పెనుమాకలో పెన్షన్లును పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై1వ తేదిన ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో పెనుమాకలో ఉదయం 6గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం జరిగే ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు, ప్రజలతో ముచ్చటిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65,18,496 మంది లబ్ధిదారులకు రూ.4,408 కోట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా స్వయంగా సిఎం కుడా ఫించన్లు పంపిణి కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు అంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు.

# సమస్యలకు తక్షణ పరిష్కారం!

>> మలను ప్రోత్సహిస్తామన్నారు. అటవీ సంపదను కాపాడి, పచ్చదనాన్ని పెంచుతామని చెప్పారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. తీర ప్రాంతాల్లో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. చలనచిత్ర రంగానికి రాష్ట్రంలో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పుతామని వివరించారు. సిని పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంతో పాటు, ఆ రంగంలో యువత ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తానని పవన్ కల్యాణ్ హామీని ఇచ్చారు. విశాఖ ఎజెన్సీలో మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థకు మహార్దశను కల్పిస్తామన్నారు. జూలై1 నుంచి తన సొంత నియోజకవర్గం పిఠాపుర వెళ్తున్నారు. జూలై1 నుంచి మూడవ తారీఖు వరకు ఆయన అక్కడే ఉంటారు. ఆదివారం ఉదయం హైదారాబాద్ నుంచిరాజమండ్రికి చేరుకుంటారు. రోడ్డు మార్గంలో గొల్లప్రోలులో ఫించను పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం చేబ్రోలు నివాసానికి చేరుకుంటారు. పిఠాపురం నాయకులతో, వీర మహిళలతో, స్థానిక ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. 2వ తేదిన కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 10గంటల నుండి 11.30గంట వరకు పంచాయతీ శాఖ అధికారులతో, 11.30గంటల నుంచి 12.30 గంటల వరకు జలవనరులశాఖ అధికారులతో, 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అటవీ శాఖ అధికారులతో, 1.30గంటల నుండి 2గంటలకు వరకు రహదారుల పరిస్థితిపై పవన్ కల్యాణ్ సమీక్షలు నిర్వహించనున్నారు. అనంతరం చేబ్రోలు నివాసానికి చేరుకుని జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం అవుతారు. మూడవ రోజు ఉదయం 10గంటలకు ఉప్పాడ సముద్రతీర ప్రాంతంలో కోతకు గురవుతున్న ప్రాంతాన్ని పవన్ కల్యాణ్ పరిశీలిస్తారు. మధ్యాహ్నం పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు పిఠాపురంలో సాయంత్రం 4గంటలకు వారాహి బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొంటారు. బహిరంగ సభ అనంతరం అక్కడి నుంచి విజయవాడ బయలుదేరి వెళ్తారు.



ఆదివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీ 'మన్ కి బాత్' కార్యక్రమాన్ని వింటున్న కేంద్రమంత్రి జెపి నడ్డా, బిజెపి ఎంపి బన్సూరి స్వరాజ్ తదితరులు

# శంషాబాద్ విమానాశ్రయ కస్టమ్స్ అధికారులపై సిబిఐ కేసు

## విదేశీ కరెన్సీ అక్రమ మార్పిడి గోల్‌మాల్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** ప్రపంచంలోని అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా పేరుగాంచిన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమాలను నిరోధించేందుకు వున్న కస్టమ్స్ అధికారుల గోల్‌మాల్ వ్యవహారాలపై సిబిఐ కేసు నమోదు చేసింది. గత మార్చి నెల 16వ తేదీన అక్రమంగా విదేశీ కరెన్సీని ఇక్కడి కస్టమ్స్ అధికారులు కొందరు నేరగాళ్ల నుంచి జప్తు చేయగా వీటిలో కొంతమేర అధికారులు కాజేసినట్లు సిబిఐ విచారణలో తేలింది.

విమానాశ్రయంలోని సిటీ సైడ్ అరై వల్ ఏరియాలో నలుగురు వ్యక్తులు విదేశీ కరెన్సీ, స్వదేశీ కరెన్సీని అక్రమంగా కలిగివు న్నందుకు అరెస్టు చేయడం తెలిసిందే. మొదట కస్టమ్స్ విభాగంలో ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్న ఓం ప్రకాష్ దత్తా, సంజయ్ పాల్ అనే ఇద్దరు పలు దేశాలకు చెందిన కరెన్సీని మార్పిడి చేస్తుండగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం విదితమే. పట్టుబడ్డ విదేశీ కరెన్సీలో యూఎస్‌డి, సౌదీ రియాల్స్, దిర్హామ్, ఒమన్ రియాల్స్, సింగపూర్ డాలర్, కువైత్ దినార్‌లు వున్నాయి.

ఇదే సమయంలో పాతబస్తీలోని బహదూర్ పురాకు చెందిన గులాం అలీ, అతని కుమారుడు సాజిద్‌లు నాలుగు లక్షల నాలుగు వేల రూపాయల భారత కరెన్సీని తీసుకువెళుతుండగా పట్టుబడ్డారు. కాగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది విదేశీ, స్వదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకుని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు.

# ఉపేంద్ర ద్వివేది

>>విధులునిర్వహించారు. పాఠశాలస్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా ఇండియన్ మిలిటరీ అకాడమీ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో రాణించారు. ఫిజికల్ ట్రైనింగ్ కోర్సులో బంగారుపతకం అందుకున్నారు. కాశ్మీర్‌లోయలో, రాజస్థాన్ ఎడారుల్లో ఉగ్రవాద వ్యతిరేకకార్యకలాపాలలో బెటాలియన్‌కు నాయకత్వం వహించారు. ఈశాన్య ప్రాంతంలో కమాండ్ నియామకాలు చేపట్టారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు తగ్గించే వ్యూహాలు అమలుచేసారు. భారత సైన్యం అత్యాధునిక ఆయుధాలతో ఆధునీకరించేందుకు కృషిచేసారు. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన సునీతా ద్వివేదిని ఆయన వివాహంచేసుకున్నారు. సునీతా ద్వివేది భోపాల్‌లోని దివ్యాంగ చిన్నారులకోసం ఆరుషి అనే సంస్థను స్థాపించారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు.

కాగా పదవీవిరమణచేసిన ఆర్మీచీఫ్ ఝనరల్ మనోజ్‌పాండే కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ నుంచి ఆర్మీచీఫ్ అయిన మొదటి అధికారి. ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. జనరల్‌పాండే 1982 డిసెంబరులో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్‌లో నియమితుడయ్యాడు.

జమ్ముకాశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వెంట పల్లన్‌వాలా సెక్టార్‌లో ఆపరేషన్‌పరాక్రమ్ సమయంలో ఆయన ఇంజనీర్ రెజిమెంట్‌కు నేతృత్వం వహించారు.

# కాఫీ..భేష్

>> **టీ20 టీమ్‌కు అభినందనలు**

భారత్ టీ20 టీమ్ 17 ఏళ్ల తరువాత ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 2007లో టీ20 కప్‌ను ఎటువంటి అంచనాలు లేకుండా పోటీలో దిగి, అజేయంగా ఫైనల్స్ దక్షిణాఫ్రికాపై విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. రోహిత్ శర్మ కేప్టెన్‌గా టీమ్‌ను విజయం దిశగా నడిపించారన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు టీ-20 టీమ్‌ను అభినందించారు. ఇది దేశంమంతటికి గర్వకారణమన్నారు. క్రికెట్‌తో సహా అన్ని క్రీడలు, ఆటగాళ్ళకు అండగా నిలుస్తామన్నారు.

# నోటిఫికేషన్?

>>నోటిఫికేషన్ 6100 ఉపాధ్యాయ టీచరు పోస్టులు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. తాజాగా కూటమి ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డిఎస్సీని ప్రకటించింది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించిన టెట్‌లో అర్హత సాధించని వారు. ఈ టెట్ ప్రకటన తరువాత బిఇడి, డిఇడి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నందున మెగా డిఎస్సీతో పాటు టెట్ కుడా ప్రభుత్వం నిర్ణయించింది. టెట్, మెగా డిఎస్సీకి ఒకే సారి కొంచెం తేదీల మార్పుతో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మొదట టెట్ నిర్వహిస్తారు. తరువాత డిఎస్సీకి సన్నద్ధమయ్యేందుకు 30 రోజులు సమయం ఇవ్వాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. అనంతరం డిఎస్సీ పరీక్ష ఉంటుంది. జూలై1 మెగా డిఎస్సీ, టెట్‌కు ప్రకటనలు ఇచ్చేందుకు అధికారులు రంగం సిద్ధం చేసారు. గత డిఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు రుసుములు చెల్లించాల్సిన అవసరం లేనప్పటికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక సోమవారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

# నేడు విడుదల

>> చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చుని వివరించారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6వరకు గత ప్రభుత్వం టెట్ నిర్వహించగా 2.35లక్షల మంది హాజరైతే, వారిలో 1,37,903 మంది అర్హత సాధించారు. ప్రభుత్వం గత ప్రభుత్వం జారీచేసిన డీఎస్సీని రద్దు చేసింది. కొత్తగా 16,347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో తాజా బిఇడి, డీఎడ్ పాసైన అభ్యర్థులతో పాటు ఇటీవల టెట్‌లో ఫెయిలైన వారికి అవకాశం కల్పిస్తూ కొత్తగా టెట్ నిర్వహించాలని నిర్ణయించారు.

# రాజధాని పనుల్లో వేగం

>> లంటూ ప్రకటన చేయటంతో అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు, పలు బ్యాంకింగ్ సంస్థలతో పాటు అనేక సంస్థలు వాటి నిర్మాణా ప్రారంభాలను వాయిదా వేసుకున్నాయి. దీంతో ఏఒక్క కేంద్ర, రాష్ట్ర సంస్థతో పాటు ఇతర ఏ సంస్థలు కూడా వాటి నిర్మాణాలను 2019 నుండి 2024 మధ్య కాలంలో రాజధాని అమరావతిలో ప్రారంభించలేదని అధికారులు తెలిపారు. మరల 2024లో ఎన్నికలు రావటం సిఎంగా చంద్రబాబు రావటంతో రాజధాని నిర్మాణ పనులలో వేగం పుంజుకుంది. దీనికి ప్రధాన కారణం రాజధాని అమరావతిలో నెల కొల్పే సంస్థలకు ప్రత్యేక సదుపాయాలతో పాటు మౌలిక వసతులు కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దం ఉందని అనేక సంస్థలకు లేఖలు రాయడం జరిగింది. దీంతో రాజధానిలో సంస్థలు నెలకొల్పటానికి అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు ముందుకు వస్తున్నాయని అధికారులు తెలుపుతున్నారు. అందులో భాగంగా కేంద్ర నిధులతో రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణ పనుల్లో వేగం పుంచుకుంది. ఆర్‌బిఐ, సిబిఐ, ఎఫ్‌సిఐ, టుల్‌డిజైన్ లాంటి అనేక సంస్థలు వాటి నిర్మాణాలను ప్రారంభించటానికి ముందుకు వస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. 2019లో ఎన్నికల రావడం ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావటం మూడు రాజధానులంటూ ఏ ఒక్క రాజధానిని నిర్మించలేదు, అభివృద్ధి చేయలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అలాగే రాజధాని అమరావతికి కూడ కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని, దీంతో రాజధాని ప్రాంతంలోని ప్రజలు, రాజధానికి పనుల కోసం వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు, సమస్యలు ఏదుర్కొన్నారని, దీనికి ప్రధాన కారణం గత ప్రభుత్వ పాలకులేనని ప్రజలు విమర్శిస్తున్నారు. అయితే ఇప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. రానున్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని, రాజధాని అమరావతిని కూడా అభివృద్ధి చెస్తారని రాజధాని కోసం భూముల్చిన రైతులతో పాటు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేటినుంచి అమలు

>> పరిధితో సంబంధం లేకుండా ఏపోలీస్‌స్టేషన్‌లో అయినా ఫిర్యాదుచేయవచ్చు. బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ కాపీలను ఉచితంగా పొందే వీలుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు ఛార్జిషీట్, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14రోజుల్లోగా పొందవచ్చున్నారు. అరెస్టుసందర్భాల్లో బాధితుడు తమ సన్నిహితులు బంధువులకు ఆ పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. తద్వారా తక్షణ సాయం పొందేందుకు వీలుకలుగుతుంది. అరెస్టుకు సంబంధించినవివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు జిల్లా హెడ్‌క్వార్టర్లలో బహిరంగ ప్రదర్శన చేస్తారు. తద్వారా అరెస్టుసమాచారం బాధితుల కుటుంబీకులు స్నేహితులు తేలికగా తెలుసుకునే వీలుంటుంది. కేసు దర్యాప్తును పటిష్టంగా నిర్వహించేందుకు గాను తీవ్రమైన నేరాల్లో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా ఘటనా స్థలాన్ని పరిశీలించాల్సి ఉంటుంది. దీనితోపాటు సాక్ష్యాలను తారుమారుచేయడాన్ని నిరోధించేందుకు నేరంజరిగినప్రాంతంలో ఆధారాలను సేకరించే క్రమాన్ని తప్పనిసరిగా విడియో చిత్రించాలి. చిన్నారులు మహిళలపై జరిగే నేరాల్లో సాధ్యమైనంత త్వరగా దర్యాప్తుచేయాలని కొత్తచట్టా లు పేర్కొంటున్నాయి. పిల్లలు, మహిళలపై నేరాల్లో బాధితులకు చికిత్స లేదా పూర్తి వైద్యం ఉచితంగా అందించాల్సి ఉంటుంది. ఆపద సమయంలో వారి ఆరోగ్యసంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు త్వరగా కోలుకోవాలనేది చట్టం ఉద్దేశ్యం. ఆన్‌లైన్‌లోనే సమన్లు జారీచేయడం, తద్వారా పేపర్‌వర్క్‌ను తగ్గించి అన్ని భాగస్వామ్య పక్షాలమధ్య సమాచారం అందించేలా ఈచట్టాన్ని రూపొందించారు. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మహిళా మేజిస్ట్రేట్‌ముందు నమోదుచేయాల్సి ఉంటుంది. వారులేనిపక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరిచాలి. కేసు విచారణలో అనవసర జాప్యం నివారించడానికి కోర్టులు గరిష్టంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరుచేస్తాయి. సాక్షుల భద్రతను వారి సహకారం దృష్టిలో ఉంచుకుని సాక్షుల పరిరక్షణ పథకం అన్ని రాష్ట్రాలు విధిగా అమలుచేయాలి. అత్యాచారంనేరాల్లో కేసులబాధితురాలి వాంగూనమలాన్ని ఆడియో, విడియో ద్వారా పోలీసులు వాంగ్మూలం నమోదుచేయాలి. మహిళలు దివ్యాంగులు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్లలోపు పిల్లలు 60 ఏళ్లకంటే ఎక్కువ వయసున్న వారు పోలీస్‌స్టేషన్‌కువెళ్లడంనుంచి మినహాయింపు ఉంటుంది. వారు నివాసం ఉన్నచోటే పోలీసుల సాయం పొందవచ్చు. స్వల్పనేరాలకు సంబంధించి నేరస్తులకు సమాజసేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. తమ తప్పిదాలు తెలుసుకోవడంతోపాటు సామాజికబాధ్యతను పెంపొందించేవిధంగా వీటిని రూపొందించారు. న్యాయవ్యవస్థపై విశ్వాసం పెంచడంతోపాటు వేగంగా కేసుల పరిష్కారం అందించే లక్ష్యంతో ఆనాటి ఐపిసి, సిఆర్‌పిసి, ఐఇఎ చట్టాలస్థానంలో భారతీయ న్యాయసంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియమ్ 2023 పేరుతో మూడు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

## వారం - వర్జ్యం

తేది : 01-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
దశమి ఉ.10.26,
అశ్వని ఉ.6.25, భరణి తె.5.27
వర్జ్యం మ.3.38-5.10
దు.మ.12.45-1.38, 2) మ.3.23-4.16
శుభసమయం : ఉ.9.00-9.40,
2) 5.30-6.20
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృషభం :** కొత్త వ్యక్తులు పరి చయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయం అందిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. మిత్రుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**సింహం :** సంతానం నాకు నూతన ఉద్యోగ లాభం పొందుతారు. యత్న కార్యసిద్ధి.

**కన్య :** బంధువులలో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. శ్రమ పెరుగుతుంది.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు.

**వృశ్చికం:** పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**కుంభం :** పాత బాకీలు వసూలవుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 965422
2nd Prize Rs.7000/- 26120
3rd Prize Rs.3500/-
01630 08044 26013 44528 45501
51034 51460 63937 88763 94836
4th Prize Rs.200/-
0320 1404 1490 3299 4847 5229 6526
7763 7952 9961
5th Prize Rs.100/-
0563 0727 2998 3986 4311 4878 7295
7829 7830 8506
6th Prize Rs.50/-
0020 1246 3080 4864 5735 7519 9065
0105 1325 3120 4901 5747 7549 9102
0148 1533 3489 4936 5803 7705 9139
0209 1581 3551 5010 5858 7727 9219
0313 1594 3554 5019 5932 7816 9247
0346 1752 3675 5031 6127 7974 9545
0447 1784 3743 5139 6244 8079 9568
0499 1970 3882 5445 6506 8133 9612
0525 2074 3947 5465 7009 8402 9706
0560 2112 4262 5488 7098 8432 9837
0944 2139 4263 5503 7158 8434
1108 2310 4302 5541 7234 8666
1146 2336 4352 5558 7366 8738
1154 2464 4830 5563 7400 8986
1187 2610 4831 5575 7420 9031

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 215314
2nd Prize Rs.7000/- 68668
3rd Prize Rs.3500/-
16239 21028 22784 27801 28131
59033 73346 73579 78708 99991
4th Prize Rs.200/-
0091 0863 2661 3313 3979 4051 4808
5960 6872 8832
5th Prize Rs.100/-
0674 1747 3706 5240 5381 8500 8949
9492 9624 9760
6th Prize Rs.50/-
0279 2347 3870 4920 6085 7585 9287
0320 2465 3927 5007 6113 7871 9289
0621 2507 4128 5110 6270 7910 9297
0700 2605 4201 5337 6302 8079 9362
0740 2675 4309 5366 6387 8143 9363
0783 2683 4355 5371 6533 8303 9453
0940 2706 4452 5442 6550 8658 9579
1203 2766 4471 5519 6558 8786 9630
1614 3056 4489 5712 6635 8811 9769
1907 3058 4497 5807 6846 8921 9858
1968 3198 4624 5832 6900 9038
1975 3375 4664 5839 6946 9081
1994 3402 4669 5846 7197 9169
2058 3763 4722 5974 7425 9201
2188 3865 4738 6007 7428 9277

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:30/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 481599
2nd Prize Rs.7000/- 25455
3rd Prize Rs.3500/-
01131 06149 20957 58962 60697
74493 76711 79025 83057 92321
4th Prize Rs.200/-
0201 0438 2326 2445 2723 3588 3732
4023 5790 8942
5th Prize Rs.100/-
1043 2142 2800 2929 3268 3915 6028
6678 6932 9233
6th Prize Rs.50/-
0053 1238 2518 3807 5687 7581 8878
0055 1242 2588 3853 5731 7660 8906
0061 1275 2812 3993 5763 7953 8937
0273 1287 2825 4092 6118 7977 9069
0304 1311 2882 4116 6328 7994 9226
0306 1428 2930 4131 6437 8127 9231
0500 1538 3014 4167 6640 8187 9320
0564 1575 3200 4256 6702 8242 9402
0580 1775 3287 4289 6800 8286 9508
0609 1882 3303 4312 6851 8331 9908
0777 2044 3477 4708 6900 8411
0839 2094 3564 4888 7061 8695
0873 2139 3605 5032 7396 8725
0893 2340 3651 5447 7469 8766
1166 2371 3704 5496 7564 8796

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 761650
2nd Prize Rs.7000/- 05452
3rd Prize Rs.3500/-
09486 18806 31157 40980 49494
72155 86504 88417 91081 93336
4th Prize Rs.200/-
0776 1380 1938 2844 5934 6060 6349
6373 7596 8306
5th Prize Rs.100/-
1376 1618 2561 3291 5548 8113 8180
8434 8467 9225
6th Prize Rs.50/-
0046 1742 3307 4419 6259 7637 8861
0080 1748 3380 4581 6299 7768 8954
0182 1815 3648 4739 6379 7777 8962
0464 1823 3684 4843 6387 7828 9036
0600 1922 3743 4897 6576 7920 9040
0768 1963 3808 5062 6632 8002 9205
0824 1969 3862 5445 6822 8222 9228
1108 2001 3871 5462 6884 8227 9518
1170 2021 3890 5464 6933 8405 9553
1191 2048 4062 5519 6938 8408 9733
1198 2297 4177 5576 7033 8450
1253 2457 4213 5705 7094 8461
1540 2684 4288 5744 7341 8615
1562 2910 4331 5849 7448 8680
1666 3058 4385 6088 7612 8696

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 131147
2nd Prize Rs.7000/- 03101
3rd Prize Rs.3500/-
31056 33048 47560 47679 67497
71428 73170 76415 93251 94152
4th Prize Rs.200/-
0281 3355 3506 4368 5498 5802 6091
6576 8634 8655
5th Prize Rs.100/-
1152 1162 2769 5763 5936 6652 8846
8888 9235 9306
6th Prize Rs.50/-
0016 1385 2842 4340 5693 7399 8897
0053 1429 2854 4412 5808 7507 8941
0107 1441 2878 4534 6193 7569 8994
0120 1486 3238 4566 6210 7596 9356
0381 1616 3380 4752 6222 7707 9377
0501 1806 3425 4812 6477 7741 9600
0541 1846 3569 4933 6587 7983 9617
0581 2072 3657 5053 6605 8076 9743
0713 2145 3794 5149 6619 8135 9752
0770 2293 3864 5153 6713 8406 9975
0816 2370 3867 5352 6865 8589
0835 2507 3955 5408 7017 8728
0902 2528 4018 5410 7147 8765
1189 2649 4116 5524 7225 8766
1269 2714 4337 5562 7275 8814

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 647742
2nd Prize Rs.7000/- 20742
3rd Prize Rs.3500/-
06664 12467 15545 40778 65315
66539 72830 82129 92927 97791
4th Prize Rs.200/-
0307 1817 2083 5214 5409 6514 6963
7445 7929 9681
5th Prize Rs.100/-
0857 2791 2866 4308 5455 5459 6577
8323 8953 9252
6th Prize Rs.50/-
0359 1935 3453 5172 6544 7795 9357
0614 1965 3547 5203 6886 7796 9438
0674 2175 3566 5338 6903 8173 9476
0846 2359 3650 5444 6969 8250 9590
1031 2488 3758 5561 6997 8383 9654
1119 2599 3811 5569 7075 8417 9706
1139 2616 4055 5630 7129 8580 9784
1338 2699 4072 5719 7201 8595 9889
1448 2722 4083 6034 7277 8728 9976
1473 2731 4217 6065 7338 9158 9989
1554 2924 4496 6069 7522 9170
1625 2938 4509 6241 7544 9186
1754 3091 4625 6269 7663 9268
1861 3329 4749 6475 7759 9270
1889 3363 4855 6509 7794 9297

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 529755
2nd Prize Rs.7000/- 11399
3rd Prize Rs.3500/-
06687 09546 20141 21283 21689
39563 49843 75288 80546 97002
4th Prize Rs.200/-
0121 0244 1524 1945 5304 5641 7064
8708 9245 9405
5th Prize Rs.100/-
1943 2196 5055 5136 5661 6630 6885
6917 7071 8892
6th Prize Rs.50/-
0083 0876 2837 5070 6324 7968 9229
0129 0916 2844 5208 6525 8016 9247
0140 0924 2974 5237 6619 8081 9469
0172 0995 3471 5261 6708 8330 9483
0275 1057 3537 5263 6857 8594 9486
0336 1081 3566 5394 6882 8789 9570
0353 1105 3610 5478 6908 8801 9571
0408 1234 3839 5548 7003 8851 9590
0554 1381 4003 5554 7334 8877 9744
0581 1447 4351 5739 7370 8978 9781
0687 1604 4448 5952 7373 9020
0748 1835 4702 5974 7386 9102
0750 2209 4908 5984 7415 9116
0761 2453 5038 6121 7733 9203
0830 2470 5046 6266 7915 9228

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 893248
2nd Prize Rs.7000/- 75081
3rd Prize Rs.3500/-
01992 18100 33288 44757 63999
75307 85944 87682 90630 96180
4th Prize Rs.200/-
1480 2875 4978 5174 5699 6049 6495
6754 8360 9883
5th Prize Rs.100/-
1263 2692 2788 4431 4884 4900 5303
5327 6099 7959
6th Prize Rs.50/-
0009 1462 3106 4396 5763 7914 9588
0155 1504 3153 4408 5912 8018 9621
0204 1610 3366 4465 6164 8201 9678
0290 1620 3630 4485 6250 8328 9687
0355 1974 3700 4658 6268 8420 9741
0484 2305 3711 4855 6371 8722 9752
0566 2407 3910 4958 6406 8770 9777
0647 2569 3914 4970 6480 8835 9782
0727 2596 3966 5152 6537 9036 9823
0998 2614 4033 5315 6540 9275 9845
1020 2838 4129 5422 6749 9364
1059 2867 4141 5531 7082 9375
1089 2914 4214 5551 7596 9444
1124 2988 4300 5707 7624 9481
1132 3041 4356 5756 7686 9547

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 624897
2nd Prize Rs.7000/- 54815
3rd Prize Rs.3500/-
21223 39780 41261 49018 49238
61483 69353 72339 93807 98609
4th Prize Rs.200/-
3715 5217 5943 6298 6637 7043 8262
8381 8386 8416
5th Prize Rs.100/-
0139 0155 0393 1510 2359 3306 5467
5979 9728 9913
6th Prize Rs.50/-
0006 1845 3201 4279 6296 7620 9239
0116 1965 3433 4490 6300 7693 9309
0211 2121 3475 4557 6622 7708 9349
0212 2178 3505 4623 6691 7907 9418
0333 2180 3514 4754 6827 8086 9616
0517 2203 3594 4862 6906 8323 9631
0687 2226 3730 5427 7010 8373 9670
0782 2255 3854 5524 7018 8478 9678
1137 2277 3990 5623 7079 8570 9743
1166 2348 4035 5625 7285 8608 9945
1282 2387 4086 5641 7299 8653
1473 2428 4103 5696 7308 8691
1509 2660 4139 5751 7450 8922
1723 3116 4208 6019 7480 9156
1735 3187 4211 6268 7598 9191

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 948423
2nd Prize Rs.7000/- 65362
3rd Prize Rs.3500/-
10845 15375 21370 29181 34930
46599 48915 50446 71531 84605
4th Prize Rs.200/-
1571 1987 2472 2862 3153 3495 3726
5940 6417 9687
5th Prize Rs.100/-
0770 0801 4092 4178 4728 5525 5634
6852 7447 7558
6th Prize Rs.50/-
0066 1648 3472 4091 6354 7688 8955
0117 1665 3504 4210 6572 7743 9007
0242 1692 3525 4347 6729 7861 9038
0294 1986 3616 4552 6735 7948 9047
0431 2128 3682 4972 6766 8022 9536
0684 2254 3720 5223 6868 8077 9597
0776 2326 3758 5254 6899 8260 9696
0945 2438 3820 5366 6961 8443 9798
1029 2724 3821 5419 7055 8476 9850
1038 2732 3896 5432 7188 8534 9909
1164 3201 3955 5460 7418 8538
1262 3216 3961 5558 7530 8611
1278 3297 4008 5885 7532 8640
1445 3329 4027 5929 7589 8686
1514 3393 4087 6300 7596 8841

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 672805
2nd Prize Rs.7000/- 94220
3rd Prize Rs.3500/-
15697 26114 26631 37178 37748
48672 59263 61263 72272 83341
4th Prize Rs.200/-
0637 0893 1357 1953 2533 3248 4760
6172 7719 8288
5th Prize Rs.100/-
0276 0612 1792 3007 5965 6283 6960
6977 8754 9785
6th Prize Rs.50/-
0022 1701 2666 4597 5416 7271 8918
0220 1828 2769 4787 5586 7395 8986
0407 1878 2829 4796 5696 7739 9064
0544 1902 3066 4825 5940 7801 9077
0680 1979 3099 4828 6041 7834 9153
0785 2125 3408 4849 6242 7971 9166
0827 2135 3538 4937 6280 7991 9292
0892 2165 3652 5005 6332 8048 9752
0974 2242 3697 5053 6406 8183 9825
1222 2269 3767 5130 6850 8231 9951
1226 2368 3794 5282 6873 8313
1498 2369 3828 5349 6981 8400
1563 2421 4030 5376 6997 8638
1627 2534 4470 5385 7108 8787
1675 2549 4535 5404 7198 8838

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 371338
2nd Prize Rs.7000/- 82437
3rd Prize Rs.3500/-
14640 25258 36265 36795 47680
58564 69535 71371 82599 93790
4th Prize Rs.200/-
0879 1562 2156 2362 3322 3595 4374
4445 4698 5074
5th Prize Rs.100/-
0517 0713 0759 3383 4038 6814 7012
7045 7198 9331
6th Prize Rs.50/-
0047 1782 3293 4686 5867 7095 9014
0155 1995 3386 4754 5913 7103 9114
0243 2040 3698 4945 5920 7507 9379
0309 2088 3708 5064 5947 7599 9462
0619 2169 3827 5078 6161 7713 9506
0789 2274 3857 5093 6320 7935 9528
0793 2317 3959 5195 6359 8006 9534
0802 2406 3998 5321 6601 8134 9751
1007 2412 4076 5394 6620 8165 9791
1014 2444 4105 5513 6702 8211 9905
1039 2563 4177 5594 6746 8425
1239 2616 4229 5605 6748 8592
1439 2739 4263 5655 6774 8623
1558 2775 4323 5747 6912 8842
1700 3173 4639 5807 6928 8864

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 152 పేజీలు: 12 వెల: 6.50

పూరీ జగన్నాథుని రథయాత్రకు 315 రైళ్లు 9లో

అధికార లాంఛనాలతో డిఎస్ అంత్యక్రియలు 11

## అమ్మ పేరుతో ఓ మొక్క నాటండి



'మన్ కి బాత్'లో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

తల్లిని గుర్తుచేసుకొని ప్రధాని భావోద్వేగం

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 111వ ఎపిసోడ్‌లో పలు అంశాలపై మాట్లాడారు. అయితే చివరి 110 ఎపిసోడ్ ఫిబ్రవరిలో ప్రసారం కాగా.. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గత కొన్ని నెలలుగా ఈ కార్యక్రమం నిలిచిపోయింది. తర్వాత ఇన్ని రోజులకు తాజాగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో మోడీ పాల్గొన్నారు. ఈ క్రమంలోనే గతంలో మరణించిన తన తల్లి హీరాబెన్‌ను గుర్తుచేసుకున్న ప్రధాని ఎమోషనల్ అయ్యారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ కొత్త ప్రచారాన్ని చేపట్టారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ప్లాంట్ ఫర్ మదర్' పేరుతో కొత్త ప్రచారం చేపడుతున్నట్లు చెప్పారు. >>2

# ఇంటింటికి పెన్షన్ల పంపిణీ

- రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఆరంభం
- 65,18,496 మందికి రూ. 4,408 కోట్లు పంపిణీ
- పెనుమాకలో లబ్ధిదారులకు స్వయంగా పింఛను అందజేయనున్న సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జూలై1వ తేదిన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీని ఎలాంటి పొరపాట్లుకు ఆస్కారం లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఆదివారం సీఎంవో కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో జూలై1వ తేదిన 65లక్షల18వేల496 మంది వివిధ ఫించన్‌దారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్ల పంపిణీకి సంబంధించి రూ.4వేల 399.89 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ఫించన్ల పంపిణీ ఇతర విభాగాల సిబ్బంది సేవలను కుడా వినియోగించుకునేలా జిల్లా ఎంపిడివో,మున్సిపల్ కమీషనర్లుకు తగు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు.ఈ ప్రభుత్వం మొదటి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం కాబట్టి ఫించన్ల పంపిణీలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లుకు లేదా నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.

జూలై1వ తేదిన అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఉదయం 6గంటలకు మొదటి ఫించన్ పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు.ఫించన్ సొమ్ముతో పాటు తాను ప్రజలకు రాసిన లేఖను లబ్ధిదారులకు అందించాలన్నారు.జూలై1వ తేదిన నూరుశాతం ఫించన్ల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసుకుని 95శాతానికిపైగా ఫించన్ల పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.ఫించన్ల పంపిణి ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట,గంటకు పర్యవేక్షించాలని ఆదేశించారు.గత ఏప్రిల్,మే,జూన్ మాసాలకు ఆయా కేటగిరిల్లో ఫించన్‌దారులకు పెంచిన ఫించన్ మొత్తం బకాయిలను కూడా కలిపి జూలై నెలకు సంబంధించిన రూ.4వేలు అందిస్తామన్నారు.ఈ విధంగా పెన్షన్‌దారులకు జూలై1వ తేదిన రూ.7వేలు అందుతాయన్నారు. ఆగస్టు1 నుంచి నెలకు రూ.4వేలు అందుతాయన్నారు.ఫించను పంపిణీకి సంబంధించి ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం నూతన యాప్‌ను పంపడం జరిగింద న్నారు. దానిని అందరు ఫించన్ పంపిణీ >>2

# సమస్యలకు తక్షణ పరిష్కారం!

ప్రజావాణిలో స్వయంగా అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్

నేటి నుండి మూడు రోజులు పిఠాపురం ప్రాంతంలో పర్యటన



ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కార దిశలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిమగ్నమై పనిచేస్తున్నారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత పవన్ కల్యాణ్ విజయవాడలోని తమ క్యాంపు కార్యాలయంలోను,మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ప్రజావాణి పేరట ప్రజలనుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు.వాటిలో అత్యవసర అంశాలపై ఆయన వెంటనే స్వయంగా రంగంలోకి దిగి అప్పటికి పరిష్కారం చేస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కార దిశలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమస్యలతో ప్రజలు పోటెత్తడంతో స్వయంగా రంగంలోకి దిగారు. జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే..మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే.. మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇస్తున్నారు.విజయవాడ,మంగళగిరిలోని ఆయన కార్యాలయాల్లో వినతులను అధికారులు,తన వ్యక్తిగత సిబ్బంది ద్వారా స్వీకరణ కొనసాగించారు.ప్రభుత్వం విడుదల చేసిన మోగా డీఎస్సీ నుంచి 1143 ఉపాధ్యాయ పోస్టులను మినహాయించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది. కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ విధానంలో తాము బోధనలో ఉన్నామని తెలిపారు. 2022 పీఆర్సీ ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని ఔట్ సర్సింగ్ ఉపాధ్యాయ వ్యవస్థకు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ అని పేరు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలోనే డ్రాయింగ్ క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకం కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయుల సంఘం కోరింది.


గ్రామీణాభివృద్ధికి మనం ప్రాధాన్యతను ఇస్తున్నామంటే, ఎక్కడెక్కడ ఏ అవస రత ఉందో ముందుగానే మనకు కచ్చితమైన సమాచారం ఉండాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి లేదనేమాట రాకూడదన్నారు.ప్రతి అభివృద్ధి కార్యక్ర మాన్ని ఉపాధిహామీ పథకంతో అనుసంధానం చేయాలన్నారు. పనిదినాల హెచ్చింపు, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా సవాల్‌గా స్వీకరించి పరిష్కరించాలన్నారు.ఉపాధి హామీ నిధుల సద్వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పవన్ వెల్లడించారు.జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు మంచినీరు అందిం చేందుకు కృషిచేస్తానన్నారు. గ్రీన్‌ఎనర్జిని ఉపయోగించుకునేలా పరిశ్ర >>2



## కొత్త ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ,జూన్ 30:** భారత ఆర్మీస్టాఫ్ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 మేలో జనరల్ మనోజ్ పాండే ఆర్మీచీఫ్‌గా బాధ్యతలుచేపట్టగా ఆయన ఇటీవలే రిటైర్ అయ్యారు. ద్వివేది ఇదివరకూ ఆర్మీ స్టాఫ్‌చీఫ్‌గా పనిచేసారు. పరమవిశిష్ట, అతివిశిష్ట సేవా పతకాలు మూడు జనరల్ ఆఫీసర్‌కమాండింగ్ ఇన్‌ఛార్జ్ కమెండేషన్ కార్డులు ఆయనను వరించాయి. ద్వివేది మధ్య ప్రదేశ్ నివాసి. ఆయన రేవా సైనిక్‌స్కూలులో చదువుకున్నారు. 1981 జనవరిలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలోచేరారు. 1984 డిసెం బరులో జమ్ముకాశ్మీర్ రైఫిల్స్ 18వ బెటాలి యన్‌లో నియమితులయ్యారు. తర్వాత కాశ్మీర్‌లోయలో కమాండర్‌గా >>2

## కొత్త నేరచట్టాలు నేటినుంచి అమలు





జీరో ఎఫ్‌ఐఆర్ అమలుకు ప్రాధాన్యం

ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదులు, ఎలక్ట్రానిక్ వ్యవస్థలోనే సమన్లు

నేరం జరిగిన ప్రాంతం విడియో చిత్రీకరణ

ఆధునిక టెక్నాలజీ ఆధారిత మార్పులతో కొత్త చట్టాలు

**న్యూఢిల్లీ,జూన్ 30:** సామ్రాజ్యవాదుల కాలంనాటి బూజుపట్టిన చట్టాలస్థానంలో కొత్తచట్టాలను తెస్తామని చెపుతున్న నరేంద్రమోడీప్రభుత్వం వాడుకలో ఉన్న పలు చట్టాలకు సవరణలు, మార్పులుచేర్పులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగానే సాక్ష్యం చట్టం, సిఆర్‌పిసి, ఐపిసి చట్టాలకు పదునుపెట్టి అనేక సవరణలు తెచ్చింది. ఉభయసభల్లో వాటినిఆమోదింపచేసు కున్న ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రపతి కూడా ఆమోద ముద్రవేయడంతో చట్టరూపంలోకి వచ్చాయి. బ్రిటిష్ వలసపాలననాటి చట్టాల స్థానంలో ఇటీవల కొత్తగా తీసుకొచ్చిన ఈ నేర న్యాయచట్టాలు జులై ఒకటినుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తున్నాయి. జీరో ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు ఎలక్ట్రానిక్ రూపంలోనే సమన్లు, దారుణమైన నేరాలకు సంబంధించి నేరం జరిగినప్రదేశాన్ని తప్పనిసరిగా విడియో చిత్రీకరించడం వంటివి కీలక అంశాలు ఇందులో ఉండనున్నాయి.

ఈ కొత్త చట్టాలప్రకారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లనవసరంలేకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసే వీలు కలుగుతుంది. దీనివల్ల తేలికగా వేగంగా సమస్యను తెలియజేయడంతోపాటు పోలీసుల స్పందనను సులభతరంచేస్తుంది. ఏదైనా ఘటనకు సంబంధించిన సమాచారం ఏ పోలీస్‌స్టేషన్‌కైనా ఆన్‌లైన్‌లో చేరవేయవచ్చు. జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఏ వ్యక్తి అయినా పోలీస్ స్టేషన్ >>2



2016లో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ అరకు కాఫీ సేవిస్తున్న దృశ్యం(ఫైల్)

# అరకు కాఫీ..భేష్

ప్రధానికి నచ్చిన ఈ కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి తెస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి లభించే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రధాని నరేంద్రమోడీని ఈ కాఫీ ఆకట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ మరో సారి అరకు కాఫీ ఆస్వాదించేందుకు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.గిరిజనులు పండించే అరకు గొప్పతనం గుర్తు చేసుకుంటూ ప్రధాని నరేంద్రమోడీ సామాజిక మాధ్యమం ఎక్స్(ట్వీటరు) పోస్టు పెట్టారు.2016లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి విశాఖలో అరకు కాఫీ రుచి చూసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు.మోడీ ట్వీట్‌పై స్పందించిన చంద్రబాబు అరకు కాఫీని గిరిజన సోదరీమణులు ప్రేమ,భక్తితో పండిస్తారని పేర్కొన్నారు. ఇది గిరిజన సాధికారత, ఆవిష్క రణలు సమ్మేళాని సూచిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అపరిమితమైన సామర్థ్యానికి ప్రతిబింబమని స్పష్టం చేసారు.దీన్ని గుర్తించి మేడ్ ఇన్ ఆంధ్ర ఉత్పత్తిని ఆమోదించి నందుకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు.

సిఎం చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో అరకు కాఫీకి అంతర్జాతీయ బ్రాండ్ కల్పించే దిశలో చర్యలు చేపట్టారు.ఇటీవల ఎన్నికల ప్రచార సందర్భంలో అరకు కాఫీకి అత్యంత గుర్తింపు లభించే దిశలో చర్యలు తీసుకుంటా మన్నారు, ఈ దశలో ఎప్పుడో 8 ఏళ్లనాటి అంశాన్ని గుర్తించుకుని మోడీ అరకు కాఫీపై ట్వీట్ చేయడం పట్ల చంద్రబాబు ఎంతో ఉత్సాహన్ని,ఆనందాన్ని వ్యక్తం చేసారు. >>2

# రాజధాని పనుల్లో వేగం



భూములిచ్చిన రైతుల్లో ఆనందం

సంస్థలు నెలకొల్పాలంటూ ఆహ్వానాలు

రాజధానిలో మౌలిక వసతులు, నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

**సచివాలయం. జూన్ 30, ప్రభాతవార్త:** రాజధాని అమరావతి పనుల్లో వేగం పుంజుకోవటంతో రాజధాని కోసం భూముల్చిన రైతుల్లో ఆనందంతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారంచేసిన రోజునుండే రాజధాని అమరావతిలో వెలుగులు మొదలైయ్యాయి. 2014 నుండి 2019 వరకు సీఎంగా ఉన్న చంద్రబాబు రాజధాని నిర్మాణంలో భాగంగా అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థల నిర్మాణాల కోసం భూ కేటాయింపులు చేశారు. అయితే వాటిలో కొన్ని సంస్థలు అప్పుడే పనులు ప్రారంభించగా మరి కొన్ని సంస్థలు నిర్మాణాలను ప్రారంభించటానికి ప్రణాళికలను సిద్ధం చేసుకు న్నారు. 2014 నుండి 2019 వరకు సిఎంగా ఉన్న చంద్రబాబు రాజధాని నిర్మాణం కోసం రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, జడ్జీల క్వార్టర్ నిర్మాణాలు, ఎమ్మెల్యే, ఎమ్మెస్సీ, మంత్రులు, ఐఎఎస్, ఐపిఎస్, ఉద్యోగుల క్వార్టర్ నిర్మాణాలతో పాటు అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణాలను ప్రారంభించారు.

ఈ నిర్మాణాలు దాదాపు 70 నుండి 80 శాతంకు పైగా 2019 లోపే పూర్తయిన్నట్లు అధికారులు తెలిపారు. వీటితో పాటు అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు, జాతీయ బ్యాంకులకు, విద్యా సంస్థలకు కూడా భూకేటాయింపులు చేశారు. అలాగే విజయవాడ నుండి రాజధానికి, గుంటూరు నుండి రాజధానికి రావటానికి కావల్సిన పెద్దపెద్ద నాలుగు లైన్ల రహదారుల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. అలాగే రాజధానిలో ఒక సంస్థ నుండి మరొక సంస్థకు వెళ్లే అనుబంధ రోడ్ల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. అయితే వీటిలో రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు వంటి కొన్ని సంస్థల నిర్మాణాలతో పాటు మరి కొన్ని సంస్థల కార్యాలయాలు పూర్తి కావటంతో వాటి కార్యకలాపాలు 2019కి ముందు నుంచే కొనసాగుతున్నా యని అధికారులు తెలిపారు. 2019లో ఎన్నికల రావటం సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకిరావటం, మూడు రాజధాను >>2

# నేడు మెగా డిఎస్సీ నోటిఫికేషన్?

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సీఎం జగన్ ప్రభుత్వం ఇచ్చిన డిఎస్సీ ప్రకటన రద్దయింది.ఆ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అధికారంలోకి రావడంతోనే చంద్రబాబు ప్రభుత్వం మెగా డీఎస్సీతో పాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ను నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరిం చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్ణయంపై చంద్రబాబు తొలి సంతకం చేసారు.ఇందుకు మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ క్రమంలో జూలై1న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తోంది. దీంతో గత ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ రద్దు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం ఇచ్చిన డిఎస్సీ >>2

## టెట్ నోటిఫికేషన్ నేడు విడుదల

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీటెట్ 2024) విడుదలకు రంగం సిద్ధమైంది. జూలై1న టెట్ నోటిషికేషన్ విడుదల చేసి, 2వతేది నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులెటిన్, షెడ్యూల్, సిలబస్‌తో పాటు ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షపై అభ్యర్థులకు తగిన సూచనలు, విధి, విధానాలను ఎడ్యుకేషన్ ఆఫీషియల్స్ ఖరారు చేసారు.

ఈ సమాచారాన్ని జూలై2 నుంచి సంబంధిత వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. అదనపు సమాచారం కోసంకమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు >>2

## సిఎం అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా



**విజయవాడ, జూన్30, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ప్రస్తుతం కార్తికేయ మిశ్రా కేంద్రం ఆర్థిక శాఖలో డైరెక్టర్‌గా ఉన్నారు. దీంతో ఆయన్ను ఎపి సర్వీసుకు పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖరాసారు. లేఖపై డిపిఓటి స్పందిం చింది.కార్తీకేయ మిశ్రాను ఎపి క్యాడర్‌కు పంపుతూ నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వంలో సిఎంఒలో పనిచేసిన ఉన్నత అధికార యంత్రాం గాన్ని కూటమి ప్రభుత్వం బదిలీ చేయడం,జీఏడీకి అప్పగించడం చేసింది.ఆయా స్థానాల్లో నూతన అధికారులను నియమిస్తుంది.

వార్త


మనం సాధించాలి అనుకున్న విషయాలు మర్చిపోవడమే మనం చేసే అతిపెద్ద నేరం.

-పాల్

# చైనా నోట 'పంచశీల'!

ఇరుగుపొరుగుననే ఉన్న దేశాల అంతర్గత వ్యవహారాల్లో ఒకరికొకరు జోక్యం చేసుకోకూడదన్న లక్ష్యంతో ఎప్పుడో 70 ఏళ్లక్రితం జరిగిన పంచశీల ఒప్పందాన్ని చైనా పాలకుడు జిన్‌పింగ్ ఇప్పుడు వల్లె వేస్తున్నారు. ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకరు ఎట్టి పరిస్థితుల్లోను జోక్యం చేసుకోకూడదన్న లక్ష్యంతో భారత్ చైనాల మధ్య ఈ ఒప్పందం జరిగింది. 1954లో ఇరుదేశాల అప్పటి ప్రధానమంత్రులు జవహర్‌లాల్‌నెహ్రూ, చౌఎన్‌లైలు ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు. 1960లో దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ ప్రారంభించిన అలీనోద్యమంతో ఈ విధానాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఇప్పటికీ సరిహద్దు వివాదాలతో అంటకాగుతున్న చైనాకు ఇప్పుడు పంచశీల ఒప్పందం గుర్తుకురావడం భారత్‌కు ఆశ్చర్యం కలిగించే అంశమే. అటు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, భూటాన్ సరిహద్దుల నుంచి ఉత్తరాఖండ్ వైపు కూడా తనదైన శైలిలో సైన్యంతో ఆక్రమణ, విస్తరణ వాదాలకు తెగబడుతున్న చైనాకు హఠాత్తుగా పంచశీల గుర్తుకురావడం విచిత్రంగాను ఒకవిధంగా అబ్బురపరిచేదిగాను ఉంది. నిజానికి చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు వివాదం ఇప్పటికీ తెగలేదు సరికదా పరిష్కారానికి చైనా మోకాలొడ్డుతూనే వస్తోంది. పైగా భారత్‌కు పొరుగుననే ఉన్న చిన్న దేశాలను మచ్చిక చేసుకుని వాటిని సైతం రెచ్చగొడుతోంది. ఈక్రమంలోనే అటు నేపాల్, ఇటు పాకిస్థాన్, మరోపక్క శ్రీలంక, మాల్దీవులను తన వైపు తిప్పుకునేందుకు శతవిధాల ప్రయత్నించిన చైనా పాలకులకు ఇప్పుడు హఠాత్తుగా పంచశీల గుర్తుకురావడంలో ఆంతర్యం ఏమిటి? చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేకించి పంచశీలను ప్రస్తావించడంలో అర్థం ఏమిటన్న అంశంపైనే ఇప్పుడు భారత్ విదేశాంగ నిపుణుల్లో చర్చ మొదలయింది. నిజానికి పంచశీల ఒప్పందానికి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిన్‌పింగ్ పాల్గొని ఈ వ్యాఖ్యలు చేసారు. ఇదొక చారిత్రక పరిణామం అని, శాంతి వృద్ధికి ఈ ఐదు సూత్రాలు ఎంతో ఊతం ఇచ్చాయని, చైనా భారత్, చైనా మయన్మార్ ప్రకటనల్లోనూ ఈ సూత్రాలను మా నాయకత్వం చేర్చిందని, దేశాల మధ్య బలమైన సంబంధాలకు వీటిని ప్రాథమిక నిబంధనలుగా చేర్చాలని ఆనాడు ఈ రెండుదేశాలు సంయుక్తంగా పిలుపు నిచ్చిన అంశాన్ని జిన్‌పింగ్ తన సందేశంలో ఉటంకించారు. వాస్తవానికి ఈ ఒప్పందం మొట్టమొదటి సారిగా ఆసియాలోనే పుట్టింది. తర్వాత ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. 1960లో ప్రారంభం అయిన అలీనోద్యమానికి ఈ ఐదుసూత్రాలే మార్గదర్శకం అయ్యాయి. అంతర్జాతీయ సంబంధాలు, అంతర్జాతీయ చట్టాలకు ఈసూత్రాలు ఒకప్రమాణం నిర్దేశిస్తున్నాయని, ప్రపంచ భద్రతకోసం మేం తీసుకొస్తున్న గ్లోబల్ సెక్యూరిటీ కార్యాచరణలో కూడా ఈ సూత్రాలను అనుసరించాలని భావిస్తున్నట్లు చైనా అధినేత పేర్కొనడం మరో కొత్తవ్యూహంతో ఉన్నారన్న అంశాన్ని స్ఫురణకు తెస్తోంది. వాస్తవానికి పంచశీల్ అంటే సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను పరస్పరం గౌరవించుకోవాలి. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదు. దాడులు, ఆక్రమణలకు దిగకూడదు. వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలి. అంతర్జాతీయ సంబంధాల్లో పరస్పర గౌరవం, సహకారం కోసం కృషిచేయడం పొరుగుదేశాలతో శాంతియుత సహజీవనం నెలకొనే దిశగా పాలనా యంత్రాంగాన్ని ప్రోత్సహించడం వంటి సూత్రాలే ఈ పంచశీల్ పీఠిక అని చెప్పాలి. నిజానికి ఈ ఐదు సూత్రాల్లో ఏఒక్క అంశాన్ని కూడా చైనా పాటించదనే చెప్పాలి. అటు తైవాన్‌పై సైనిక చర్యలతోకానీ, ఇటు భూటాన్‌ను కానీ, అరుణాచల్‌ప్రదేశ్ పరంగా కానీ చైనా అనుసరిస్తున్న విధానంచూస్తే ఈ పంచశీల్ చైనాకు అక్కరకురాదని, పైగా ఖాతరు చేయడంలేదనే ద్యోతకమవుతుంది. ఒకవేళ ఈ పంచశీల సూత్రాలను గౌరవిస్తున్న దేశమే అయితే 1961లో ఎందుకు యుద్ధానికి దిగింది?ఆ తర్వాత కూడా భారత భౌగోళిక సరిహద్దుపైనే ఎందుకు గురిపెట్టింది? ఇప్పటికీ ఈ సైనికచొరబాట్లు ఎందుకు కొనసాగుతున్నాయి? ఇదంతా చైనా పంచశీల సూత్రాలను గౌరవిస్తున్నామని పైపైకి చెపుతూ లోలోపల తనకుతంత్రాలను కొనసాగించడానికేనా అన్న అనుమానాలు ఏదేశపాలకులకైనా కలగక మానవు. డోక్లాం ట్రైజంక్షన్ నుంచి తూర్పులడక్ ప్రాంతంలో జరిగిన సైనిక పరస్పర దాడులు ఇప్పటికీ అదే ఉద్రిక్తతలతో కొనసాగుతున్నాయి. అయితే భారత బలగాల సామర్థ్యంముందు అన్నీ దిగదుడుపేఅయ్యాయి. ఇప్పటికి 20 పర్యాయాలుగా చర్చలు జరిగినా వాస్తవాధీనరేఖ వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పటికీ సద్దుమణగలేదు. ఈ పరిణామాల క్రమంలో ఇప్పుడు హఠాత్తుగా పంచశీలసూత్రాలను చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్ నెమరువేయడం చూస్తుంటే కొత్తవ్యూహానికి పదును పెడుతున్నారని తెలుస్తోంది. అయితే ఈవ్యూహం దౌత్యపరంగానా లేక రాజకీయపరంగానా అన్నది మాత్రం డ్రాగన్ అధ్యక్షుడికే తెలియాలి. ఒపక్క వరుస వెంబడి ఆక్రమణలను ప్రోత్సహిస్తూ మరోపక్క ఐక్యరాజ్యసమితిలో మనకు మోకాలొడ్డుతున్న చైనా వైఖరి కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత మారిందా లేక మారాల్సిన పరిస్థితి వచ్చిందనే చెప్పొచ్చు. ఈ నేపథ్యంలోనే పంచశీల సూత్రాలు ప్రపంచానికి మార్గదర్శి,దిక్సూచి అంటూ చైనాఅధినేత జిన్‌పింగ్ చేసిన వ్యాఖ్యలు ఆయనలో ఉన్నరాజకీయ చాతుర్యం మరో కోణాన్ని స్పష్టం చేస్తున్నాయని చెప్పుకోవాల్సిందే.

వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.



జాన్‌సావంత్

విధుల నిర్వహణ మార్గమే పేరు ప్రతిష్టల సంపాదనకు దారితీస్తుంది.



మహాత్మాగాంధీ

# రాజకీయ విషవలయంలో బ్యూరోక్రసీ!

***సదరు ప్రతిపక్ష పార్టీలే తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ గగ్గోలే పునరావృతమవుతుంది. రెండు సందర్భాల్లో పాలకులు బాగానే ఉంటారు. బలయ్యేది మాత్రం కార్యనిర్వాహక వ్యవస్థలో అత్యున్నతస్థాయిలో వివిధ విభాగాల అధిపతులుగా కొనసాగుతున్న బ్యూరోక్రట్లు మాత్రమే. ఈ కఠోర సత్యాన్ని పరిగణనలోకి తీసుకుంటూ బ్యూరోక్రట్లు నిబంధనలకు బద్ధులై నిజాయితీతో, నిబద్ధతతో విధి నిర్వహణను కొనసాగిస్తూ నిజమైన ప్రజాసేవలకులుగా ఉండాలి.***



డాక్టర్ నీలం సంపత్

ప్రపంచంలోనే అత్యంత అద్భుతమైన పాలనావ్యవస్థగా కొనసాగుతున్న ప్రజాస్వామ్యవ్యవస్థ మూడు ముఖ్యమైన మూలస్తంభాలపై నిర్మించబడుతోంది. అందులో మొదటిదీ, అత్యంత ప్రాధాన్యత కలిగినదే శాసన వ్యవస్థ. దీని ద్వారా రూపొందించబడిన మంత్రివర్గంతోడుగా ఇది విశాలమైన ప్రజల సంక్షేమం, అభివృద్ధికరమైన అనేక చట్టాలను రూపొందించాల్సిన బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తిస్తుంది. అయిదే సదరు చట్టాల రూపకల్పనకూ, క్షేత్రస్థాయిలో వాటిని త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వ్యవస్థ రెండో ముఖ్యమైన అంగంగా గుర్తించబడిన కార్యనిర్వాహక వ్యవస్థదేననే సత్యాన్ని రాజ్యాంగం స్పష్టీకరిస్తోంది. వివిధ మంత్రిత్వశాఖలకు అఖిల భారత సర్వీసులకు చెందిన అధికారులు కేబినెట్ కార్యదర్శులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ విధానాలను రాజ్యాంగ నిబంధనలననుసరించి రూపొందించిన ప్రామాణిక మార్గదర్శకాల కనుగుణంగా త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిందే. ఆయా రాష్ట్రాల సచివాలయాలలో విభాగాల అధిపతులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వవిధానాలను అమలు పరుస్తారు. వీరికితోడుగా, అదనంగా అన్నిజిల్లాల కార్యనిర్వాహక న్యాయమూర్తులుగా ఐఎఎస్ అధికారులు జిల్లా కలెక్టర్లుగా అఖిల భారత సర్వీసుల నియమాలననుసరించి అధికార, విపక్షమనే తేడా లేకుండా, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావివ్వకుండా క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రజలను లబ్ధిదారులుగా గుర్తించి ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వారికి చేరవేయాల్సిందే. పై రెండుశాఖల పనితీరుని కాలానుగుణంగా న్యాయోక్తంగా విశ్లేషిస్తూ రాజ్యాంగ నిబంధనలననుసరించి వాటికి అవసరమైన సలహాలను, సూచనలను ఇచ్చే బాధ్యతను మూడో ముఖ్యమైన మూలస్తంభమైన న్యాయవ్యవస్థ నిర్వర్తిస్తుంది. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విడిపోకముందు దశాబ్దాలపాటు ప్రభుత్వ పాలనకు వెన్నెముకగా కొనసాగిన అనేక మంది ఐఎయస్ అధికారులు ప్రభుత్వ పాలనకు సంబంధించి రాజ్యాంగం నిర్దేశించిన ప్రామాణిక మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలుపరిచే క్రమంలో రోబోట్‌లా వ్యవహరిస్తూ అధికార, విపక్ష పార్టీలతోపాటు పత్రికలూ,ప్రసార సాధనాల గౌరవాన్ని పొందగలిగేవారు. ప్రజాసమస్యల పరిష్కారం పట్ల ఎనలేని శ్రద్ధ చూపిన క్రమంలో ప్రజలే అంతులేని అభిమానంతో సదరు అధికారులు పనిచేసిన ప్రాంతాలలో రాజకీయ పార్టీల నేతలను కాదని, వారి పేరుతో వీధులనూ, కాలనీలనూ, వీధి కూడళ్లలో వారిశిలా విగ్రహాలను సైతం ఏర్పాటు చేసుకుని నేటికీ గౌరవిస్తున్నారు. వారి మహోన్నత వ్యక్తిత్వాన్ని, పాలనా సామర్థ్యాన్ని, నీతి,నిజాయితీలతో కూడిన ఆదర్శవంతమైన జీవనాన్ని అధికార పార్టీలతోపాటు, విపక్ష పార్టీలు సైతం కొనియాడేవి. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్రంలోని విద్యాధికులైన యువతీ,యువకులు సదరు అధికారులని ఓ రోల్‌మోడల్‌గా భావిస్తూ తాము అలాంటి అధికారులుగా కొలువులను సంపాదించుకొని ప్రజల మనస్సుల్లో శాశ్వతస్థానాన్ని సంపాదించుకోవాలని కలలుగనే వారు. సుమారు ఓ పదిహేను ఇరవై సంవత్సరాల క్రితం నుండి అధికారంలో కొనసాగుతున్న రాజకీయ పార్టీల పెద్దలూ వారి కుటుంబ సభ్యులపై అనేక ఆర్థిక అవినీతికి సంబంధించిన ఆరోపణలు వెల్లువెత్తడం ప్రారంభమైంది. ప్రభుత్వ పాలనను పరోక్షంగా అనుచితంగా ప్రభావితం చేయడం ద్వారా వేల కోట్ల రూపాయలు ప్రభుత్వసంపదను పాలకులు,వారి అనుయాయులు, కుటుంబ సభ్యులు కొల్లగొడుతున్నారనీ, అందుకు కారణం అత్యున్నతస్థాయిలో సదరు పాలకులకు ఐఎఎస్ స్థాయి అధికారులు సహకరించడమేననే ఆరోపణలతో పాటు దానికి వారికి కూడా క్విడ్‌ప్రోకో లభ్యమవుతుందేమోననే పుకార్లు శికార్లు



చేస్తున్న నేపథ్యంలో అందులోని నిజానిజాలను వెలికితీయాల్సిందేనని బుద్ధిజీవులనుకుంటున్నారు. ఉదాహరణకు పొరుగు రాష్ట్రంలో బెరైటీస్ గనుల కుంభకోణంతోపాటు ఇతర అనేక కుంభకోణాలలో పీకల్దాకా మునిగిన ఆనాటి ప్రభుత్వాధినేత కుటుంబ సభ్యులు,ముఖ్య అనుచరులతోపాటు ప్రభుత్వంలో ముఖ్య కార్యదర్శిస్థాయి మహిళా ఐఎఎస్ అధికారి సైతం జైలు పాలవడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిభజన జరిగి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఏర్పాటు జరిగిన తర్వాత గత పదిసంవత్సరాలలో రెండు రాష్ట్రాలలో అత్యున్నతస్థాయి ఐఎఎస్ అధికారులు అధికారంలో ఉన్న రాజకీయపార్టీలకు తొత్తులుగా మారి పాలనా నిబంధనలకు మసిబూసి మారేడుకాయ చేస్తూ అధికార పార్టీల నేతలకూ వారి కుటుంబ సభ్యులకూ వందల, వేల కోట్ల రూపాయల లబ్ధిని చూకూరుస్తూ అందులో తమ వాటా తాము వెనకేసుకుంటున్నారంటూ ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వీరి ఆరోపణలు నిజమేనేమోననే విధంగా ఒక ఐఎయస్ అధికారి బహిరంగంగా ప్రభుత్వాధినేతకు పాదాభివందనం చేయడంతోపాటు స్వచ్ఛంద పదవీ విరమణ చేసి నేరుగా అధికారంలో ఉన్న రాజకీయపార్టీలో చేరిచట్టసభలో స్థానాన్ని కానుకగా పొందడం గమనార్హం. దానికితోడు పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కొనసాగిన ప్రభుత్వాధినేతకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు మరికొంత మంది ఐఎయస్‌లు అఖిల భారత సర్వీసుల మార్గదర్శకాలను తోసిరాజంటూ సైతం తోడుగా కొనసాగడం ద్వారా అనేక ఆర్థిక అవకతవకలకు వాహకాలుగా మారినారంటూ ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆరు మాసాల క్రితం రాష్ట్రంలో అధికార మార్పిడి జరగగానే గత పదేళ్లకాలంలో పాలకులతో సాన్నిహిత్యాన్ని కొనసాగించిన ఐఎయస్‌లను కీలక శాఖల నుండి బదలీ చేయడం తెలిసినదే. మరోవైపు నిన్నటికి నిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత గతప్రభుత్వం తొత్తులుగా వ్యవహరించినారనే నెపంతో ఓ మహిళా ఐఎయస్ అధికారితోపాటు మరో ఇద్దరు సీనియర్ ఐఎయస్ అధికారులకు రాష్ట్రముఖ్యమంత్రి కనీసం ప్రొటోకాల్ ప్రకారం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా బదలీల్లో భాగంగా వారిని జిఎడికి రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలనివ్వడాన్ని గమనించినప్పుడు అది వారు చేజేతులా చేసుకున్న స్వయంకృతాపరాధపు ఫలితమేనంటూ ఐఎయస్ ఆఫీసర్లలో ఓవర్గం లోలోపల మదనపడుతోంది. రాజ్యాంగ రీత్యా ఓ విభాగానికి లేదా ఓజిల్లాకు మకుటం లేని మహారాజులా వెలగాల్సిన సదరు అధికారులకు ఈ పరిస్థితి రావడం దురదృష్టకరమే. చట్టసభల కూర్పుమారుతోంది. ఒకప్పుడు స్వాతంత్య్ర సమరయోధులు, విద్యావంతులు, సమాజ సేవకులు కొలువుతీరిన చట్టసభల్లో నేడు కోటీశ్వరులు, నేరచరిత్ర కలిగినవారే చట్టసభల్లో మెజారిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. పార్టీ మార్పిడిలను ప్రోత్సహించడం ద్వారా అధికార పక్షం ప్రతిపక్షాన్ని నిర్వీర్యంగా మారుస్తోంది. చట్టసభల్లో చర్చలకు ఆస్కారమే లేకుండాపోతుంది. చట్టాల రూపకల్పనలోనే సమస్యలెదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సదరుచట్టాలను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా అమలుపరచాల్సిన బాధ్యతను నిర్వర్తించాలి. బ్యూరోక్రసీ అఖిల భారత సర్వీసుల మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలుపరుస్తూ తమ విధినిర్వహణను కొనసాగించే క్రమంలో అధికారంలోకి వచ్చినవారు శాశ్వతం కాదు. చట్టసభే శాశ్వతమనే సత్యాన్ని గుర్తించివ్యవహరించాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధికోసం రూపొందించే అన్నిపథకాలను నిష్పక్షపాతంగా అమలు చేసే క్రమంలో ఎలాంటిరాజకీయ ఒత్తిళ్లకుతావివ్వకుండా రాజ్యాంగనిబంధనలకే జవాబుదారీగా వ్యవహరించాలి. ఈ నేపథ్యంలో ఐఎయస్ హోదాకున్న గుర్తింపును, గౌరవాన్ని కాపాడుతూ రాజ్యాంగ నిబంధనలే తమ పంచ ప్రాణాలుగా తమ దైనందిన వృత్తిపరమైన జీవితాలను కొనసాగించాలి. వేల కోట్ల రూపాయల నిధుల కేటాయింపులో ఆయా ప్రాంతాల, ప్రజల వెనుకబాటు తనమే ప్రాతిపదికగా నిర్ణయాలు తీసుకునే క్రమంలోగాని, సదరు నిధులను లాభానుభోక్తులకు పంపిణీ చేసే క్రమంలో కానీ,ఆ నిధులన్నీ ప్రజలవే, తాము వాటికి కేవలం ధర్మకర్తలమనే నిజాన్ని మరిచిపోరాదు. పాలకపక్షాలే కార్యనిర్వాహక వ్యవస్థలోని అత్యున్నతస్థాయి బ్యూరోక్రట్ల తోడ్పాటుతో వేలకోట్ల రూపాయల కుంభకోణాలకు ఊపిరులూదుతున్నాయంటూ ప్రతిపక్షపార్టీలు గగ్గోలు పెడుతుండడం బహిరంగ రహస్యమే. అయితే సదరు ప్రతిపక్ష పార్టీలే తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత అధికారంలోకివచ్చిన తర్వాత ఈ గగ్గోలే పునరావృతమవుతుంది. రెండు సందర్భాల్లో పాలకులు బాగానే ఉంటారు. బలయ్యేది మాత్రం కార్యనిర్వాహక వ్యవస్థలో అత్యున్నతస్థాయిలో వివిధ విభాగాల అధిపతులుగా కొనసాగుతున్న బ్యూరోక్రట్లు మాత్రమే. ఈ కఠోరసత్యాన్ని పరిగణనలోకి తీసుకుంటూ బ్యూరోక్రట్లు నిబంధనలకు బద్ధులై నిజాయితీతో,నిబద్ధతతో విధి నిర్వహణను కొనసాగిస్తూ నిజమైన ప్రజాసేవలకులుగా ఉండాలి. ●

# స్కిల్ డెవలప్‌మెంటే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం

అంబీర్ శ్రీకాంత్

ఉద్యోగ ఉపాధి కల్పన అనేది రాజకీయ నినాదంగా ఉండిపోతున్నది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అందని ద్రాక్షగానే దాదాపుగా ఉంటున్నాయి. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లేకపోవడంతో రాజకీయ పార్టీలు కుల ప్రాతిపదికన రిజర్వేషన్ కోటాలకోసం ప్రజల మధ్య పోటీని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి ఉద్యోగాల విషయంలో నిరుద్యోగ యువత తమలో తాము పోట్లాడుకునేలా చేస్తున్నారు. సమస్య మూలాన్ని తొలగించకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం సాధ్యంకాదు. ప్రైవేట్ ఉద్యోగ,ఉపాధి కల్పన విషయం ప్రభుత్వాలు చొరవ చూపిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఎంప్లాయిమెంట్ అయితే జనరేట్ కావడం లేదు. దీనికి ప్రధాన కారణం నైపుణ్యలోపాలే. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతీ యువకులలో ఇండస్ట్రీకి సరిపోయే స్థాయిలో స్కిల్స్ లేకపోవడం. దీనికి ప్రభుత్వాలు తమవంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఎపిలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ నైపుణ్య గణన చేపడుతున్నట్లు ప్రకటించింది. అది ఆహ్వానించదగిన విషయం. ఎందుకంటే యువతలో ఏ మేరకు ఏయే విషయాల్లో స్కిల్స్ ఉన్నాయి. అనే విషయాలు తెలుసుకున్నట్లయితే వారికిఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. ఏ మేరకు వారిని ట్రెయిన్ చేయొచ్చు అనేది తెలుతుంది. ఫలితంగా ఉపాధికల్పనకు కొంత మేరకైనా అడుగులు పడతాయి. 'విద్యార్థుల ఎగుమతి, నిరుద్యోగుల దిగుమతి చేయగల చదువుల రేవులు యూనివర్సిటీలు అని ఒక కవిఏనాడో చెప్పారు. అది అక్షరసత్యంగా నిరూపితమవుతూనే ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. ప్రతి ఒక్కరూ తమకు మంచి వేతనంతో కూడిన సురక్షితమైన ఉద్యోగాలు కావాలని కోరుకుంటున్నారు. కానీ అందుకు తమవద్ద కావలసిన నైపుణ్యం ఉందా? అనే ప్రశ్నను తమకు తాము వేసుకోలేకపోతున్నారు. పైగా చక్కటి సాలరీతో కూడిన ఉద్యోగాలు లేవని అంటున్నారు. భారతీయ జనాభాలో మూడింట రెండొంతుల మంది పనిచేసే వయస్సులోఉన్నారు. వారికి వేతనంతో కూడిన పని దొరకక వారి శక్తి పూర్తిగా వృధా అవుతోందని ఓ సర్వేలోతేలింది. ఫలితంగా వారు ఆర్థికవ్యవస్థలో భాగం కాలేకపోతున్నారు. యువతకు నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. యేటా దాదాపు 50లక్షల మంది యువత శ్రామిక శక్తిలో చేరుతున్నారు. కానీ వారిలో చాలామందికి వేతనంతో కూడిన పనిదొరకడం లేదు. తాజా సర్వేప్రకారం దేశంలో 15-29 యేళ్ల మధ్యఉన్న ప్రతి ఆరుగురిలో ఒక నిరుద్యోగులుగా ఉన్నారు. నిరుద్యోగులందరిలో సెకండరీ పాఠశాలపూర్తి చేసిన యువత నిష్పత్తి 2000లో 54 శాతం ఉండగా, అది 2022 నాటికి 66 శాతానికి పెరిగింది. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం క్లరికల్ ఉద్యోగాల్లో కొన్ని వందల ఖాళీలను భర్తీ చేయాలని యోచిస్తున్నట్లు ప్రకటించగానే వేలాది మంది గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, పిహెచ్‌డి చేసిన వాళ్లు కూడా అప్లయ్ చేసుకుంటున్నారు. మరోవైపున లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతూనే వృధాగా ఏళ్లు గడుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే యేటా ఉద్యోగాల సృష్టి కంటే తగ్గుతున్నవే ఎక్కువ. ●

# ప్రజావాక్కు



## మొబైల్ టారిఫ్‌ల మోత

మొబైల్ వినియోగం నేడు తప్పనిసరైంది. ప్రతి ఒక్కరి చేతిలోనూ మొబైల్ ఉండక తప్పడంలేదు. దేశంలో రిలయన్స్‌జియోకు 459.81మిలియన్లు, భారతి ఎయిర్‌టెల్‌కు 381.73మిలియన్లు, వొడాఫోన్ ఐడియాకు 223.05 మిలియన్లు, బిఎస్ఎన్ఎల్‌కు 91.96మిలియన్ల వినియోగదారులు ఉన్నారు. ప్రధాన కంపెనీలన్నీ జులై 3 నుంచి టారిఫ్‌లు పెంచుతున్నట్లు ప్రకటించాయి. రిలయన్స్ జియోటారిఫ్‌లు 12-27శాతం పెంచగాఎయిర్టెల్ 10-21 శాతం పెంచింది. వొడాఫోన్ ఐడియా 11-24 శాతం పెంచాలని నిర్ణయించింది. పెరిగిన ధరలతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. నేడు ప్రతి కుటుంబంలోనూ రెండు మూడుమొబైల్ ఫోన్లను వాడుతున్నారు. పెరిగిన ఛార్జీలు వినియోగదారులకు భారాన్ని మోపాయి. పెరిగిన ఛార్జీలతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## చావు తప్పి కన్నులొట్టబోయి

అయోధ్యలో రామలవారి విగ్రహప్రతిష్ట చేశామని లోక్‌సభ ఎన్నికల్లో ఈ అంశం తమకు కలిసొస్తుందని ఉత్తరప్రదేశ్‌లో అన్ని స్థానాలలో గెలుస్తామని బిజెపి నాయకులు ఆశపడ్డారు. అయితేవారిఆశను అడియాశచేసింది సమాజ్‌వాది పార్టీ. ఎవరూఊహించని రీతిలో ఆపార్టీ పుంజుకొని బిజెపిని దెబ్బ తీసింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే కాదు మరికొన్ని రాష్ట్రాలలో కూడా బిజెపి చాలా చోట్ల ఓటమిపాలయింది. ఈ కారణంతో ఆ పార్టీతమ లక్ష్యాన్ని చేరుకోలేక చతికిలబడిపోయింది. కనీసంబొటాబోటి మెజార్టీనైనాసాధించలేకపోయింది. ప్రభుత్వ ఏర్పాటుకు మిత్రపక్షాలపై ఆధారపడవలసి వచ్చింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## జీతాలు చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌లో రెగ్యులర్ టీచర్స్‌కు 010 పద్దు జీతాలు చెల్లించే తుది సాంకేతిక ప్రక్రియకు గౌరవ విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆమోదించాలి. సుమారుగా 11 సంవత్సరాలుగా చేస్తున్న మోడల్ స్కూల్స్ స్టాఫ్ న్యాయమైన విజ్ఞప్తిని పరిశీలించి మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్‌లో జీతాలు చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న ప్రాతినిధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి.

-బి.సురేష్, విజయవాడ

## ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించాలి

కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలోని చింతకుంట గ్రామ పంచాయతీలోని రాజీవ్ గృహకల్పలోని లబ్ధిదారులు జీరోకరెంట్ బిల్లులకోసం దరఖాస్తుదారులు బారులు తీరుతున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తులు సమర్పించిన జీరో బిల్లు రావడం లేదని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సివస్తోందని దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. 200 యూనిట్లలోపు తిరిగిన బిల్లులు రావడం ఏంటని, జీరో బిల్లులు అందరికా కొందరికా? అని మండిపడుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తుల సమయంలో గ్రామసభలు నిర్వహించి పూర్తి సమాచారం తీసుకొని, అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం వలన జీరో బిల్లులకు అర్హులు కాలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజాపాలన దరఖాస్తు కొరకు కూడా ఉచిత జీరో కరెంటు బిల్లురావడం లేదని మరలదరఖాస్తు చేయాలంటున్నారని ఆందోళన చెందుతున్నారు. గంటల తరబడి క్యూలైన్‌లో వేచిఉండి ఎన్నిసార్లు దరఖాస్తు పెట్టుకున్న అధికారులు స్వీకరిస్తున్నారు గాని నమోదు చేయడం లేదు.

-సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్ జిల్లా

## ప్రాచీన సంపదను వెలికితీయాలి

మనదేశంలో రాజులకాలంలో బ్రిటీష్ వారి కాలంలో నిధులు, నిక్షేపాలు భూగర్భంలో నిక్షిప్తం చేశారు. అదంతా వెలికి తీస్తే మనదేశంలో పేదరికంపోతుంది. అలాగే భూగర్భంలో ఉండే ప్రయోజనం ఏముంది. కావునా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై ఫోకస్‌పెట్టాలి. అలాగే మనదేశంలో బంగారం, వెండి, వజ్రాల గనుల అన్వేషణ ప్రభుత్వాలే చేపట్టాలి. వెలికి తీసిన సంపదను పేదరికం పోగొట్టడానికి ఉపయోగించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## గ్రూప్ 2 డిఎస్సీ పోస్టులు పెంచాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల ప్రధాన డిమాండ్ పోస్టులు పెంచాలని చాలా రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. వారు ఆశించిన విధంగా ఆలోచిస్తూ కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చినహామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాల దిశగా ప్రభుత్వం ముందుకు పోవాలని నిరుద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్‌జిల్లా

# తెలంగాణలో రంగులు మారుతున్న రాజకీయం



డాక్టర్ తిరునాహరి శేషు

రాజకీయాలు పదవులంటే బాధ్యత సేవా అనే దృక్పథం నుండి అవకాశం అధికారం అనే భావనగా నాయకులు వ్యవహారశైలి మారిపోయింది. రాష్ట్రం, పార్టీ అనే తేడా లేకుండా నాయకులు ఎక్కడ అధికారం, అవకాశాలుంటే అక్కడికి మారిపోవడం కండువాలు పార్టీలు మార్చడం సర్వసాధారణమైపోయింది. ఒక నాడు సిద్ధాంతాలు, భావజాల ప్రాతిపదికన పార్టీలు నాయకులు రాజకీయాలు చేస్తే నేడు మాత్రం అధికారం అవకాశాల కోసమే రాజకీయాలు చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. పార్టీ ఫిరాయింపులు రాత్రికిరాత్రే కండువాలు మార్చడం పతనమైపోతున్న రాజకీయ విలువలకు అద్దంపడుతుంది. తెలుగు రాష్ట్రాల్లో రాష్ట్రవిభజన తరువాత పార్టీలు మారేసంస్కృతి ఫిరాయింపులు మరింత పెరిగినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఫిరాయింపుల సంస్కృతి పెద్దఎత్తున పెరిగిపోయిందనే చెప్పాలి. 2014శాసనసభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, తెలుగుదేశం,వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, సిపిఐల నుండి దరిదాపు 29 మంది శాసనసభ్యులు అధికార పార్టీలోకి ఫిరాయించారు. అలాగే 2018లో రెండో పర్యాయం జరిగిన శాసనసభ ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ నుండి 13మంది శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నుండి గెలిచిన ఇద్దరు శాసనసభ్యులు పార్టీ ఫిరాయించారు. ఈ దశాబ్దకాలంలో ఒక్క కాంగ్రెస్ పార్టీనుండే 23 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన రెండు పర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ అధికార బిఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీలో విలీనం అయిపోవటమే కాదు 2018 తర్వాత కాంగ్రెస్ పార్టీ శాసనసభలో ప్రతిపక్ష హోదాని కూడాకోల్పోయింది. గత పదిసంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎంఐఎంపార్టీ నుండిబిజెపి నుండి గెలిచిన శాసనసభ్యులు మాత్రమే పార్టీ ఫిరాయింపులకు పాల్పడలేదు అనే విషయాన్ని కూడా గమనించాలి. తెలంగాణ రాష్ట్రంలో పార్టీఫిరాయింపులే కాదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కూడా కేటాయించి ఫిరాయింపులను తారాస్థాయికి తీసుకెళ్లారనే చెప్పాలి. పార్టీ ఫిరాయింపులు ఒక్క తెలంగాణరాష్ట్రంలోనే కాదు ఆంధ్రప్రదేశ్ పాండిచ్చేరి లాంటి రాష్ట్రాలలో కూడా ఫిరాయింపులు జరిగాయి. అలాగే శాసనసభ్యుల ఫిరాయింపువలన కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్ లాంటిరాష్ట్రాలలో ప్రభుత్వాలే పడిపోయిన సందర్భాన్ని చూసాం. ఒక దశాబ్దం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అప్రతిహతంగా పాలించిన బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాజకీయంగా గడ్డుపరిస్థితినే ఎదుర్కొంటుంది. శాసనసభ ఎన్నికలలో ఓటమి,లోక్‌సభ ఎన్నికలలో ఒక్కస్థానాన్ని కూడా గెలవలేకపోవడం, చేజారిపోతున్న క్యాడర్, పార్టీ ఫిరాయిస్తున్న ఎమ్మెల్యేలు, పార్టీ ఫిరాయించడానికి సిద్ధంగా ఉన్న ఎమ్మెల్సీలతో బిఆర్ఎస్ పార్టీ ఒకరకంగా అయోమయస్థితిలో ఉందనేచెప్పాలి. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెద్దఎత్తున ఇతర పార్టీల నుండి వలసలను ప్రోత్సహించిన నేపథ్యంలో నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అన్న తరహాలో అధికారంకోల్పోయిన తరువాత కారు దిగుతున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. ఇప్పటికే ఐదుగురు శాసనసభ్యులు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మరొక 20మంది శాసనసభ్యులు కూడా కారు దిగడానికి సిద్ధంగా ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. 25మంది శాసనసభ్యులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోతేపార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంనుండి అనర్హతవేటు పడకుండా తప్పించుకోవడమే కాదు బిఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీని అధికారికంగా కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీలో విలీనం చేయడానికి అవకాశం దొరుకుతుంది. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంచి అవకాశాలు పొందిన మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాజీ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి లాంటి వాళ్లే పార్టీ మారితే మిగతా శాసనసభ్యులు పార్టీమారకుండా ఎలా ఉండగలుగుతారనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. శాసనసభ లోక్‌సభ ఎన్నికలలో వరుస ఓటమి తర్వాత బిఆర్ఎస్‌పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలాగా మారిపోయింది. శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ 37శాతం ఓట్లను సాధిస్తే లోక్‌సభ ఎన్నికల నాటికి బిఆర్ఎస్ ఓట్లు 17 శాతానికి పడిపోయింది. ఒకవైపు బిఆర్ఎస్ ఓట్లని బిజెపి ఎగరేసుకపోతుంటే మరొకవైపు బిఆర్ఎస్ శాసనసభ్యులను కాంగ్రెస్‌పార్టీ తన్నుకుపోతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీ పరిస్థితి మరింత దయనీయంగా మారే అవకాశం లేకపోలేదు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని పార్టీగా ఎదిగింది. కానీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి రెండు జాతీయపార్టీలమధ్యలో బిఆర్ఎస్ నలిగిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. శాసనసభలో ప్రభుత్వ బలాన్నిపెంచడం, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచడానికి కాంగ్రెస్‌ద్విముఖ రాజకీయ వ్యూహాన్ని అమలుచేయడంలో భాగంగానే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటుంది. అనూహ్యంగా ఎనిమిదిమంది శాసనసభ్యుల బలంఉన్న బిజెపి కూడా కాంగ్రెస్ పార్టీతో సమానంగా లోక్‌సభ స్థానాలలో గెలవటం కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఆలోచనలో పడవేసింది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ బలహీనపడాలి. కానీ బిజెపి బలం పుంజుకోకూడదనేది కాంగ్రెస్‌పార్టీ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కాబట్టి బిజెపి బలంగా ఎదుగుతున్న ఉత్తర తెలంగాణలోనూ, కాంగ్రెస్‌పార్టీ బలహీనంగా ఉన్నగ్రేటర్ హైదరాబాద్‌లోనూ హైదరాబాద్ శివారు ప్రాంతాలలోనూ వలసలను ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తుంది. గత రెండు శాసనసభలలో కాంగ్రెస్‌పార్టీకి ఎదురైన అవమానానికి బదులు తీర్చుకోవడంతోపాటు బిఆర్ఎస్ శ్రేణులు బిజెపివైపునకు మళ్లకుండా వలసలను కాంగ్రెస్‌పార్టీ ప్రోత్సహిస్తున్నట్లుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వలసలతో పార్టీల బలం పెంచుకోవాలనే ఎత్తుగడని సందర్భంగా సక్సెస్‌కాకపోవచ్చు. గత పదిసంవత్సరాలలో 41మంది శాసనసభ్యులను చేర్చుకున్న బిఆర్ఎస్‌పార్టీ ఇటీవల జరిగినశాసనసభ ఎన్నికలలో ఎందుకు ఓడిపోయింది. రెండు పర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్‌పార్టీ అప్పటి అధికారపార్టీలో విలీనమై బలహీన పడి నా తిరిగి ఎలాపుంజుకొని గెలవగలిగింది. కాబట్టి వలసల ద్వారా తాత్కాలికంగా రాజకీయ ప్రయోజనాలు నెరవేరినా పార్టీలు ప్రభుత్వాలు బలపడాలంటే ప్రజలకు మంచిపాలన అందించాలి. ప్రజలఅభిప్రాయాలు ఆకాంక్షల మేరకు అవినీతిరహిత పారదర్శకమైన పాలన అందించాలి. ఇటీవల శాసనసభఎన్నికలు జరిగిన ఆంధ్రప్రదేశ్‌లో, ఒడిశాలో, తెలంగాణలో, కర్ణాటకలో, రాజస్థాన్‌లో, చత్తీస్‌గఢ్‌లో ప్రజలఅంచనాల మేరకు ప్రభుత్వాలు పనిచేయకపోవడం వలన ఆయారాష్ట్రాలలో అధికార పార్టీలు ఓటమిపాలయ్యాయి. పాలనను, ప్రజలను గాలికివదిలేసి రాజకీయాలలో మునిగితేలితే ఆపార్టీలు ప్రభుత్వాలుకూడా ప్రజలనుండి వ్యతిరేకత ఎదుర్కొకతప్పదు. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

july 1MN 5 PG -bbbbb.qxd:july 1MN 5 PG -bbbbb.qxd 01/01/01 8:19 AM Page 1





ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

# పెనాల్టీ కాదు.. శిక్షపడాలి

## -కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు

### -విజిలెన్స్‌తోపాటు శాఖాపరంగానూ చర్యలు-కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి: రైతుల బలహీనతలపే ఆధానంగా చేసుకుని ధరలు పెంచేస్తున్నారని, విత్తనాల శాంపిళ్స్ పరీక్షలు సకాలంలో జరగటం లేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగుమందులు అమ్మేవారిపై కఠిన చర్యలు అమలు చేయాలన్నారు. రైతు సంబంధిత సమస్యలకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివరాలు ప్రధాన సంచికలో


## 'టి20 వరల్డ్‌కప్‌లో గెలుపు దేశప్రజలకు గర్వకారణం'

ఎ కొండూరు, జూన్ 30, ప్రభాతవార్త : టి-20 వరల్డ్ కప్‌లో ఫైనల్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా విజేతగా నిలిచిన తీరు చారిత్రాత్మక విజయమని, ఈ సువర్ణ అధ్యయనాన్ని భారతదేశంలోని 140 కోట్ల భారతీయ ప్రజలకు సువర్ణ అధ్యాయాన్ని సృష్టించిందని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎంపిడివో కెవిఎస్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. టీమ్ ఇండియా ఈ మహత్తర విజయం సాధించడం క్రీడాకారులకు స్ఫూర్తిని కలిగించిందని ఈ విజయం యావత్ ప్రపంచంలో ఉన్న ప్రతి భారతీయుడు గర్వపడేలా క్రీడాకారుల స్ఫూర్తి రగిలించడం ఇదేపరంపర కొనసాగించాలని ప్రశంసిస్తూ ఈ సందర్భంగా భారతక్రీడాకారులకు ఎంపిడివో నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.



## 3న 'తాజ్‌బాబా' చబ్బీస్ వేడుక

ఎ కొండూరు, జూన్ 30, ప్రభాతవార్త : మహారాష్ట్రలోని నాగపూర్ షరీఫ్‌లో వేంచేసివున్న హుజూర్ హజరత్ సయ్యద్ ముహమ్మద్ బాబా తాజుద్దీన్ తాజుల్ ఔలియా నాగపూర్ సర్కార్ మహాత్ముల ఛబ్బీస్ ధార్మిక కార్యక్రమాన్ని జులై 3న బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు నిరతాన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా వారి దివ్య ఆశీస్సులతో నిర్వహిస్తున్నట్లు అతావుల్లా బాబా ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా ఆదివారం మీడియాకు తెలిపారు.



### మరో ఉద్దానం..గా ఎ కొండూరు మండలం !

## ఆగని కిడ్నీ రోగుల మరణమృదంగం

ఎ కొండూరు, జూన్ 30, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో కిడ్నీ రోగులతో శ్రీకాకుళం జిల్లా మరో ఉద్దానంలా మారి మరణమృదంగం జెట్ స్పీడ్‌లో కొనసాగుతూనే ఉంది మండలంలోని రేపూడి తండా గ్రామానికి చెందిన లాకావతు నాగమ్మ అనే గిరిజన లంబాడా కిడ్నీ రోగి శనివారం రాత్రి కన్నుమూసింది. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు వెంకట శ్రీనివాసరావు పార్థివదేహాన్ని సందర్శించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ గిరిజన మృతురాలికి గతంలో 2020 సంవత్సరంలో ప్రభుత్వం రూ.10వేలు పింఛను 3 నెలలు పంపిణీ చేసి గత రెండు సంవత్సరాల నుండి కిడ్నీ వ్యాధి అదుపులో ఉందనే సాకుతో పెన్షన్ పంపిణీ నిలిపివేశారని శ్రీనివాసరావు ఆరోపించారు. ఈ బాధితురాలు నాగమ్మ వైద్య ఖర్చుల కోసం లక్షలాది రూపాయలు ప్రవైటు ఆసుపత్రుల్లో ఖర్చు చేసినా పరిస్థితి విషమించడంతో ఈ నెల 28న వైద్యఖర్చులు లేక విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారని అయినా ఈ గిరిజన మహిళ ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మృతురాలు నాగమ్మను గతంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన మొదటి విడత జనవాణి కార్యక్రమంలో పార్టీ అధినేత నేటి స్టేట్ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసి కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలను మరో ఉద్దానంలా మారిన వైనాన్ని వివరించామని శ్రీనివాసరావు తెలిపారు. ఎ కొండూరు తహశీల్దారు ఆదేశం మేరకు రూ.10వేలు గ్రామ విఆర్వో కోటరాణి చేతుల మీదుగా అందచేశారు. తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ ఎ.రమేష్‌రెడ్డి రూ.20వేలు, జెఎస్‌పి తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనోబోలు వెంకట శ్రీనివాసరావు చేతుల మీదుగా అందచేశారు. భవిష్యత్‌లో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు సమగ్ర నివేదిక అందచేయనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. మండల అధ్యక్షుడు ఎల్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## 'ప్రపంచస్థాయి డయాగ్నోస్టిక్స్ సేవలు అభినందనీయం'

విజయవాడ, జూన్ 30, ప్రభాతవార్త : ప్రపంచస్థాయిలో అత్యున్నతశ్రేణి డయాగ్నస్టిక్స్ సేవలను విజయవాడ నగర ప్రజలకు అందుబాటులోకి తేవడం అభినందనీయమని రెయిన్‌బో హాస్పటల్ సిఎండి రమేష్ కంచర్ల నీజెన్ డయాగ్నోస్టిక్స్ యాజమాన్యాన్ని అభినందించారు. ఆదివారం ఆయన నీజెన్ డయాగ్నోస్టిక్స్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రపంచస్థాయి వ్యాధి నిర్ధారణ వ్యవస్థగా సేవలందించనున్న నీజెన్ రాష్ట్రంలోనే మొట్టమొదటి అత్యాధునిక రిఫరల్ ల్యాబ్, స్పెషాలిటి లాబ్, జినోమిక్స్ వంటి అధునాతన సేవలను అందించడం అభినందనీయమన్నారు. నీజెన్ ఎండి డా రామ్‌ప్రకాష్, పవర్‌మెక్ ప్రాజెక్ట్స సిఎండి సజ్జా కిషోర్‌బాబు, నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు, అంతర్జాతీయ డయాగ్నోస్టిక్స్ సాధన సంపత్తి ఉత్పత్తిసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



### నామినేటెడ్ పదవుల్లో నాయీబ్రాహ్మణులకు

# సముచిత స్థానం కల్పించాలి

గుంటూరు విద్య,జూన్ 30,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహరావు గడిచిన ఏడున్నర దశాబ్దాల కాలంలో నాయీబ్రాహ్మణులు క్షవర వృత్తిదారులుగా,వైద్యులుగా,వాయిద్య కళాకారులుగా అనాదిగా ఈ సమాజంలో సేవలు అందిస్తూనే ఉన్నారు.రాజకీయంగా, ఆర్థికంగా,సామాజికంగా చేయూత లేక జీవితాలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయని ఇప్పటివరకు రాజకీయ వివక్షత గురైనటువంటి నాయీబ్రాహ్మణులకు శాసనమండలిలో నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహరావు ప్రతినిధి వర్గం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు సమాచార ప్రసారాల శాఖమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు.నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బార్బర్ వృత్తిదారులకు వాయిద్య కళాకారులకు ఆధునికంగా అభివృద్ధి చెందుటకు ప్రభుత్వం శిక్షణా తరగతులు నిర్వహించి రూ.25లక్షల సబ్సిడీ రుణాలు ఏర్పాటు చేయాలని,నాయీబ్రాహ్మణ క్షవర వృత్తిలోనికి కార్పొరేట్ శక్తులు రంగప్రవేశం చేయకుండా పేటెంట్ హక్కు కల్పించాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు తాటికొ ండ నరసింహారావు జేఏసి గుంటూరు అర్బన్ కమిటీ కన్వీనర్ తిరువళ్ళూరు హరినాథ్ బాబు కో-కన్వీనర్ గుంటుపల్లి అనిల్‌కుమార్ ఎలమంచి లక్ష్మీనారాయణ,నాయీబ్రాహ్మణ సౌందర్య శాలల సంక్షేమ సంఘం గుంటూరు అర్బన్ కమిటీ ఉపాధ్యక్షులు పి.శ్రీమన్నారాయణ, నాగులు వంచి, తదితరులు ఉన్నారు.

## 'ఫన్ 88' తో వైజాగ్ వారియర్స్ ఒప్పందం

విజయవాడ, జూన్ 30, ప్రభాతవార్త : తాము ఫన్ 88 న్యూస్ సంస్థతో స్పాన్సర్‌షిప్ ఒప్పందం కుదుర్చుకున్నామని వైజాగ్‌వారియర్స్ సంస్థ కోఓనర్ డా నరేంద్రరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ 2024కు గాను ఈఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. 2022లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ద్వారా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) లేదా జాతీయజట్టుకు చేరుకునే లక్ష్యంతో వున్న క్రీడాకారుల నైపుణ్యప్రదర్శనకోసం జరిగే ఏపిఎల్ పోటీలకు ఫన్ 88 న్యూస్ స్పాన్సర్‌షిప్ అందిస్తుందన్నారు.

అమరావతి వార్త



## లౌకికవాద రాజ్యాంగస్ఫూర్తికి భిన్నంగా పాఠ్యప్రణాళికలు రూపొందించడం సరికాదు

గుంటూరు కల్చరల్,జూన్ 30,ప్రభాతవార్త : లౌకికవాద రాజ్యాంగస్ఫూర్తికి భిన్నంగా పాఠ్య ప్రణాళికలు రూపొందించే విధానం చరిత్రకు నష్టం కలిగిస్తుందని దేశంలో కోట్లాదిమంది విద్యార్థులు అభ్యసించే "ఎన్‌సిఈఆర్‌టి" పాఠ్యపుస్తకాల్లో మతవాద పూరితమైన భావజాలాన్ని చూపించాలనే ప్రయత్నాలు సరికాదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.దేశంలో లౌకికవాదం,రాజ్యాంగ స్ఫూర్తి పెరుగుతున్నాయని ఈ రాజ్యాంగస్ఫూర్తికి భిన్నంగా పాఠ్యప్రణాళికలు రూపొందించే విధానం చరిత్రకు నష్టం కలిగిస్తుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.భారతీయులందరికీ వాస్తవమైన చరిత్రను అందించినప్పుడే భారతదేశ పరిణామం త్వరితం అవుతుందని డి.కోశాంభి,రోమిల్లా థాపర్,బిపిన్‌చంద్ర లాంటివారి రచనలే భారతదేశ చరిత్ర నిర్మాణానికి దిశానిర్ధేశం చేస్తాయని అవగాహన సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# నేడు పెనుమాకలో సిఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి: తాడేపల్లి మండలం పెనుమాకలో జూలై 1వ తేదీన ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలోసిఎం చంద్రబాబునాయుడు పాల్గొంటున్నందున ఇందుకు సంబంధించి ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,జెసి రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్ లతో కలిసి పరిశీలించారు. సభా స్థలి ప్రాంతంలో వేదిక, గ్యాలరీల నిర్మాణం, బ్యారికేడ్లు, పార్కింగ్ ప్రదేశాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి సూచనలు అందించారు. ఈ సందర్భంగా శశిభూషణ్‌కుమార్ మాట్లాడుతూ, పింఛన్ల పంపిణీకి దాదాపు లక్ష 30 వేల మంది వరకు ప్రభుత్వ ఉద్యోగులను నియమించటం జరిగిందని అన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65 లక్షల మంది లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయటం జరిగిందన్నారు. నూతన ప్రభుత్వ హయాంలోఎన్టీఆర్ భద్రత పింఛన్లు పెంపుదల చేసి పెన్షన్‌తోపాటు మూడు నెలల బకాయిలు కలిసి సోమవారం నుంచి రూ.7వేలు రాష్ట్రంలోని సుమారు 65 లక్షల మందికి పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఆగస్టు మాసం నుంచి నాలుగు వేల రూపాయల పింఛన్ అందించటం జరుగుతుందని తెలిపారు. నిన్నటి వరకు మూడు వేల రూపాయాల పింఛన్ తీసుకున్న పెన్షన్‌దారులకు నాలుగు వేల రూపాయల పింఛన్ అందించటం పండుగ లాంటిదన్నారు. కార్యక్రమంలో పీడీ డిఆర్డీఏ హరిహరనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# మానసిక వ్యధలో ఉపకులపతులు !

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 30,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని ంటిలో అగ్రగామిగా నిలవవలసిన తరుణంలో ఉన్నత విద్యారంగంలో ఒక వింతైన పోకడ కనిపిస్తున్నట్లు తెలుస్తోంది.బోధన పరిశోధన రంగాలను విస్తృతం చేసి సమాజాని న అభివృద్ధి పథంలోనికి నడిపించడంలో విశ్వవిద్యాలయాల పాత్ర ఎంతో ఉంటుంది.విశ్వవిద్యాలయాల్లో జరిగే పరిశోధనలు సమావేశాలు సమాజంలో ఉన్న అన్ని అంశాలను ఫలితం చేసి ఎక్కువ సంఖ్యలో ప్రజలకు మేలు చేకూర్చే అంశాలపై అధ్యాయనాలు జరిగుతూ ఉంటాయి.గడిచిన కొన్నేళ్ళుగా ఆ పరిస్థితి కనిపించడం లేదు అనేది జగమెరిగిన సత్యం,తాజాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఉప కులపతులు,ఇతర నామినెటెడ్ పోస్టుల్లో ఉన్న అధికారులు పదవులు వదిలి పోవాలని ఆయా రాజకీయపార్టీ నాయకులు హుకుం జారీచేయడం,వేధించడం జరుగుతుంది,ఈ విధానం సరైందేనా అనే సందేహాలు మేధావుల్లో,విద్యావేత్తల్లో వ్యక్తం అవుతుంది.

**--ఉపకులపతి నియామకం ఇలా ...**

ఒక విశ్వవిద్యాలయానికి ఉపకులపతిని నియమించాలంటే రా ష్ట్ర ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ ఇస్తుంది.అందులో 10ఏళ్ళ సర్వీసు పూర్తి చేసుకున్న వారు అర్హులుగా అప్లై చేసుకోవచ్చు,వచ్చిన దరఖాస్తులను పరిశీలించడానికి ప్రభుత్వం ఒక సెర్చ్ కమిటీని నియమిస్తుంది.ఆ కమిటీ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిల్లో ముగ్గురు పేర్లను ఎంపిక చేస్తారు.ఆ తర్వాత సీఎం సూచనల మేరకు ముగ్గురిపేర్లతో ఉన్న జాబితాను వర్సిటీల చాన్సలర్,రాష్ట్ర గవర్నర్‌కు పంపుతారు.గవర్నర్ ఉపకులపతిగా ఒకపేరు నోటిఫై చేస్తూ జివో విడుదల చేస్తారు.అలా నియమితులైన వారు అప్పటినుంచి 3ఏళ్ళపాటు విధులు నిర్వహించాలని ఆదేశాలు వస్తాయి.ఈ ఎంపికకు రాజ్యాంగబద్ధత ఉంటుంది.ఉపకులపతులుగా నియమితులైన ప్రొఫెసర్లు వారికి కేటాయించే విధులను,బాధ్యతలను ప్రభుత్వం నుంచి వచ్చే నూతన ఆదేశాలను,శాసనాలను అనుసరించాల్సి ఉంటుంది. ఒక పార్టీ అధికారంలో ఉండగా నియమితులైన ఉపకులపతులు వేరే పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కూడా తన పదవిని కొనసాగిస్తారు.కానీ పదవికాలం మూడేళ్ళు పూర్తికాకున్నా విధుల నుంచి తొలగిపోండని అధికారికంగా చెప్పకపోయినా ఆయా అనుబంధ సంఘాలుగా ఉన్న ఉద్యోగ సంఘాలు,విద్యార్థి సంఘాలతో సహాయ నిరాకరణ చేయించుకుని దాడులు చేపిచ్చేలా నిర్ణయించడం,ఒత్తిడి చేసి మానసిక క్షోభకు గురిచేయడం,బెదిరించడం,భవిష్యత్తులో వివిధ రకాలుగా ఇబ్బందులక గురిచేస్తామని సంకేతాలు ఇవ్వడం వంటి విధానాలు అన్ని విశ్వవిద్యాలయాలు పాకటం భయానక వాతావరణాన్ని ఆయా విశ్వవిద్యాలయాల్లో సృష్టిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో చేసేది లేక ఎంత అభివృద్ధి చేసినా..ప్రభుత్వం ఆదేశించిన విధంగా పాలన అందించినా...రాజకీయ నిర్ణయాలతో ఉపకులపతి హోదాను కించపరిచే కార్యక్రమాలుచేయడం విద్యావ్యవస్థ విలువను తగ్గిస్తున్నట్లుగా ఉంది.

గత వైకాపా ప్రభుత్వంలో నియమితులైన ఉప కులపతులు ఆయా ప్రభుత్వాల్లో ఉన్న పెద్దలు,అధికారులు,ఆయా మంత్రిత్వ శాఖలనుంచి వచ్చే మౌలిక ఆదేశాలను పాటించాల్సిన అవసరత ఉంది.వాటిని పాటించిన వారిని టార్గెట్ చేస్తూనేడు అధికారంలోనికి వచ్చిన కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వంలో నియమితులైన ఉప కులపతులు విధులను వదిలి వెళ్ళిపోవాలని సతాయించడం జరుగుతోంది.ఇది విద్యావ్యస్థను కించపరిచేలా కనిపిస్తుంది.ఈ క్రమంల అనేక విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఉప కులపతులు వారి పదవులను త్యజించి ప్రభుత్వానికి సహకారం అందిస్తున్నారు.

**--విద్యార్థి సంఘాల పాత్ర :** విశ్వవిద్యాలయాల్లో ఉన్న విద్యార్థి సంఘాలు ఉన్నత విద్యను పొందటం,పరిశోధనలు చేయడం,ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడటం గతంలో చూసిన ఒక ప్రక్రియ.విద్యార్థులు తలచుకుంటే ప్రభుత్వాత తలరాతలు మారుతాయి అని నానుడి గతంలో ఉన్న నేడు మాత్రం ఆయా రాజకీయ పార్టీలకు అంకితం అవుతున్నట్లు అర్థమవుతుంది.గతంలో ఉన్న అన్ని విద్యార్థి సంఘాలు కుల సంఘాలు సైతం విద్య వ్యవస్థలో ఇబ్బందులను బయటపెట్టి తదనుగుణంగా అభివృద్ధి బాటలో నడిచేలా చూసేవారు కానీ నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదనేది తెలుస్తుంది.నేడు విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాలు మాత్రం విద్యా కార్యక్రమాలు కాదని ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందనేవాదని వినిపిస్తుంది.విశ్వవిద్యాలయాల్లో రాజకీయ ప్రలోభాలు ఉండకూడదని చెబుతున్న ప్రభుత్వాలు వాటిని తూచా తప్పకుండా పాటిస్తే రానున్న రోజుల్లోనైనా రాజకీయ ప్రమేయం లేని విశ్వవిద్యాలయాలుగా ఆంధ్రప్రదేశ్ లోని విశ్వవిద్యాలయాలు రూపాంతరం చెంది ఉన్నత విద్యలో దేశానికే కాకుండా ప్రపంచానికి ఆదర్శవంతమైన విశ్వవిద్యాలయాలుగా నిలుస్తాయనటంలో ఎటువంటి సందేహం లేదు.ఈ విధంగా మేధావులు,విద్యావేత్తలు,శాసనాలు చేసే ప్రజాప్రతినిధులు ఆలోచన చేయాలని పలువురు కోరుతున్నారు.

## సామాజిక బాధ్యత'

గుంటూరు విద్య,జూన్ 30,ప్రభాతవార్త : గుంటూరులోని మలబార్ షోరూమ్‌లో సరికొత్త కలెక్షన్ ను మలబార్ మేనేజ్‌మెంట్ టీం సభ్యుల సమక్షంలో ముఖ్యఅతిథిగా రేష్మధరియా సమక్షంలో ఆవిష్కంచబడిందని స్టోర్ హెడ్ నదీర్,మార్కెటింగ్ మేనేజర్ గోపికిరణ్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ మలబార్ గ్రూప్ ఆవిర్భవించినప్పటి నుంచి కార్పొరేట్ సామాజిక బాధ్యత అనేది ఒకప్రాథమిక నిబద్దత పాటిస్తుందని పేర్కొన్నారు.సంస్థ యొక్క ప్రధాన వ్యాపార కార్యకలాపాల్లో పర్యావరణ సామాజిక అండ్ పాలన సూత్రాలు సమగ్రంగా అమలు పరుస్తుంది.మలబార్ గ్రూప్ యొక్క సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆరోగ్యం,గృహనిర్మాణం,ఆకలి తీర్చడం,విద్య ,పర్యావరణ,మహిళా సాధికారత ముఖ్యఅంశాలుగా కొనసాగుతున్నాయి.ఎందరో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో అందిస్తు వారి విద్యాభివృద్ధికి మలబారు సంస్థ ఎంతో సహాయపడటం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు.ప్రకృతి ప్రసాదించిన సంక్లిష్టమైన కళాకృతి ఉద్భవించేలా తయారు చేయబడిందని తెలిపారు.

## సరికొత్త చరిత్రను తిరగరాసిన టీమిండియా

గుంటూరు కల్చరల్,జూన్ 30,ప్రభాతవార్త : పదిహేనేళ్ళ తపన,క్రీడాభిలాష,విజయం కోసం ఆరాటం కల నిజం కావాలన్న ఆవేశం కలసి టీ20 వరల్డ్ కప్ ఫైనల్స్ అందరి ఆరాటం తీర్చిందని,తిరుగులేని విజయం టీమిండియా సొంతమైందని దేశానికి గర్వకారణమని అవగాహన సంస్థ సభ్యులు హర్షం ప్రకటించారు.కార్యక్రమంలో క్రికెట్ అభిమాని,గాయకుడు వీఎస్ఎస్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ రెండు కొదమసింహాల అంతిమ పోరును ప్రపంచమే కళ్ళప్పగించి చూసిందని,అదే ప్రపంచం ముందు భారత్‌సత్తా చాటిందని టాస్ గెలవటం ఓ శుభారంభమైతే భారీ స్కోరు విజయానికి సంకేతమన్నారు.మరో క్రికెట్ వీరాభిమాని ఎల్.మురళీకృష్ణ మాట్లాడుతూ మొత్తం మీద 17ఏళ్ళ సుదీర్ఘ ఎదురుచూపులకు తెరపడిందని టన్నులకొద్దీ టాలెంట్ ఉన్నా అందకుండా ఊరిస్తున్న టీ20 టైటిల్ టీమిండియా మాదిరి చేరిందన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఈ అసాధారణ విజయం దేశానికి గర్వకారణమన్నారు.భారత జట్టు ఆడినతీరు అద్భుతమన్నారు.అద్భుత నాయకత్వానికి నిదర్శనమన్నారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు జమదగ్ని,సింగరయ్య,తదితరులు ప్రసంగించారు.

## కంటి వ్యాధులపై నిర్లక్ష్యం తగదు

గుంటూరు కల్చరల్,జూన్ 30,ప్రభాతవార్త : బయటి ప్రపంచానికి మనకూ బంధం ఏర్పరిచే పంచేంద్రియాల్లో అతిముఖ్యమైన కన్ను విషయంలో అప్రమత్తంగా ఉండాలని కంటి వ్యాధులపై నిర్లక్ష్యం తగదని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో నేత్రవైద్య నిపుణులు డాక్టర్ పద్మప్రియ మాట్లాడుతూ అన్నారు.సంస్థ కార్యాలయంలో కంటి సమస్యలు-చికిత్స అన్న అంశంపై జరిగిన ఆరోగ్యసభకు అవగాహన సంస్థ కార్యాదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు.సభలో శంకర్ కంటి హాస్పటల్ కు చెందిన సీనియర్ నేత్రవైద్యు రాలు డాక్టర్ పద్మప్రియ మాట్లాడుతూ 40ఏండ్లు పైబడినవారు కంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏవైన సమస్యలుంటే కంటి వైద్యుని సంప్రదించాలన్నారు.శుక్లాలు,నీటికాసులు,కంటికలక,రెటీనల్ డిజార్డర్స్,ఐలిడ్ ప్రాబ్లమ్స్ లాంటి కంటి వ్యాధులు ఈమధ్య చాలా ఎక్కువగా వస్తున్నాయన్నారు.రక్తపోటు,మధుమేహ వ్యాధులు కంటి నరాన్ని డ్యామేజీ చేస్తాయన్నారు.సభలో డాక్టర్ పద్మప్రియను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.




## వసుంధరవృత్త తారావళి వ్యాఖ్యాన గ్రంథావిష్కరణ

గుంటూరు కల్చరల్,జూన్ 30,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజస్వామి కళావేదికపై అజోవిభో కందాళం ఫౌండేషన్,సంస్కృతి సంస్థ సంయుక్తాధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మీ రచించిన వసుంధరవృత్త తారావళి పద్యకృతి వ్యాఖ్యాన గ్రంథము,అచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ రచించిన అంతరిక్ష వృత్త తారావళి పద్య కృతి గ్రంథావిష్కరణ సభ ఆదివారం జరిగింది. సభకు అధ్యక్షత వహించిన తెలుగు విశ్వవిద్యాలయం పూర్వకులపతి ఆచార్య అనుమాండ్ల భూమయ్య అంతరిక్ష వృత్తతారావళి పద్యకృతిని,సంస్కృతి సంస్థ నిర్వాహకులు సత్రాజు బాలచందర్ వసుంధరావృత్త తారావళి వ్యాఖ్యాన గ్రంధాన్ని ఆవిష్కరించి,అంతరిక్ష వృత్త తారావళి పద్యకృతిని అంకింతంగా సీ వ్వకరించారు.సభలో సాహితీవేత్తలు డాక్టర్ అద్దంకి శ్రీనివాస్,ఆచార్య బేతవోలు రామబ్రహ్మం డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మీ,నాటక రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు,ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ,రంగస్థల సినీనటుడు రచయిత వైఎస్ కృష్ణేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## శిల-శిల్పం-నువ్వే పుస్తక ఆవిష్కరణ

గుంటూరు కల్చరల్,జూన్ 30,ప్రభాతవార్త : స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై గుళ్ళపల్లి సుబ్బారావు సేవాసంస్థ 15వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం పెద్ది సాంబశివరావు రచించిన శిల-శిల్పం నువ్వే,వైద్య నిఘంటువు పుస్తకావిష్కణ సభ జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభకు డాక్టర్ యర్రా నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అర్ధలపూడి సృజన్‌కుమార్ శిల-శిల్పం నువ్వే,వైద్య నిఘంటువు పుస్తకాలను ఆవిష్కరించారు.అతిథులుగా పూర్వ ఆచార్యులు గోవా యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీహరి మురుగుడు,మొవ్వ మృత్యుంజయరావు,డాక్టర్ చిట్టినేని శివకోటేశ్వరరావు,ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,గుళ్ళపల్లి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.సభానంతరం నాట్యాచార్య డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.






## బియ్యం బకాసురుల అందరి బండారం త్వరలో బట్టబయలు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్30,ప్రభాతవార్త: రాష్ట్రంలో పేదల బియ్యం నొక్కేసి, అడ్డదారులలో వందలు, వేలకోట్లకు పడగలెత్తిన వైకాపా బియ్యం బకాసురుల అందరి బండారం త్వరలో బట్టబయలు కావడం ఖాయమని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదలు, బీదల ఆకలితీర్చే రేషన్



బియ్యాన్ని ప్రక్కదారి పట్టించి మార్కెట్లో అమ్ముకున్న దొంగలు ఏ స్థాయిలో ఉన్నవారైనా ప్రజాప్రభుత్వంలో వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. కొద్ది రోజులుగా పౌరసరఫరాల శాఖకు సంబందించి వెలుగు చూస్తున్న విస్తుబోయే వాస్తవాల నేపద్యంలో గడిచిన ఐదేళ్లలో ప్రతి నియోజకవర్గంలో చోటు చేసుకున్న రేషన్ బియ్యం అక్రమాలన్నీ తవ్వితీయాల్సిన అవసరం ఉందన్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఏఏ దేశాలకు ఎంతెంత దొంగతనంగా ఎగుమతులు చేశారు, ఆ బియ్యం ఏఏ ప్రాంతాలనుంచి అక్కడికి ఏలా చేర్చారో మొత్తం వెలికితీస్తే సగం మంది వైకాపా నేతలు ఊచలు లెక్కపెట్టడం ఖాయమన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గానికి సంబందించి మాజీ మంత్రి విడదల రజినిపై కూడా ఇదే విషయంపై తీవ్ర ఆరోపణలు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గుర్తుచేశారు. పేదల బియ్యాన్ని దారి మళ్లించి, మిల్లుల ద్వారా వేలకోట్లు వెనకేసుకున్న పెత్తందార్లు, వారికి వెన్నుదన్నుగా నిలిచి వారిని చట్టంముందు నిలబెట్టాల్సి ఉందన్నారు. జూన్ 4నుంచి ఆ దొంగల పాలనకు, సంక్షేమ యుగానికి మద్య తేడాను ప్రజలంతా గమనిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. చెప్పిన మాట ప్రకారం తొలి ఐదు సంతకాలలోనే ఫించన్ల పెంపునకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుని పేదలంతా గుండెల్లో పెట్టుకుంటున్నారని తెలిపారు. నాడూ నేడూ కూడా ఫించన్ల పెంపుతో అవ్వాతాతల కళ్లల్లో నిజమైన ఆనందం, వెలుగులు నింపారని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఆర్ధిక కష్టాల్లో ఉండి,ప్రతినెలా వందల కోట్లు బారం పడుతున్నా ఇచ్చిన మాట ప్రకారం ఫించన్‌ను రూ4వేలకు పెంచిన నిజమైన ఛాంపియన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని ప్రత్తిపాటి కొనియాడారు.

## కౌన్సిల్ సమావేశంలో కొత్త ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి అభినందనలు తెలిపిన అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు

చిలకలూరిపేట,జూన్30,ప్రభాతవార్త: మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌లో శనివారం జరిగిన కౌన్సిల్ సాదారణ సమావేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీకి చెందిన కౌన్సిలర్లు నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, చిలకలూరిపేట శాసనసభ్యుడిగా రికార్డుస్థాయి మెజారిటీ సాధించిన ప్రత్తిపాటి పుల్లారావుకు అభినందనలు తెలియచేశారు. తొలుతగా కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అభినందనలు తెలియచేసి, కౌన్సిలర్లను కూడా అభినందనలు తెలియచేయమని కోరారు. కాగా అధికార వైసిపికి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరారవు మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి,






ముఖ్యమంత్రికి, శాసనసభ్యుడిగా గెలిచిన ప్రత్తిపాటికి అభినందనలు తెలియచేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ పక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, బేరింగ్ మౌలాలి, చెవిటిగంటి పార్వతి, కూనల లక్ష్మీ ప్రమీల,పాములపాటి శివకుమారి, కొత్తకుమారిలు మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి అభినందనలు తెలియచేస్తూ నూతన ప్రభుత్వ హయంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు దూసుకువెళ్లాలని, అదేస్థాయిలో చిలకలూరిపేట మున్సిపాలిటీ కూడా అభివృద్ధిలో ముందుండే విధంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి కృషిచేయాలని వారు



కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరావు మాట్లాడుతూ గణపవరంలోని వాటర్ ట్యాంక్ ఫిల్టర్ బెడ్లు నిర్మాణానికి రూ16లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, కానీ ఆ కాంట్రాక్టర్‌కు ఇంతవరకు ఎందుకు బిల్లులు చెల్లించలేదని ప్రశ్నించారు. మున్సిపల్ కమీషనర్, డిఈ సమాధానం చెప్తూ మున్సిపాలిటీలో గణపవరం కలిసే సమయంలో ఈ ఫిల్టర్ బెడ్ నిర్మాణం జరిగిందని, దానివలన ఆ బిల్లులు నిలిచిపోయాయని, ఇదే విషయంపై సిడియంఏ అధికారులను ఇప్పటికే కలసి బిల్లుల చెల్లింపుపై అడగటం జరిగిందని అన్నారు. అక్కడనుంచి అనుమతి వచ్చిన వెంటనే ఆ బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. టిడిపి పక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడ్కో గృహల వద్ద ఇప్పటికే ఆరుగురు హత్యకు గురయ్యారని, ఇప్పటికైనా ఆ గృహల వద్ద పోలీస్ అవుట్‌పోస్ట్‌ను తక్షణమే ఏర్పాటుచేస్తే వారికి రక్షణగా ఉంటుందని కోరారు. దీనికి సంబందించి పట్టణ సిఐకు, జిల్లా ఎస్‌పిలకు పోలీస్ పోస్ట్ ఏర్పాటు గురించి కోరటం జరిగిందని కమీషనర్ వివరించారు. ఇదే విషయంపై శాసనసభ్యులు ప్రత్తిపాటి కూడా పోలీస్ పోస్ట్ వెంటనే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు కమీషనర్ వివరించారు. మున్సిపల్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగినిగా పనిచేసిన గంగా భవాని అను ఆమె లక్షల రూపాయిలు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిందని, ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని, ఆమె వద్దనుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని టిడిపి కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి సమావేశంలో ప్రశ్నించారు. దీనికి కమీషనర్ సమాధానం చెప్తూ ఈ సంఘటనపై ఇప్పటికే విజిలెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేయడం జరిగిందని, మున్సిపల్ ఉన్నతాధికారులు దృష్టిలో కూడా ఈ విషయం ఉన్నదని, ఈ విషయంపై వారు ఉత్తర్వులు ఇచ్చిన వెంటనే వారిపై చర్యలు తీసకోవడం, వారి వద్దనుంచి పోయిన సొమ్మును తిరిగి రాబట్టడం జరుగుతుందని వివరించారు. టిడిపి కౌన్సిలర్ పాములపాటి శివకుమారి మాట్లాడుతూ విశ్వనాథ్ సెంటర్ వద్ద ఒక బార్ ముందు వైసిపి నాయకులు అక్రమంగా మున్సిపల్ స్థలంలో 30 అడుగుల పొడవునా షెడ్ నిర్మించి ఆ ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం మైనారిటి సోదరులకు ఇబ్బంది కలిగే విధంగా దానిని నిర్మించారని, వెంటనే దానిని తొలగించవలసినదిగా ఆమె కోరారు. వారికి నోటీసులు ఇచ్చి దానిని తొలగించి వేస్తామని కమీషనర్ తెలిపారు. టిడిపి కె లక్ష్మీ ప్రమీల, కొత్త కుమారిలు మాట్లాడుతూ తమ వార్డుల పరిధిలో చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కారం కావడంలేదని ఇప్పటికైనా ఆ సమస్యలను పరిష్కరించాలని సమావేశంలో కోరారు. అదేవిధంగా వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులు రాకుండా మురుగుకాలువలలో పూడికలు, మురుగుకాలువలలో దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలిన టిడిపి కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు కౌన్సిల్ సమావేశంలో కోరారు. తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. అజెండాలోని 54 అంశాలను ఆమోదించారు.

## వేద పాఠశాలలో బ్లూకలర్ దినోత్సవ వేడుకలు

చిలకలూరిపేట,జూన్30,ప్రభాతవార్త: పట్టణంలోని వేద పాఠశాలలో శనివారం బ్లూకలర్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా పాఠశాలకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన విన్యాసాలు, ముద్దుముద్దు మాటలతో వారు చెప్పిన మాటలు అందరిని ఆలరించాయి. విద్యార్ధిని, విద్యార్ధులందరూ బ్లూకలర్ దుస్తులు ధరించి ఆకర్షనీయంగా కనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ శ్రీ గిరి పెర్సీస్వరూప విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నీలం అనేది విశాలమై



దృక్పదానికి పునాది అని, సహృదయతకు, దయకు, స్నేహానికి, ఐకమత్యానికి చిహ్నం అని వారికి తెలియచేశారు. పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి చిన్నారులనుద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుండే స్నేహభావం అనేది జీవితంలో మంచి పునాదిని కలిగిస్తుందని, మంచి స్నేహం అనేది తన స్నేహితునికి కష్టసుఖాలలో వారికి అండగా ఉంటుందన్నారు. అవసరమైతే ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధపడతారని వివరించారు. ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులలో సృజనాత్మక శక్తిని పెంపొందించుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తైయిషా, పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసెఫ్, ఇన్‌చార్జి టీనా, కో ఆర్డినేటర్ జోసెఫ్, వ్యాయామోపాధ్యాయులు మనోహర్, ఉపాధ్యాయబృందం, విద్యార్ధిని, విద్యార్దులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికైన విద్యార్థినికి సన్మానం



వినుకొండ,జూన్30,ప్రభాతవార్త: డాక్టర్ పారా లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ నందు శిక్షణ తీసుకుంటున్న సువర్చల అనంతపురంలోని అగ్రికల్చర్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వినుకొండలోని శిక్షణ కేంద్రం నందు అధ్యాపక బృందం సువర్చలను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. తన విజయంలో ఛైర్మన్ డాక్టర్ లక్ష్మయ్య ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. ఐఏఎస్ సాధించడం తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, అకాడమిక్ డైరెక్టర్ ఫంకస్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.7 వేలు పెన్షన్ పంపిణీ

నరసరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త : ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.7 వేలను పెన్షన్‌దారులకు ఇంటి వద్దనే సోమవారం అందజేస్తున్నారని



పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఆదివారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వానికి ఎంత ఆర్థిక భారమైనా ఇచ్చిన మాట కోసం రూ.7 వేలను ముఖ్యమంత్రి అందిస్తున్నారని తెలిపారు. స్వయంగా సిఎం చంద్రబాబునాయుడు లబ్దిదారులకు ఇళ్ళకు వెళ్ళి స్వయంగా పెన్షన్‌ను అందించడం దేశచరిత్రలోనే మొదటిసారి అన్నారు. పెనుమాక గ్రామంలో స్వయంగా సిఎం చంద్రబాబునాయుడు, మంత్రులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. 2019లో అప్పటి వైకాపా ప్రభుత్వం రూ.3 వేల పెన్షన్‌ను ఐదు సంవత్సరాల పాటు పెంచి ఇచ్చారన్నారు. అయితే ఆ విధంగా కాకుండా ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేలు పెన్షన్‌ను సిఎం చంద్రబాబు మొదటి నెలలోనే పెంచి ఇవ్వడం ఒక రికార్డు అని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబుకు రెడ్‌క్రాస్ సత్కారం

నరసరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త : పట్టణంలోని ఐఎంఏ భవనంలో ఆదివారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు సత్కారం నిర్వహించారు. కార్యక్రమానికి రెడ్‌క్రాస్ అధ్యక్షులు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సీనియర్ వైద్యులు డాక్టర్



మ్రి పెద్దయ్యకు సత్కారం చేశారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ కట్టా రమేష్, డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ వివేకానందరెడ్డి, డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గం నుండి వైద్యరంగంలో విశేష సేవలందించి ఎమ్మెల్యేలుగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రస్తుతం డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు నిలవడం వైద్యులకు గర్వకారణం అన్నారు. వైద్య వృత్తిలో సేవలందించిన వారికి నరసరావుపేట ప్రజలు ఎమ్మెల్యేలుగా అవకాశం ఇవ్వడం అందరికీ గర్వకారణం అన్నారు. పల్నాడు జిల్లా ఐఎంఏ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ ఐఎంఏ సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపికలు

నరసరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ పూల్‌లో జిల్లా స్థాయి ఎంపికలు జరిగాయి. 9వ సబ్ జూనియర్, జూనియర్ ఇంటర్, డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ కోసం ఈ ఎంపికలను నిర్వహించారు.



జూలై 13,14 తేదీలలో కర్నూలులో పోటీలు జరుగుతాయన్నారు. ఆదివారం జరిగిన ఈవెంట్‌లో 30 మంది స్విమ్మర్స్ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ ఈవెంట్‌లో 19 మంది స్విమ్మర్లు ఎంపిక కావడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లా నుండి కర్నూలు పోటీలలో 19 మంది పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి, టి.అమర్నాథ్, రాఘవ, శ్రీనివాసరాజు హాజరై విజేతలైన విద్యార్థులను అభినందించారు.

## ఐజిని త్రిపాఠిని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త : గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠిని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐజి త్రిపాఠిని ఎమ్మెల్యే అరవింద్‌బాబు ఘనంగా సత్కరించారు. అదే విధంగా కొద్దిసేపు ఆయనతో పల్నాడు జిల్లాలోని శాంతిభద్రతల అంశాల గురించి మాట్లాడారు. జిల్లాలో ప్రజలకు స్వేచ్ఛగా జీవించే



హక్కును కల్పించాలన్నారు. గతంలో సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టేవారన్నారు. అదే విధంగా హక్కుల కోసం మాట్లాడితే దాడులు చేసేవారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లాతో పాటు తమ నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ ఒక్కరిని ఉపేక్షించవద్దన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం తమకు ప్రథమ కర్తవ్యమని ఈ సందర్భంగా తెలిపారు. చట్టాన్ని రక్షించుకునేందుకు, ప్రజల హక్కులను కాపాడేందుకు పోలీస్‌శాఖకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఐజి త్రిపాఠికి తెలియజేశారు.

## నూతన హాస్పటల్ ప్రారంభం



నరసరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త : పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జయంతి హాస్పటల్‌ను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రారంభించారు. పట్టణంలోని కోట సెంటర్‌లో ఏర్పాటు చేసిన హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని డాక్టర్ కందుల రామ్, డాక్టర్ కందుల లక్ష్మిని అభినందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు సూచించారు. డాక్టర్ కందుల రామ్, డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ హాస్పటల్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలుకు, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ మ ్రి పెద్దయ్య, ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డిఈడి కోర్సు ప్రవేశాలకు కౌన్సిలింగ్

నరసరావుపేట టౌన్, జూన్ 30 ప్రభాతవార్త : డిప్లమో ఇన్ ఎడ్యుకేషన్ కోర్సు ప్రవేశాలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు మేదరమెట్ల అంజమ్మ - మస్తాన్‌రావు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎం.ఆర్.శేషగిరిరావు ఆదివారం తెలిపారు. కోర్సు ప్రవేశాలకు జరుగుతున్న రెండవ విడత కౌన్సిలింగ్‌ను జూన్ 30 నుంచి జూలై 4 వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చన్నారు. మొదటి విడతలో సీటు రాని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. వీరికి జూలై 5 నుండి 7వతేదీ వరకు సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. జూలై 9 నుండి 13 వరకు ప్రవేశాలు జరుగుతాయని డైరెక్టర్ ఎం.ఆర్.శేషగిరిరావు ఈ సందర్భంగా తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల బ్రోచర్ ఆవిష్కరణ



రొంపిచర్ల, జూన్ 30 ప్రభాతవార్త : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు సంబంధించిన బ్రోచర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మండల విస్తరణాధికారి కె.వి.శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్లు పంపిణీ చేసే నిమిత్తం గ్రామాలలో లబ్దిదారుల కొరకు ప్రభుత్వం బ్రోచర్లను పంపిణీ చేసిందన్నారు. నరసరావుపేట మండలానికి సంబంధించి మొత్తం 12674 బ్రోచర్స్‌ను డిఆర్‌డిఏ ద్వారా మండల పరిషత్ కార్యాలయంలో తీసుకోవడం జరిగిందన్నారు. పంచాయితీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు పంపిణీ చేశామన్నారు. 1వతేదీ ఉదయం 6 గంటలకు అందరూ లాగిన్ అయ్యి పింఛన్ పంపిణీ చేసి లబ్దిదారులకు నగదు బ్రోచర్, పింఛన్ రశీదు అందించాలన్నారు. ఇంటి వద్దనే లబ్దిదారులు పింఛన్ తీసుకునే విధంగా సిబ్బంది సహకరించాలని విస్తరణాధికారి కె.వి.శివప్రసాద్ తెలియజేశారు.

## అనుమానం నేపథ్యంలో భార్యను హత్యచేసిన భర్త అరెస్ట్

చిలకలూరిపేట,జూన్30,ప్రభాతవార్త: ఇటీవల హత్యకు గురైన మేడా సాయిభవాని(20) కేసులో ముద్దాయి అయిన ఆమె భర్త కనపర్తి సురేష్ ఎలియాస్ నానిని



ఎడిషనల్ ఎస్‌పి లక్ష్మీపతి ఆధ్వర్యంలో రూరల్ సిఐ శ్రీనివాసరెడ్డి, రూరల్ ఎస్ఐ జి రవికృష్ణ, వి బాలకృష్ణ మరియు వారి బృందం ఆదివారం మండలంలోని మద్దిరాల జంక్షన్ వద్ద అరెస్ట్ చేయడం జరిగిందని సిఐ వివరించారు. పట్టణంలోని రజక కాలనీకి మేడా సాయిభవానికి ఐదు సంవత్సరాల క్రితం పృధ్వి అనే వ్యక్తితో వివాహం అయింది. వారిరువురి మద్య మనస్పర్ధల కారణంగా సంవత్సరం క్రితం విడిపోయి వేరుగా ఉంటున్నారు. కాగా పట్టణానికి చెందిన కనపర్తి సురేష్ ఎలియాస్ నాని అనే అతనిని వివాహం చేసుకుంది. కాగా నెలరోజుల నుంచి సాయిభవాని తన మొదటి భర్త అయిన పృధ్వితో మాట్లాడుతున్నట్లు అనుమానించిన సురేష్ ఈనెల25వతేదిన తన భార్య సాయిభవానిని మనం మాట్లాడుకుందాం రమ్మని మోటార్ సైకిల్‌పై ఎక్కించుకొని పోతవరం గ్రామ ప్రాంతాలలో చెరువు వద్దకు తీసుకొని వెళ్లి మాట్లాడుతూ. మాటామాట పెరిగి సాయిభవానిని గొంతునులుపగా ఆమె అక్కడికక్కడే మరణించింది. కాగా మృతురాలు సోదరి మేడా స్వాతి పిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని రూరల్ పోలీసులు దర్యాప్తు చేశారు.

## బత్తినేని వంశస్థుల స్థలాలను కబ్జాచేసిన మాజీమంత్రి రజనీ కుటుంబసభ్యులు తిరిగి ఇవ్వకపోతే సజీవ దహనం చేసుకుంటా : మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బత్తినేని

చిలకలూరిపేట,జూన్30,ప్రభాతవార్త: మాజీమంత్రి విడదల రజిని కుటుంబసభ్యులైన వారి మామ విడదల లక్ష్మీనారాయణ, పురుషోత్తమపట్నంలో గ్రౌండ్ నిర్మాణం కోసమని బత్తినేని వంశస్థులను రౌడీలతో బెదిరించి వైసిపి హయంలో వారికి సంబందించిన 50 సెంట్ల స్థలాన్ని అక్రమంగా



ఆక్రమించుకొని రిజిష్టర్ చేయించుకున్నారని, వాటిని తీసుకొని బత్తినేని వంశస్థులను రోడ్డున పడవేశారని, వాటిని తిరిగి ఇవ్వకపోతే ఆ స్థలంలోనే తనతోపాటు బత్తినేని వంశీకులం అందరం పెట్రోలు పోసుకొని సజీవ దహనం చేసుకుంటామని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు ఆదివారం ఆ స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు కూడా తెలియచేయనున్నట్లు వివరించారు. శ్రీనివాసరావుతో పాటు బత్తినేని కుటుంబసభ్యులు బత్తినేని బ్రహ్మానంద లక్ష్మీపతిరావు, అతని భార్య బత్తినేని మహలక్ష్మీ తదితరులు పాల్గొని ఈ విషయంపై తామంతా కట్టుబడి ఉన్నామని, తమకు న్యాయం జరగకపోతే విడదల లక్ష్మీనారాయణ ఆక్రమించుకున్న మా స్థలాలలోనే అందరం మూకుమ్మడిగా సజీవ దహనం చేసుకుంటామని తెలియచేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు తగు చర్యలు తీసుకుంటారని తాము భావిస్తున్నామని వారు వివరించారు.

## 'పెరిగిన పింఛన్‌తో అవ్వా,తాతల కళ్లల్లో వెలుగులు '

చిలకలూరిపేట,జూన్30,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఆధికారంలోకి రాగానే ఫించన్ పెంచడంతో పాటు ఇంటివద్దనే పంపిణీ చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీమేరకు నేడు ఇంటివద్దనే పంపిణీ చేయడం ప్రభుత్వ చిత్తశుద్దికి నిదర్శనమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తాను అధికారం చేపట్టిన వెంటనే ఫించన్ మొత్తాన్ని రూ3వేల నుండి రూ 4వేలకు పెంచుతానని చెప్పినట్లుగానే చంద్రబాబు తాను ముఖ్యమంత్రిగా భాద్యతలు స్వీకరించిన వెంటనే ఆ హామీని నెరవేర్చేందుకు పూనుకున్నారని బాలాజీ తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని అవ్వాతాతల కళ్లల్లో వెలుగు నింపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.

## షేక్ ముక్తుంసాకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఘననివాళి

చిలకలూరిపేట,జూన్30,ప్రభాతవార్త:పోతవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు షేక్ ముక్తుంసా శనివారం సాయంత్రం మృతిచెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ ఆదివారం పోతవరం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ముక్తుంసా భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు వైసిపి నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, పెడవలి చినబాబు, సైదా, షేక్ సుభాని,హిదయతుల్లా, జమీర్, ఆరా సుభాని, బషీర్, లియాఖత్, నాగూర్ జానీలు పాల్గొని నివాళులు అర్పించారు.

## 'మన్‌కీబాత్'ను వీక్షించిన బిజెపి నాయకులు



చిలకలూరిపేట,జూన్30,ప్రభాతవార్త: ప్రధాన మంత్రి మోడీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఆదివారం బిజెపి నాయకులు టివి ద్వారా వీక్షించారు. వీరిలో బిజెపి రాష్ట్ర కమిటి సభ్యులు పరాంకుశం శ్రీనివాసరావు, నియోజకవర్గ కన్వీనర్ తాడిపర్తి జయరామిరెడ్డి, బిజెపి నాయకులు పి మహేష్, ఫణీ, వంకాయలపాటి వంశీ, వెల్లంపల్లి రాము, సామా శ్రీనివాసరావు, ఉప్పాల భాస్కరరావు, మల్లెల శివనాగేశ్వరరావు, కస్తూరి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## నిజాయితీతో పని చేస్తే ప్రజల్లో గౌరవం, గుర్తింపు: మాజీ ఎమ్మెల్యే 'మక్కెన'

వినుకొండ,జూన్30,ప్రభాతవార్త: అంకితభావంతో పని చేసే అధికారులకు ప్రజల్లో ఎనలేని గౌరవం, గుర్తింపు ఉంటుందని తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు. తహశీల్ధార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్ధార్‌గా విధులు నిర్వహిస్తున్న అబ్బూరి వెంకటేశ్వర్లు పదవి



విరమణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మకె ్కన మల్లికార్జునరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్బూరి వెంకటేశ్వర్లు డిప్యూటి తహశీల్ధార్‌గా ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. నిజాయితీగా పని చేసే అధికారులను ప్రజలు ఎప్పటికీ మరువరన్నారు. అబ్బూరి దంపతులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్ధార్ బ్రహ్మయ్య, తహశీల్ధార్ దానియేలు, లాయర్లు రామకోటేశ్వరరావు, సైదారావు, రెవిన్యూ, పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి: బిజెపి నేతలు



వినుకొండ,జూన్30,ప్రభాతవార్త: ప్రధానమం త్రి నరేంద్రమోడీ నాయకత ్వంలో భారతదేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ బిజేపీ నాయకులు ఇంచార్జి యార్లగడ్డ లెనిన్ అన్నారు. ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా మన రాష్ట్రంలోని అరకు కాఫీ, కేరళలోని గొడుగులు, కాశ్మీర్‌లోని కూరగాయలు లండన్‌కు పంపించడం గురించి దేశంలో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేశారన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు, జిల్లా కార్యదర్శి సుజాత, పట్టణ ఉపాధ్యక్షులు సుధా గణేష్‌బాబు, గర్రె రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగూరి వెంకటేశ్వర్లు వర్ధంతి

సత్తెనపల్లి, జూన్ 30 ప్రభాతవార్త : వెలుగూరి వెంకటేశ్వర్లు 52వ వర్ధంతిని ఆదివారం స్థానికంగా నిర్వహించారు. జెమిలి రాధాకృష్ణమూర్తి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. నాయకులు మధుసూదనరావు, మద్ది వెంకటేశ్వరరావు, చౌట శ్రీనివాసరావు, కొత్త రామకృష్ణలు వెలుగూరి వెంకటేశ్వర్లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టి.హరిబాబు - రాజ్యలక్ష్మి మనుమరాలు జర్నా ఆర్థిక సహాయంతో గ్రైండర్లను ముగ్గురు నిరుపేదలకు అందజేశారు. ఈ కార్యక్రమాలకు దాతలుగా వెలుగూరి శరత్‌బాబు కుమారుడు వెంకట్, కుంచనపల్లి శ్రీనివాసరావుకు



రెండవ గ్రైండర్ అందించారు. మూడవ గ్రైండర్‌ను మాధినేని మల్లికార్జునరావు ఆర్థిక సహాయంతో నేలటూరి విజయరాణి కి అందించారు. 50 మంది నిరుపేదలకు భోజన ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.నాగరమేష్, కొత్తూరి విశ్వేశ్వరరావు, బి.సుబ్రహ్మణ్యం, అచ్యుత శివప్రసాద్, లక్ష్మయ్య, దేవరశెట్టి రవికుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో వరుసగా బైక్ చోరీలు

సత్తెనపల్లి, జూన్ 30 ప్రభాతవార్త : సత్తెనపల్లిలో వరుసగా బైక్ చోరీలు జరుగుతున్నాయి. తాళం వేసిన ద్విచక్ర వాహనాలను సైతం దొంగిలిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ వైద్యశాలలో ఇప్పటివరకు 30 బైకులు అపహరణ జరిగింది. ఆసుపత్రి ఆవరణలో సి.సి.కెమేరాలు సైతం పని చేయడం లేదు. పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతుంది. ప్రభుత్వ వైద్యశాలలో పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. ప్రమాదాల కేసులు, ఘర్షణ కేసులకు సంబంధించి సమాచారం ఇచ్చేందుకు ఎక్కువ సమయం పడుతుందని వైద్యశాల వర్గాలు చెప్పున్నాయి. కనుక పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేస్తే చోరీలను అరికట్టవచ్చని బాధితులు చెప్పున్నారు.

## పార్టీ నాయకులకు పాలాభిషేకం



సత్తెనపల్లి, జూన్ 30 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణల ఫోటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీకి ఆదివారం పాలాభిషేకం కార్యక్రమం జరిగింది. పట్టణంలోని 22వ వార్డులో ఉన్న సామాజిక పెన్షన్ లబ్దిదారులందరూ ఒక చోటకు చేరి కుంచనపల్లి శ్రీనివాసరావు నివాసం వద్ద నాయకుల ఫోటోలతో ఉన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. పెద్ద మనస్సుతో పింఛన్‌ను పెంచి ఇస్తున్నందుకు వారికి ఈ సందర్భంగా పెన్షన్‌దారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులతో పాటు దివ్వెల శ్రీనివాసరావు, మద్ది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం ఉత్తీర్ణత సాధించిన 75 తాళ్ళూరు జెడ్పీహైస్కూల్



పెదకూరపాడు, జూన్ 30 ప్రభాతవార్త : ఉత్తమ ఫలితాలే ధ్యేయంగా పని చేస్తున్న పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు అని 75 తాళ్ళూరు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. తమ పాఠశాలలో 108 మంది 10వ తరగతి విద్యార్థులు గత సంవత్సరంలో పరీక్షలు రాసి అధిక మొత్తంలో పాస్ అయ్యారని 500కు పై మార్కులు వచ్చిన వారే అధికంగా ఉన్నారని, పాస్ సాధించిన ఏకైన పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75 తాళ్ళూరు గ్రామం అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆకర్షణ ఏమైనా తరగతి గదులు జెడ్పీ పాఠశాలలో ఉన్నాయన్నారు. డిజిటల్ విద్యాబోధన ద్వారా ఐఎఫ్పి టేబుల్ ఏర్పాటు చేశామని పాఠశాలలో ఎన్‌సిసి శిక్షణ ఉందని తెలిపారు. ఆహ్లాదకరమైన ఆట స్థలం, రుచికరమైన మధ్యాహ్న భోజనం, మినరల్ వాటర్ సదుపాయం, ఉచిత యూనిఫాం, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కూలీ మృతి

రాజుపాలెం, జూన్ 30 ప్రభాతవార్త : విద్యుత్ షాక్‌తో తాపీ కూలీ ఒకరు మృతిచెందారు. ఈ సంఘటన లక్ష్మీపురం తండాలో బుధవారం జరిగింది. ఇనిమెట్ల గ్రామానికి చెందిన సూరె ముక్కంటి (42) భవన నిర్మాణ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తండాలో నిర్మాణంలో ఉన్న భవనానికి పరంజీ ఏర్పాటు చేసే క్రమంలో ఇనుప పైపును తరలిస్తుండగా విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో ముక్కంటి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండండి



పెదకూరపాడు, జూన్ 30 ప్రభాతవార్త : వాతావరణ మార్పు వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని 75 తాళ్ళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది డాక్టర్ ఆదిత్య తెలిపారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు. కలుషిత నీరు తాగడం వల్ల చిన్నారులకు డయేరియా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశముందని డాక్టర్ ఆదిత్య అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపడుతున్నామని, మురుగునీరు నిల్వ లేకుండా దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు.

## నారాయణమ్మకు అభినందన



రాజుపాలెం, జూన్ 30 ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేటర్ నారె నారాయణమ్మను పలువురు సత్కరించారు. ఆమె పదవీవిరమణ చేసిన సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఆమెకు సత్కారం చేశారు. ఎంపిడిఓ ఎస్.రామకృష్ణప్రసాద్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఎంఈవో మల్లికార్జున, మండల విస్తరణాధికారి పగడాల ముక్కంటి, జానీబాషా, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పద్మశాలీయ సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా చెన్నంశెట్టి

పెదకూరపాడు, జూన్ 30 ప్రభాతవార్త : పెదకూరపాడు నియోజకవర్గ పద్మశాలి సంఘ అధ్యక్షుడిగా పెదకూరపాడు గ్రామానికి చెందిన చెన్నంశెట్టి బాజీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు కాకుమాను రమేష్, ప్రధాన కార్యదర్శి చిల్లాపల్లి సత్యం చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు



మాట్లాడుతూ ఒక సామాన్య చేనేత కుటుంబంలో జన్మించి పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్న చందాన బాల్యం నుండే సమాజం పట్ల పరిసరాల పట్ల అవగాహన కలిగి తనదైన శైలిలో ప్రతి ఒక్కరికి తన సహాయ సహకారాలు అందిస్తూ ఆత్మీయతకు అందరికి తలలో నాలుకలా మెలుగుతూ సంఘ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి మన్ననలు పొంది అంచెలంచెలుగా ఎదిగి పద్మశాలి సంఘ నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు. బాజీ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చేనేత రంగంలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా బాజీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోలి ఎలిశంద, అనుముల వెంకటరావు, నక్క మల్లికార్జునరావు, బండారు వెంకటేశ్వర్లు, అనుముల సామ్రాజ్యం, కాటూకూత్రి శ్రీనివాసరావు, పనిదెపు బ్రహ్మం, నందం సాయి, జిల్లా శ్రీనివాసరావు, నంద్యాల వేణు, చిల్లాపల్లి పావయ్య, అనుముల ప్రసాద్, సందెపు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యనారాయణ మూర్తి స్వామికి విశేష పూజలు



పెదకూరపాడు, జూన్ 30 ప్రభాతవార్త : పంచారామ క్షేత్రాలలో ప్రసిద్ధిగాంచిన అమరావతిలోని శ్రీ బాల చాముండికా సమేత శ్రీ అమరలింగేశ్వరస్వామి దేవస్థానంలోని ధ్వజస్థంభం వద్ద గల శ్రీ సూర్యనారాయణమూర్తి స్వామివారికి ఆదివారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలను దేవస్థాన సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి, అర్చక స్వామి సప్తగిరి ప్రసాద్ శర్మలు పర్యవేక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

పెదకూరపాడు,జూన్ 30 ప్రభాతవార్త : అమరావతి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని సి.ఐ. ఏవి బ్రహ్మం ఆదివారం తెలియజేశారు. ఉదయం



10 గంటల నుండి తాను స్టేషన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అమరావతి మండల ప్రజలు వారి సమస్యలను తెలియజేయడంతో పాటు ఫిర్యాదు రూపంలో అందించవచ్చన్నారు. కావున ఎవరైనా వారికి ఉన్న క్రిమినల్, కుటుంబ సంబంధమైన ఫిర్యాదులు ఉన్నట్లయితే తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరై సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు.

## 'మన్‌కీబాత్' కార్యక్రమం ద్వారా మెరుగైన సమాచారం

తెనాలి, జూన్ 30, ప్రభాతవార్త : దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఆదివారం నిర్వహించిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని గ్రామాల్లోసైతం రైతాంగం ఆసక్తిగా వీక్షించారని



ఇందుకు ప్రధాన కారణం రైతు ప్రయోజనాలకు కేంద్ర ప్రభుత్వం పలు అవకాశాలు కల్పించడమేనని గుంటూరు జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని నందివెలుగు గ్రామంలో పలు చోట్ల టీవిల ద్వారా గ్రామీణ రైతాంగం మనకీబాత్ కార్యక్రమాన్ని వీక్షించేలా మండలంలోని కిసాన్‌మోర్చ నాయకులు తగు ఏర్పాట్లు చేయడంతో రైతులు కార్యక్రమాన్ని ఆసాంతం వీక్షించారని కోటేశ్వరరావు తెలిపారు. ముఖ్యంగా రైతులు, కౌలు రైతులు పడుతున్న సమస్యలు కేంద్రం గుర్తించిందని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, ఎరువుల సమస్యలు లేకుండా చూస్తున్నారని అన్నారు. స్థానికంగా రెవెన్యూ విభాగం అధికారులు రైతుల సమస్యల పట్ల మరింత సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి కిసాన్‌మోర్చ అధ్యక్షులు కె.రామస్వామి, కనకదుర్గ, ఎం.పార్వతి, యస్.సుశీల, మెట్టు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖకు అందించిన సేవలు అభినందనీయం

బాపట్ల,జూన్30,ప్రభాతవార్త: పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన నల్గురు పోలీస్ అధికారులు,హోంగార్డును ఆధివారం ఆయన పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం చాలా వత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించటం పోలీస్ ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అటువంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా బావించాలన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విదులు నిర్వహించి పదవీ విరమణ పొందటం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలన్నారు.ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ సారించాలన్నారు. వారి కుటుంబ సభ్యులతో మాట్టాడి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా కలవవచ్చునన్నారు. సహాయం చేసేందుకు9 సిద్ధంగా ఉంటామన్నారు. కుటుంబ సభ్యులు,పోలీస్ అధకారుల సమక్షంలో పదవీవిరమణ పొందిన బాపట్ల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా ఎస్ఐగా విదులు నిర్వహిసునతన్న పి.శ్యామలాదేవి,బాపట్ల ఎస్‌బి విభాగంలో ఎస్ఐగా విదులు నిర్వహించిన ఐ.మస్తాన్‌రావు,బాపట్ల జిల్లా కమ్యూనికేషన్ విభాగంలో ఎస్ఐగా పనిచేస్తున్న పదవీ విరమణ పోందిన బి.రాజమణి, బాపట్ల జిల్లా కొల్లూరు పోలీస్‌స్టేషన్‌లో విదులు నిర్వహిస్తున్న పదవీ విరమణ పొందిన షేక్ కరిముల్లా,బాపట్ల జిల్లా చీరాల 1టౌన్ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డు గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన కె.కోటేశ్వరరావు లకు పూలమాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి విడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో వేల్ఫేర్ ఆర్ఐ డి.శ్రీనివాస్‌రెడ్డి,ఆడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దిన్,పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి పూర్తి అవగాహన కల్గి ఉండాలి

బాపట్ల,జూన్30,ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా ఈ నెల 1వ తేది నుంచి నూతన చట్టాలు అమలులోకి రానున్నాయని, నూతన చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి అవగాహన కల్గి ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అదివారం గుంటూరు రేంజ్



పరిదిలోని పోలీస్ అధికారులకు రేంజ్ ఐజి శ్రీ సర్వ శ్రేష్ట త్రిపాఠి అదేశాల మేరకు నూతన చట్టాలపై జూమ్ మీటింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంటూరు రేంజి ఐజి అదేశాల మేరకు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పల్నాడు జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్‌లు ప్రత్యేక చోరవ తీసుకుని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన చట్టాలపై అధ్యయనం చేసిన నిష్ణాతులు,ఐపిఎస్ అధికారులకు శిక్షణనిచ్చే రిటైడ్ ఐపిఎస్ అధికారి ఐ.దామోదర్ పల్నాడు జిల్లా ఎస్పీ,బాపట్ల జిల్లా ఎస్పీల అహ్వానం మేరకు ముఖ్య అతిధిగా పాల్గొని నూతన చట్టాల గురించి పోలీస్ అధికారులకు క్లుప్తంగా వివరించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ గత చట్టాలలోని లోపాలను సవరించి ప్రస్తుత సాంకేతికతకు అనుగుణంగా పటిష్టంగా రూపొందించబడిన నూతన చట్టాలు జులై 1 నుంచి దేశ వ్యాప్తంగా అమలులోకి రానున్నాయన్నారు. అందులో బాగంగానే గుంటూరు రేంజ్ ఐజి అదేశాలతో రేంజ్ పరిదిలో పోలీస్ అధికారుల సందేహాలను నివృత్తి చేసేందుకు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంల నూతనంగా అమలులోకి రానున్న భారతీయ నాగరిక్‌సురక్ష,భారతీయ న్యాయ సంహిత,భారతీయ సాక్ష్యా అదినియం,చట్టాల గురించి పాత చట్టాలు,కొత్త చట్టాల మధ్య వ్యత్యాసాలు గురించి పోలీస్ అధికారులకు క్లుప్తంగా వివరించి వారు అడిగిన సందేహాలను నివృత్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజ్ పరిదిలోని 5 జిల్లాల ఎస్పీలు,ఎస్ఐ అపైఅ ధికారులు పాల్గొన్నారు.

## 'గోపికృష్ణ కుటుంబాన్ని అదుకోవాలి'

కర్లపాలెం,జూన్30,ప్రభాతవార్త: భవిష్యత్ ఆశలు కుమారుడు మీదే పెట్టుకుని జీవిస్తున్న తల్లిదండ్రులకు తీరని నష్టం కలిగిందని బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు కేసనశంకరరావు



అన్నారు. కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన దాసరి కృష్ణ కుటుంబాన్ని అదివారం ఆయన పరామర్శించారు. ఇటివల అమెరికాలో దుండగులు దాడి చేసి దాసరి గోపి కృష్ణను కాల్చి వేయడంతో మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకులు తెలియజేయగా అ కుటుంబానినఓన పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో అప్పులు చేసి అమెరికా కు వెళ్ళిన గోపి కృష్ణ మృతుడై పార్ధివ దేహం తల్లిదండ్రులు వద్దకు రావడం చాలా బాదాకరం అన్నారు. చిన్న వయస్సులోనే భర్తను కోల్పోయిన గోపికృష్ణ బార్యకు ప్రభుత్వమే అండగా నిలబడాలన్నారు. గోపి కృష్ణ తల్లిదండ్రులకు ఆర్ధిక సహాయం చేసి వారికి భరోసా గా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి బాపట్ల రవికుమార్,న్యాయ సలహాదారుడు నటరాజన్,ఎంప్లాయిస్ విభాగం జిల్లా అద్యక్షులు కూరపాటి సత్యం రాజు,కర్లపాలెం మండల అధ్యక్షులు యల్లావులసురేష్,కేసన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన అశోక్‌బాబు మౌన అమరణ నిరాహార దీక్ష



రేపల్లె(బాపట్ల),జూన్30,ప్రభాతవార్త: వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ వరికూటి ఆశోక్‌బాబు మౌన అమరణ నిరాహార దీక్ష ఫలించింది.నియోజకవర్గంలోని భట్టిప్రోలు మండలం అద్దేపల్లిలో ఇటివల వైఎస్‌ఆర్ విగ్రహాన్ని దగ్ధం చేసిన సంగతి లె లిసిందే ఈ మేరకు ఇరు వర్గాల పై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు.అయితే నియోజకవర్గ ఇన్‌చార్జ్ అశోక్ బాబు దగ్ధమైన వైఎస్ ఆర్ విగ్రహాం స్థానంలో 24 గంటల్లో నూతనంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మౌన అమరణ నిరాహార దీక్షను చెపట్టారు. దీక్షకు ఫలితంగా దగ్ధమైన స్థానంలోనే నూతన వైఎస్ ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

## దాతృత్వంలో పెద్ద తెనాలివాసుల పెద్దమనస్సు: మాజీ మంత్రి ఆలపాటి

తెనాలి, జూన్ 30, ప్రభాతవార్త : కళల కాణాచిగా విరాజిల్లుతున్న తెనాలి పట్టణంలో రామకృష్ణ కవి కళాక్షేత్రంలో365రోజులు సంగీత సాహిత్య నృత్య రీతులతో విరాజిల్లాలని, ఆ దిశగా ముందుకు వెళ్ళేందుకు దాతృత్వంలో పెద్ద మనస్సున్న వారు తెనాలి ప్రాంతంలో ఎంతో మంది ఉన్నారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా ఆదివారం రామకృష్ణ కవి కళాక్షేత్రం వేదికగా సంగీత గురువులను, నృత్య గువులను సత్కరించుకునే



కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. మృదంగ విధ్వాంసులు కానూరి వెంకట రామకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించిన సభా కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కొండపి శ్రీనివాసరావు అద్యక్షతన జరిగిన సమావేశాన్ని నుద్దేశించి మాజీ మంత్రి ఆలపాటి మాట్లాడుతూ కళావైభవం, సాహిత్య వైభవం, శాస్త్రీయ నృత్యం ఏ అంశంలో చూసుకున్నా తెనాలికి ఘన కీర్తి ఉందని, సంగీత సరస్వతి నాట్యమాడే నేల తెనాలి అని కొనియాడారు. సాంస్కృతిక వేదికగా ఏర్పాటు చేసుకున్న రామకృష్ణ కవి కళాక్షేత్రం 365రోజులు కళాసాహిత్య నృత్య రీతులతో విరాజిల్లాలన్నారు. ఈ సందర్భంగా నృత్య గురువులు చల్లా యామిని, పెసర్లంక వసంత దుర్గ, సంగీత గురువు గౌరావఝుల ఆంజనేయ శాస్త్రి, కొండపి వసుంధర, వఝుల లక్ష్మీసునీతలను వారి శిష్యుల సమక్షంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రపంచ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్కరించారు. కాగా తొలుత చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు సంకీర్తనా కార్యక్రమాలు ఆహుతులను ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సభా కార్యక్రమంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు అన్నమాచార్య కార్యక్రమాల నిర్వాహకులు డాక్టర్ పురుషోత్తం, టిడిపి మైనార్టీ విభాగం నాయకులు ఖుద్దూస్, టిడిపి ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు పసుపులేటి త్రిమూర్తులు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి ఆలపాటిని సంగీత నృత్య గురువులు దుశ్శాలువాలతో, పుష్పగుచ్చాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సభానంతరం నిర్వహించిన సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

## మానవతా సంస్థ ఏర్పాటుకు ప్రేరణ దైవ సంకల్పమే

తెనాలి, జూన్ 30, ప్రభాతవార్త : దైవ సంకల్పమే మానవతా సంస్థ ఏర్పాటుకు ప్రేరణ అని సంస్థ వ్యవస్థాపకులు యన్.రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం తెనాలి వచ్చిన సందర్భంగా ఎఎస్‌ఎన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ



రాష్ట్ర వ్యాప్తంగా 112శాఖలతో 76వేల మంది సభ్యులతో మానవతా సంస్థ కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తనదైన గుర్తింపుతో ముందుకు వెళుతుందన్నారు. ఒకప్పటి ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ ప్రస్తుతం లేకపోయినా మానవతా సంస్థ ఉమ్మడి కుటుంబంలా పరోపకారమే లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. జులై 7వ తేదిన నాజరుపేట మానవతా సంస్థ నూతన కార్యవర్గం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఛైర్మన్‌గా నియమితులైన కళాశాల ప్రిన్సిపల్ కొలసాని రామ్‌చంద్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసుకున్న కమిటీని అభినందించేందుకు సంస్థ వ్యవస్థాపకులు తెనాలి రావడం జరిగిందని, వారి ఆశయలకు అనుగుణంగా నాజరుపేట మావతా సంస్థ మంచి మంచి సేవా కార్యక్రమాలు చేపట్టి సంస్థకు మంచి పేరు తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ ప్రసాద్, తన్నీరు శ్రీనివాసబాబు, కళ్యాణి, సోమయ్యశాస్త్రి, వెంకట్,రామాంజనేయరెడ్డి,శ్రీనివాసు, వెంపటి సత్యనారాయణ పావులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో హెచ్‌సీఎల్‌లో ఉద్యోగావకాశాలు

మంగళగిరి,జూన్ 30,ప్రభాతవార్త : మానవవనరులు,ఐటి,ఎలక్ట్రానిక్స్,ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ,యువకులకు హెచ్‌సిఎల్ కంపెనీలో ఇంటర్న్‌షిప్‌తో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు పార్టీనేతలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.2023-24విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ ఒకేషనల్,సీఈసీ,హెచ్‌ఏసీ,బైపీసీలో 75శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి మెరుగైన కమ్యూనికేషన్ స్కిల్ కలిగిఉండాలన్నారు.మొత్తం సంవత్సరం పాటు శిక్షణా కాలంలో మధురైలో మూడునెలలు,చెన్నైలో 9నెలలపాటు శిక్షణ తీసుకోవాల్సి ఉంటుందన్నారు.మొదటి మూడు నెలల తర్వాత ప్రతినెలా రూ.10వేల గౌరవవేతనం,శిక్షణ పూర్తయిన తర్వాత ఏడాదికి కనీసంగా రూ.1లక్షా 70వేల ప్యాకేజీతో కూడిన వేతనం అందుతుందనానరు.పూర్తి వివరాలకు సెల్ 8367608888,9553910733నెంబర్లకు గానీ,మంగళగిరి డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో కానీ సంప్రదించాలని సూచించారు.నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ,యువకులకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నట్లు పార్టీ నేతలు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం

మంగళగిరి,జూన్ 30,ప్రభాతవార్త : మంగళగిరి రూరల్ పరిధిలోని గుర్తుతెలియని మృతదేహాన్ని రూరల్ పోలీసులు గుర్తించారు.రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి మండల రూరల్ ప్రాంతమైన చినకాకాని గ్రామంలోని హాయ్ లా ్యండ్ సమీపంలో గోడౌను పక్కన పాత నివాస గృహంపైన గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు ఆదివారం గుర్తించారు.ఈ గుర్తు తెలియని మృతదేహంపై టి షర్టు ధరించి, సుమారు 50నుంచి 55సంవత్సరాల వయస్సు ఉంటుందని,రూరల్ పోలీసులు తెలిపారు.గుర్తు తెలియని మృతదేహానికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలని రూరల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు రూరల్ ఎస్సై జె.క్రాంతి కిరణ్ నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నారు.

## నేడు పింఛన్ల పంపిణీ ప్రారంభించనున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



మాచర్ల, జూన్ 30 ప్రభాతవార్తః మాచర్ల నియోజకవర్గ పరిధిలో సోమవారం పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించనున్నారు. మొదటగా తన స్వగ్రామమైన మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎన్టీఆర్ భరోసా పేరుతో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేయనున్నారు. ఎన్నికల హామీలో భాగంగా పెంచిన పెన్షన్ రూ. 4 వేలతోపాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రూ. 3 వేలు కలిపి మొత్తంగా రూ. 7 వేలను అందించనున్నారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయనున్నారు. పట్టణ, గ్రామాల పరిధిలో సచివాలయ ఉద్యోగులతో కలిసి పార్టీ నేతలు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జిలు పెన్షన్ల పంపిణీలో పాల్గొనాలని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి సూచించారు. అలాగే వెల్దుర్తి మండలం ఉప్పలపాడు నుంచి దుర్గి మండలం ముటుకూరు వరకు 17.6 కి.మీ.ల మేర రహదారి నిర్మాణానికి రూ. 4 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తెలిపారు. సోమవారం ఈ రహదారి నిర్మాణ పనులను భూమి పూజ చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అక్కడ కూడా అవినీతికి తావులేకుండా చూస్తామన్నారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా, ప్రజలకు సేవకునిగా పనిచేస్తానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.

## ఎంఇఒ నాగయ్యకు ఘన సన్మానం

మాచర్ల, జూన్ 30 ప్రభాతవార్తః ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి రెంటచింతల, మాచర్ల, దుర్గి మండలాల విద్యాశాఖాధికారిగా సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన వేముల నాగయ్యను మదర్‌థెరిస్సా సేవా సమితి సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కిరెడ్డి మర్రెడ్డి, గాదె కిరీటిరెడ్డి మాట్లాడుతూ నాగయ్య వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే వారన్నారు.సేవా సమితి ఆధ్వర్యాన మరిన్ని సేవలందించేందుకు ముందుంటానన్నారు. నాగయ్యను సేవా సమితి సభ్యులు పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చిలమకూరి నాగిరెడ్డి, మోరా భాస్కరరెడ్డి, జల్లా శ్రీనివాసరావు, జక్కిరెడ్డి చిన్నపురెడ్డి, తుమ్మా మర్రెడ్డి, విజయలక్ష్మి పండిట్, కసిరెడ్డి శాంతిరెడ్డి, ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం ఇక నుంచి రైతు సేవా కేంద్రం

రెంటచింతల, జూన్ 30 ప్రభాతవార్తః కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో ఇది వరకు వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాల ద్వారా అమలు చేస్తున్న కార్యకలాపాలను మార్పు చేశారని ఏవో బ్రహ్మారెడ్డి చెప్పారు. మండల వ్యాప్తంగా 12 వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు నడుస్తున్నాయి. ఇక నుంచి వీటిని రైతు సేవా కేంద్రంగా మారుస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్‌బీకేల్లోని కియోస్కులు, సాఫ్ట్‌వేర్ యాప్‌లో చిత్రీకరించిన నవరత్నాలు, లోగోలోని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోను తక్షణమే తొలగించి, నూతన సీఎం నారా చంద్రబాబునాయుడు ఫోటోను అప్‌లోడ్ చేస్తున్నామన్నారు. మండలస్థాయి వ్యవసాయ సలహా బోర్డుల కమిటీలను రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. ఆర్బీకే ఛానల్ స్టూడియో పేరును ఇక నుంచి పాడి పంటల ఛానల్‌గా మార్చామన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా మాస పత్రిక పేరును పాడి పంటలుగా పేరు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు.

## సామాజిక పింఛన్లు పెంచింది టీడీపీనే: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, జూన్ 30 ప్రభాతవార్తః సామాజిక భద్రతా పింఛన్లు పెంచింది టీడీపీనే అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం పాలువాయి జంక్షన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుంచి పెంచిన పెన్షన్లు అందిస్తామన్నారు. ఎన్టీఆర్ హయాంలో నెలకు రూ. 35 చొప్పున అందించారన్నారు. దానిని రూ. 4 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఆనాడు రూ. 35 ఉన్న పింఛన్‌ను రూ. 75కు పెంచింది చంద్రబాబునాయుడు అన్నారు. 2004లో వైఎస్ఆర్ రూ. 200 ఇస్తానని రూ. 25 మాత్రమే పెంచారన్నారు. 2014 జూన్ 8వ తేదీన చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తూ పింఛన్‌ను రూ. 1000కు పెంచారన్నారు. ఆ తరువాత రూ. 2 వేలుకు పెంచింది కూడా చంద్రబాబే అన్నారు. ఐదేళ్లలో పది రెట్లు పెంచి రికార్డు అందించారన్నారు.

## గ్రామాలు వదిలిన పేదలను గ్రామాలకు రప్పించాలి



దుర్గి, జూన్ 30, ప్రభాతవార్త : సార్వత్రిక ఎని ్నకల అనంతరం జరిగిన దాడుల కారణంగా గ్రామాలు వదిలి వెళ్ళినవారిని గ్రామాలకు రప్పించాలని పీడియం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, యంసిపిఐ రాష్ట్ర సభ్యులు పి.అ బ్రహం లింకన్ కోరారు. ఆదివారం ప్రజా సంఘాల నాయకులతో కలసి వారు అడిగొప్పల గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని కొన్ని కుటుంబాలు ఎన్నికల సమయంలో పెత్తందారులు జరిపిన దాడుల్లో ఇళ్ళు వదిలి వెళ్ళినవారి కుటుంబాలను పరామర్శించారు.

## సంక్షేమ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జూలకంటి శ్రీకారం

వెల్దుర్తి, జూన్ 30 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పింఛన్ల పెంపు కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభం కానుంది. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తన స్వగ్రామమైన వెల్దుర్తిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. తదనంతరం నాలుగు కోట్ల రూపాయలతో ఉప్పలపాడు నుంచి ముటుకూరు రహదారి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను అమలు పరుస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గానికి మరిన్ని నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేయడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు.

## తాళ్లపల్లి సర్పంచ్‌గా బ్రహ్మనాయుడు ప్రమాణస్వీకారం

విజయపురిసౌత్, జూన్ 30 ప్రభాతవార్త: తాళ్లపల్లి గ్రామ సర్పంచ్‌గా టీడీపీ నేతల పసుపులేటి బ్రహ్మనాయుడు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు. గతంలో వైసీపీ పార్టీకి చెందిన నేత వెంకటరామయ్య తాళ్లపల్లి సర్పంచ్‌గా కొనసాగారు. అతను 3 సంవత్సరాల పదవీకాలం ముగియడంతో టీడీపీ నేత పసుపులేటి బ్రహ్మనాయుడు సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## సైడ్ ఎఫెక్ట్స్ వైద్యం ఫిజియోథెరపీ



తెనాలి, జూన్ 30, ప్రభాతవార్త :వృద్ధాప్యంలో శారీరక సమస్యలకు ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్‌లేని వైద్యం ఫిజియోథెరఫి వైద్యమని ప్రముఖ ఫిజియోథెరపిస్టు కొత్తపల్లి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక కవిరాజా పార్కులోని సీనియర్ సిటిజన్స్ సమావేశపు హాలులో నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ సమావేశంలో ఫిజియోథెరఫి అవగాహన అనే అంశంపై డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడారు. సంస్థ అధ్యక్షులు మొవ్వా సత్యనారాయణ , సీనియర్ సిటిజన్స్ సభ్యులు డాక్టర్ రాజ్‌కుమార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి ప్రసాదం పూర్ణచంద్రరావు, కె.వెంకట కోటయ్య, చలమయ్య, పుచ్చకాయల కోటిరెడ్డి, హనుమయ్య, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## షుగర్ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలే మిన్న

తెనాలి, జూన్ 30, ప్రభాతవార్త :సమాజంలో ఒకనాటి పరిస్థితులకు నేటి పరిస్థితులకు ఉన్న వ్యత్యాసం నేపథ్యంలో షుగర్ వ్యాధి ప్రతి ఒక్కరిలోను కనిపిస్తుందని ఇది సర్వసాధారణ అంశమైందని, వ్యాధి సోకాక తీసుకునే జాగ్రత్తల కన్నా ముందస్తుగా పాటించే జాగ్రత్తలే మిన్న అని ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ శారద అన్నారు. ఆదివారం బుర్రిపాలెం రోడ్డులోని డాక్టర్ శారద బిల్డింగ్స్‌లో షుగర్ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించారు. నెలలో ప్రతి చివరి ఆదివారం షుగర్ వ్యాధి గ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం ఓ కార్యచరణగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పలు ప్రాంతాల నుండి షుగర్ వ్యాధి గ్రస్తులు ఉదయం 6గంటల నుండే శిబిరానికి చేరుకున్నారు. వారికి రెండు విడతలుగా రక్త పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అదే విధంగా బిపి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ క్రమంలో షుగర్ బాధితులు వారి సమస్యలను డాక్టర్ శారద దృష్టికి తీసుకువచ్చారు. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ శారద వివరించారు. ఈ కార్యక్రమంలో డి 3 శారద సర్వీస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



# విజయ్ ఆంటోనీ 'తుఫాన్' ట్రైలర్ రిలీజ్

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి. లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలు నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో 'తుఫాన్' సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. 'తుఫాన్' సినిమాను జులైలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురానున్నారు. ఈ రోజు 'తుఫాన్' ట్రైలర్ రిలీజ్ చేశారు.

'తుఫాన్' ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఎవరి గతంలో లేని, మరొకరి భవితగా మారిన ఓ వ్యక్తి కథ ఇదని ట్రైలర్‌లో చెప్పారు. తనకు ఎవరూ తెలియని ఓ ప్రాంతంలోకి వెళ్లి ఎవరూ తనను గుర్తుపట్టకుండా జాగ్రత్త పడుతుంటాడు హీరో విజయ్ ఆంటోనీ అతన్ని తన చీఫ్ శరత్ కుమార్ గైడ్ చేస్తుంటాడు. హీరోను ఓ కుటుంబం ఆదరిస్తుంది. మరోవైపు పోలీసు అధికారి మురళీశర్మ.. హీరో కోసం వేట సాగిస్తుంటాడు. ఇంతకీ ఎవరి గతంలోలేని హీరో గతమేంటి, అతని కోసం పోలీసు వేట ఎందుకు సాగుతోంది. కొత్త ప్రాంతంలో తనను ఆదరించిన కుటుంబం కోసం హీరో ఏం చేశాడు అనేది ట్రైలర్‌లో ఇంట్రెస్టింగ్‌గా చూపించారు. సినిమాటోగ్రఫీ, బ్యూటిఫుల్ లోకేషన్స్, పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ లు, విజయ్ ఆంటోనీ ఇంటెన్స్, ఎమోషనల్ పర్‌ఫార్మెన్స్ ఆకట్టుకుంది. ఇప్పటికే 'తుఫాన్' సినిమా నుంచి రిలీజైన పాటకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ కూడా ఇన్‌స్టంట్‌గా ఆడియెన్స్ కు రీచ్ అయ్యేలా ఆసక్తికరంగా ఉంది. ఈ చిత్రంలో విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్ మురళీ శర్మ తదితరు నటించారు.






## ఘనంగా ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమం

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డా. నందమూరి తారక రామారావుగారి పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతిగాంచిన సినీ నటీనటులకు 'కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్' 2023 ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో జరిగింది. 'కళావేదిక', 'రాఘవి మీడియా' ఆధ్వర్యంలో వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నందమూరి మోహనకృష్ణ, నందమూరి మోహన రూప, మురళీమోహన్, తెలుగు చలనచిత్ర మండలి అధ్యక్షులు కె. ఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి టి. ప్రసన్నకుమార్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీమోహన్‌మాట్లాడుతూ ఎన్టీఆర్‌గారి పేరున అవార్డ్స్ పెట్టడం చాలా ఆనందకరం విషయం. నాకు ఎన్టీఆర్ ఫిలిం లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.

నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు చిత్రరంగమైనా, రాజకీయ రంగమైనా సంచలనానికి మారుపేరు. సినిమా రంగంలో ఆయన వేయని పాత్ర అంటూ ఏదీ లేదు. అదేవిధంగా రాజకీయ రంగంలో పార్టీని ఎట్టి తొమ్మిది నెలల్లో ఘనవిజయం సాధించారు. అలాటి మహానుభావుడికి కొడుకుగా పుట్టడం ఏదో జన్మలో చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నాను. ఎన్టీఆర్‌గారిపేరు మీద ఫిలిం అవార్డ్స్ ఇస్తూ ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన కళకవేదిక వారికి అభినందనలు అన్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత, ప్రొడ్యూసర్ గణపతి రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్‌గారిపేరుమీద ఫిలిం అవార్డ్స్ ఇవ్వడం, ఈ ఈవెంట్‌లో నేను కూడా స్పాన్సర్‌గా ఉండడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. కళావేదిక, రాఘవి మీడియా సంయుక్తంగా ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయలని కోరుకుంటున్నానన్నారు. నందమూరి మోహన్ రూప మాట్లాడుతూ తెలగుజాతి కోసం పుట్టి తెలుగువారి ఆత్మగౌరవం కోసం బ్రతికిన వ్యక్తి నందమూరి తారకరామారావు గారు. ఆయన ఒక లెజెండ్. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరూ గర్వంగా తెలుగువాళ్లం అని చెప్పుకుంటున్నామంటే అది ఎన్టీఆర్‌గారి వల్లే. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనం నిర్వహిస్తున్న కళావేదిక, మరియు రాఘవ మీడియా వారి అభినందనలు అన్నారు. కళావేదిక మరియు రాఘవి మీడియా అధినేతలు మాట్లాడుతూ ఈవెంట్‌కి పిలవగానే విచ్చేసిన మురళీమోహన్‌గారికి, నందమూరి మోహన్‌కృష్ణగారికి, మోహన్ రూపగారికి మరియు ఇతర ప్రముఖులకి ధన్యవాదాలు. అదే విధంగా ఈవెంట్ ఇంతా బాగా జరగడానికి సహకరించిన స్పాన్సర్స్ వేగ జువెలర్స్ నవీన్‌గారు, మణిదీప్‌గారు కల్యాణ్‌గారి మరియు మాకు సహకరించిన అందరికీ ధన్యవాదలు తెలుపుకుంటున్నానన్నారు.

ఎన్టీఆర్ ఫిలిం లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు గెలుచుకున్నారు మురళీమోహన్ మరియు నందమూరి మోహన్‌కృష్ణ. ఉత్తమ కథానాయకుడిగా ఆనంద్ దేవరకొండ, ఉత్తమదర్శకుడిగా సాయి రాజేష్, ఉత్తమ నిర్మాతగా సాహు గాపాటి, ఉత్తమ విలన్‌గా అజయ్, ఉత్తమ నూతన దర్శకుడిగా శ్రీకాంత్ ఓదెల, ఉత్తమ నూతన నటుడిగా తిరువీర్‌కి ఎన్టీఆర్ ఎఫలం పురస్కారలను గెలుచుకున్నారు. అలాగే బెస్ట్ లిరిక్ రైటర్‌గా కాసర్ల శ్యామ్, బెస్ట్ రైటర్‌గా కల్యాణ్ చక్రవర్తి, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్‌గా రఘు కుంచే, బెస్ట్ మేల్ సింగర్‌గా రాహుల్ సిప్లిగంజ్, బెస్ట్ ఫిమేల్ సింగ్‌రాగా మంగ్లీ, బెస్ట్ సినిమాటోగ్రాఫర్‌గా దాశరథి శివేంద్ర, బెస్ట్ ఆర్ట్ డైరెక్టర్‌గా నాగేంద్ర, బెస్ట్ కొరియోగ్రాఫర్‌గా విజయ్ పొలాకి , బెస్ట్ ఎడిటర్‌గా చోటా కే ప్రసాద్‌గారు. బెస్ట్ కమెడియన్‌గా రచ్చరవి, బెస్ట్ జ్యూరీ డైరెక్టర్‌గా త్రినాథ్ తదితరులు ఎన్టీఆర్ ఫిలిం అవార్డ్స్ ని గెలుచుకున్నారు.

## ఆర్య-గౌతమ్ కార్తీక్ పాన్ ఇండియన్ మూవీ

# 'మిస్టర్ X ' షూటింగ్ పూర్తి



స్టార్ హీరోలు ఆర్య, గౌతమ్ కార్తీక్ లీడ్ రోల్స్‌లో మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'మిస్టర్X '. స్టార్ యాక్టర్ శరత్ కుమార్, నటి మంజు వారియర్ ఈ చత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. షూటింగ్ లాస్ట్ డేని టీం అంతా కలిసి సెలబ్రేట్ చేసుకుంది. ఈ చిత్రంలోని యాక్షన్ సన్నివేశాల్ని భారత్, ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరించారు. స్టంట్ సిల్వా యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నాడు. ధిబు నినాన్ థామస్ ఈచిత్రానికి సంగీతం సమకూరుస్తుండగా తన్వీర్ మీర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ చిత్రం తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

## చిరంజీవి నటించిన యాడ్‌కు దర్శకత్వం వహించిన సంజీవ్ రెడ్డి



డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో కోసం యాంటీ డ్రగ్ యాడ్‌ను తయారు చేసింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఈ యాడ్‌కు దర్శకత్వం వహించారు యంగ్ డైరెక్టర్ సంజీవ్ రెడ్డి. ఈయాడ్ ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా రిలీజైంది. ఈ యాడ్‌ను టామాడ మీడియా ఎగ్జిక్యూట్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి ఈ యాడ్ గురించి ట్వీట్ చేస్తూ డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో భాగమైనందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వచ్చేవారం నుంచి ఈ యాడ్‌ను తెలంగాణలోని ప్రతి థియేటర్‌లో ప్రదర్శించబోతున్నారు. డ్రగ్స్ కు బానిస కావడం వల్ల యువత తమ బంగారు భవిష్యత్తు ఎలా పాడుచేసుకుంటున్నారో ఈ యాడ్‌లో ఆకట్టుకునేలా తెరకెక్కించారు సంజీవ్ రెడ్డి. డ్రగ్స్ అమ్మేవారు, కొనేవారిపై చర్యలు తీసుకుంటూనే డ్రగ్స్ కు బానిసైన వారికి చేయూత అందించి, వారిని మళ్లీ మంచి మార్గంలో పెట్టేందుకు తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఎలాంటి సపోర్ట్ అందిస్తుందో ఈ యాడ్‌లో ఎఫెక్టివ్‌గా చూపిం చారు. సంజీవ్ రెడ్డి. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్‌రెడ్డి స్పందిస్తూ ఎవరి సినిమాలు చూస్తూ పెరిగి సినిమా ఇండస్ట్రీకి రావాలిఅనుకున్నానో ఆ పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవిగారు భాగస్వామి అయిన తెలంగాణ ప్రభుత్వ యాంటీ డ్రగ్ థియేట్రికల్ యాడ్‌లో నేనూ ఒక భాగమైనందుకు ఇక చాలు ఈ జన్మకి అనిపిస్తుంది. కానీ, మళ్లీ ఈ కోరికలకు ఉంతే ఉండదు అని అన్నారు.

# నరేష్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త సినిమా



కామెడీ మరియు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న అల్లరి నరేష్, విభిన్న చిత్రాలు, పాత్రలతో గొప్ప నటుడిగానూ పేరుతెచ్చుకున్నారు. ఇప్పుడు నరేష్ మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిదమవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది.

అల్లరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా జూన్ 30న 'మీరు అతని కంటి నుండి తప్పించుకోలేరు' అంటూ విలక్షణమైన కాన్సెప్ట్ పోస్టర్‌తో నిర్మిణ సంస్థ ఈ చిత్ర ప్రకటన చేసింది. సంకేత భాషతో రూపొందించిన ఈ పోస్టర్‌తో సృజనాత్మకంగా ఒక్క పోస్టర్‌తోనే విభిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా రానుందనే విషయాన్ని స్పష్టం చేశారు. ఈ సృజనాత్మక పోస్టరన సినీ ప్రేమికులలో మరియు అల్లరి నరేష్ అభిమానులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సంకేత భాషలో దాచిన సందేశాన్ని డీకోడ్ చేయడానికి అందరూ ప్రయత్నిస్తున్నారు.

అల్లరి నరేష్ ఇటీవలి కాలంలో వైవిధ్యమైన, కొత్త కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రాలలో నటిస్తున్నారు. ఇక ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమా కేవలం ప్రకటనతోనే అందరిలో ఆసక్తిని కలిగిస్తోంది. 'ఫ్యామిలీ డ్రామా' చిత్రంతో ప్రసంశలు పొందిన రచియత, దర్శకుడు మెహర్‌తేజ్ ఈ చిత్రానికి రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# 'బచ్చలమల్లి' బర్త్‌డే గ్లింప్స్ విడుదల

హీరో అల్లరి నరేష్ ఈ రోజు తన బర్త్‌డే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా తన అప్‌కమింగ్ మూవీ 'బచ్చల మల్లి' మేకర్స్ హీరో ఇంటెన్స్ క్యారెక్టర్‌ని పరిచయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగనమ, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్ బస్టర్‌లు అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేషు దండా, బాలాజీ గుత్తా చాలా గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. హీరో ఇంటిదగ్గర లౌడ్ స్పీకర్‌లో భగవద్గీత ప్లే చేయడంతో గ్లింప్స్ ఓపెన్ అవుతుంది. అది హీరో నిద్రకు భంగం కలిగిస్తుందని దానిని ఫెరోషియస్‌గా రిమూవ్ చేస్తాడు. తర్వాత లోక్ బార్‌లో స్టైల్ ఆల్కాహాల్ సేవించి, అక్కడ ఉన్న గూండాలతో ఫైట్ చేసిన ఎపిసోడ్ అదిరిపోయింది. 'ఏయ్ ఎవడికోసం తగ్గాలి.. ఎందుకు తగ్గాలి' అంటూ అల్లరి నరేష్ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ క్యారెక్టర్ మొండి వైఖరిని డిఫైన్ చేసింది. అల్లరి నరేస్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయ రామ్, హరితేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది సెప్టెండర్‌లో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.



# ఆది సాయికుమార్ డివోషనల్ థ్రిల్లర్ 'షణ్ముఖ'

వైవిధ్యమైన చిత్రాలకు, విభిన్నమైన కథలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికీ సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్ సంస తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల జరిగిన చివరిషెడ్యూల్‌తో ఈ చిత్రం షూటింగ్‌ను పూర్తిచేసుకుంది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న అవికాగోర్ పుట్టిరోజు సందర్భంగా చిత్రంలో ఆమె లుక్ రివీల్ చేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్.

ఈ సందర్భంగా దర్శకడు మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఎవరూ టచ్‌చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ఈ చిత్రంలో కథానియిక అవికాగోర్ సర పాత్రలో సాహసోపేతమైన పనులు చేసే శక్తివంతమైన అమ్మాయి పాత్రలో కనిపించనుంది. లక్ష్య సాధనలో ఆది పాత్రకు సపోర్ట్ చేస్తూ ఆయనకు తోడుగా నిలిచే పాత్ర. తప్పకుండా ఆమె కెరీర్‌లో ఈ పాత్ర, సినిమా మరిచిపోలేని చిత్రంగా నిలిచిపోతుంది. ఈ చిత్రంలో అవికాగోర్ తన నటనతో అందరి హృదయాలను హత్తుకుంటుంది. రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణాంతర పనులు మొదలుకానున్నాయి.



# బెంగాల్‌లో జెసిబి న్యాయం!

## నడివీధిలో మహిళ, పురుషుడిని ఈడ్చికొట్టిన ఎమ్మెల్యే అనుచరుడు




**చోప్రా(బెంగాల్), జూన్ 30:** పశ్చిమబెంగాల్‌గ్రామీణ ప్రాంతంలో ఆటవికరాజ్యం ఇంకా నడుస్తోంది. తప్పులుచేసినా, దాదులు ఘర్షణలకు దిగినా ఎమ్మెల్యే అనుచరులు వచ్చేస్తారు. చట్టాలు పోలీసులు అవసరం లేదు. నడివీధిలో పెట్టి ఆటవికంగా తప్పులుచేసిన వారిని చితక బాదేస్తారు. ప్రస్తుతం ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో ఇదే జరిగింది. ఎమ్మెల్యే అనుచరుడని చెప్పుకున్న తాజేముల్ అనే నేత ఒకమహిళ, ఒక పురుషుడిని పట్టుకుని వచ్చి వీధిలో పడేసారు. అమహిళను రోడ్డుపై పడేసి సన్నగా ఉన్న జాకలాంటి కర్రలతో పదేపదే కొట్టాడు. ఆ తర్వాత ఆ యువకుడిపైకి వెళ్లి అతడిని కూడా కిందపడేసి పదేపదే కొట్టాడు. ఆక్రమంలోనే ఒక మహిళ వచ్చి అతడిని అడ్డుకుని ఇక చాలు అని చెప్పడం మళ్లీ ఆ యువతిపైకి వెళ్లి కాలుతో తన్నడం, జుట్టుపట్టి ఈడ్చి కిందపడేసి మళ్లీ కొడుతున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఇదంతా మూగిన గుంపు ప్రజలు చూస్తున్నారే కానీ ఎవ్వరూ నిలువరించకపోవడం విచిత్రం. ఎక్కడికక్కడ తక్షణ న్యాయం అమలుచేస్తూ ఆటవిక న్యాయం అమలుచేస్తున్నారని బిజెపినేత అమిత్ మాలవీయ ఆరోపించారు. టిఎంసి ఆధ్వర్యంలోని బెంగాల్‌లో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో ఈ వీడియో చెపుతోందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపి మహ్మద్ సలీమ్ మాట్లాడుతూ ఇది కంగారూ కోర్టు అని వెనువెంటనే విచారించడం శిక్షలు కూడా అమలయిపోతాయని ఈ తాజేముల్‌ను ఆపార్టీలో జెసిబి అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. అంటే బుల్‌డోజర్ న్యాయం అని అక్కడి ప్రజలు ఈతడిని వ్యవహరిస్తారని ఆ ఎంపి పేర్కొన్నారు. ఈ వీడియో తీసిన వ్యక్తిని ఇంటినుంచి గెంటేసారని, ఇపుడు బెంగాల్‌లో నడుస్తున్న రాజ్యం ఇదేనని అన్నారు. తాజేముల్ స్థానిక వామపక్ష నేత హత్యకేసులో నిందితుడని ఎంపి అన్నారు. బెంగాల్‌లో తృణమూల్, బిజెపి రెండూ దొందూ దొందేనని బెంగాల్‌లో సువేందు మోడల్ నడుస్తోందన్నారు. హత్యలు భారీస్థాయిలో ఉన్నాయని, ఆటవిక న్యాయం నడుస్తోందని ఆయన విమర్శించారు.

# నీట్ లీకేజిపై పట్టుబడుతున్న ప్రతిపక్షాలు

## నేటి నుంచి మళ్లీ పార్లమెంటు సమావేశాలు



**న్యూఢిల్లీ,జూన్ 30:** పార్లమెంటు స్వల్పకాల సమావేశాలు సోమవారం నుంచి మళ్లీప్రారంభం అవుతున్నాయి.సభలో బలమైన ప్రతిపక్షం ఉండటం ఎన్డీయే సర్కారుకు తలనొప్పిగా మారనున్నది. నీట్‌పేపర్ లీకేజీ, అగ్నివీర్‌లో మార్పులు, నిరుద్యోగం తదితర అంశాలపై సభల్లో చర్చలు జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. సభ ప్రారంభం కాగానే తొలుత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ చర్చను ప్రారంభిస్తారు.తర్వాత మరో సభ్యులు బాన్సూరి స్వరాజ్ తీర్మానాన్ని బలపరుస్తారు. రాజ్యసభలో ఇదే అంశంపై చర్చకు 21 గంటలు కేటాయించారు. లోక్‌సభలో చర్చకు 16 గంటల సమయం కేటాయించగా మంగళవారం ప్రధాని మోదీ రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై ప్రసంగిస్తారు. ఇదిలా ఉంటే నీట్‌పేపర్ లీకేజీలపై పార్లమెంటు ఉభయసభల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. మే 5న ఎన్టీయే నిర్వహించిన నీట్ యుజి పరీక్షకు దాదాపు 24 లక్షలమంది అభ్యర్థులు హాజరయ్యారు. ఫలితాలు జూన్4న ప్రకటించారు. అయితే ఈ పరీక్షల్లో 60కిపైగా అభ్యర్థులకు ఫస్ట్‌ర్యాంక్‌రావడంతో పేపర్ లీకేజీ జరిగిందని అనుమానాలు వచ్చాయి. బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ జరిగినట్లు నిర్ధారణ అయింది. నీట్ అంశంపై ధన్యవాద తీర్మానంలో భాగంగానే సభలో చర్చ జరగాల్సి ఉంది. నీట్‌పై చర్చకు ప్రతిపక్షాలు పిలుపునివ్వడంతో రాజ్యసభలో కూడా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షనేత మల్లికార్జునఖర్గే తోటి సభ్యులతో కలిసి వెల్ ఆఫ్ హౌస్‌లో నిరసన తెలిపారు. కాంగ్రెస్ ఎంపి ఫూలోదేవి నేతమ్ రాజ్యసభలో నినాదాలు చేస్తూ స్పృహ తప్పి పడిపోయారు.ఆమెనురామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. ఈసారి ఇండియా కూటమి అభ్యర్థులు మెజార్టీ సంఖ్యలో సభలోకి వస్తుండటంతో ఈసారి ఉభయ సభల్లోనూ విస్తృత చర్చలకు తావిచ్చే అవకాశం ఉంది.




## అలనాటి క్లాస్‌మేట్స్ నేడు ఆర్మీ, నేవీ చీఫ్‌లు!

**న్యూఢిల్లీ,జూన్ 30:** బాల్య స్నేహితులిద్దరు దేశ రక్షణ దళాల అత్యున్నత కమాండర్లుగా మారారు. దేశంలోని ఆర్మీ, నేవీ అధిపతులే ఈ బాల్యస్నేహితులు. అడ్మిరల్ దినేష్ త్రిపాఠి భారత నౌకాదల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా లెఫ్టినెంట్‌జనరల్ ద్వివేది ఆర్మీచీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. దినేష్ త్రిపాఠి, ఉపేంద్ర ద్వివేది 1970లో మధ్యప్రదేశ్ రేవాలోని సైనిక్‌స్కూలులో కలిసి చదువుకున్నారు. నాటినుంచే వారిద్దరి మధ్య బలమైన స్నేహబంధం ఉంది. ప్రస్తుతం వారు వేరువేరు దళాలకు నాయకత్వం వహిస్తున్నప్పటికీ పరస్పరం సలహా సంప్రదింపులు జరుపుతుంటారు. రక్షణ మంత్రిత్వ శాఖ అధికారప్రతినిధి భరత్‌భూషణ్‌బాబు సోషల్‌మీడియాలో ఈ అంశంపోస్టు చేసారు. ఇద్దరుఅద్భుతమైన విద్యార్థులను మిలిటరీలో అత్యున్నత సేవలు అందించే అధికారులుగా తీర్చిదిద్దిన అరుదైన గౌరవం రేవాలోని సైనిక్ స్కూలుకు దక్కుతుందని అభినందించారు. 1964జులై 1న జన్మించిన లెఫ్టినెంట్ జనరల్ ద్వివేది 1984 డిసెంబరు 15న సైన్యంలో చేరారు. అనంతరం వివిధ కీలకపోస్టుల్లో పనిచేసారు. నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా సుదీర్ఘకాలం సేవలు అందించారు. రేవా సైనిక్ స్కూలులో వారిరోల్ నంబర్లు 931, 938 అని సంస్థ ప్రకటించింది.

# ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో మిశ్రమ ఓటింగ్!

## ఏ ఒక్కరికీ రాని మెజార్టీ



**టెహ్రాన్,జూన్ 30:** ఇరాన్ అధ్యక్ష పదవికి జరిగిన పోలింగ్‌లోప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. దేశచరిత్రలోనే అతితక్కువ ఓటింగ్ నమోదయిన క్రమంలో ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న సంస్కరణవాది మసూద్ పెజెష్కియాన్‌కు గానీ ఛాందసవాది సయీద్ జలీలీకి గానీ మెజార్టీ దక్కలేదు. దేశ రాజ్యాంగంప్రకారం పోల్ అయిన ఓట్లలో 50శాతంపైగా సాధించినవారే అధ్యక్షుడవుతారు. కాగా ఫైనల్‌గా జరిగినపోలింగ్‌లో అతి తక్కువగా 39.9శాతం మందే ఓటేసారు. 60శాతం మందికి పైగా ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయారు. మొత్తం 2.45 కోట్లమంది ఓటు హక్కు వినియోగించుకోగా తర్వాతరోజు వెలువడిన ఫలితాల్లో పెజెష్కియాన్‌కు 1.04 కోట్లమంది జలీలీకి 90.4లక్షలమంది ఓటు వేసినట్లు అధికారులు ప్రకటించారు. వీరితోపాటే బరిలో నిలిచిన పార్లమెంటు స్పీకర్ వమ్మద్ బాఘెర్ ఖలిబాఫ్‌కు 30.3 లక్షలోట్లు, షియా మతపెద్దమొస్తాఫాకు 2.06లక్షలోట్లు వచ్చాయి. ఫలితాలు వెలువడిన తర్వాత అధ్యక్షబరినుంచి వైదొలుగుతున్నట్లుప్రకటించిన ఖలిబాఫ్ రెండో విడతపోలింగ్‌లో తన మద్దతు జలీలీకే ఉంటుందని చెప్పారు. ఈపరిస్థితుల్లో జులై 5వ తేదీ రెండోదశ పోలింగ్ జరగనుంది. ఈపోలింగ్‌లో ఎక్కువ మందిని తనవైపు తిప్పుకోగలిగితేనే పెజెష్కియాన్‌కు గెలిచే అవకాశాలుంటాయి. లేకుంటే సుప్రీం లీడర్ అయెతొల్లా ఖొమైనా మద్దతున్న జలీలీదే పైచేయి అవుతుందని అంచనా. ఇరాన్‌లో మరోసారి ఛాందసవాదులే అధికారంలోకి వస్తారని అంటున్నారు. నిరసన తెలపడం అనేది ప్రజల హక్కు. ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండటం ద్వారా ఇరాన్ ప్రజలు నిరసన వ్యక్తం చేసారు. అధ్యక్ష అభ్యర్థులతోపాటుప్రస్తుత వ్యవస్థను సైతం వారు తిరస్కరించారని పరిశీలకులు చెపుతున్నారు. అక్కడ వ్యవస్థల పట్ల ప్రజల్లో ఏమేరకు ఉదాసీనత నిరాశ గూడుకట్టుకునే ఉన్నాయనేందుకు ఇదే ఉదాహరణ అని వారు అంచనావేసారు.



# నైజీరియాలో ఆత్మాహుతి దాడులు

**కనో, జూన్ 30:** నైజీరియాలో వరుస ఆత్మాహుతి దాడులు చోటుచేసుకుంటున్నాయి. మూడు చోట్ల జరిగిన ఈ దాడుల్లో 18 మంది మృతిచెందగా 19 మంది తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఈశాన్య నైజీరియాలోని గ్వోజా పట్టణంలో ఒక వివాహ వేడుకలో గుర్తు తెలియని మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. అదే పట్టణంలో మరో మహిళ ఓ ఆసుపత్రిలో ఆత్మాహుతి దాడి చేసింది. వివాహ వేడుకలో మృతిచెందినవారి అంత్యక్రియల కార్యక్రమంలో మరో దాడిచోటు చేసుకుంది. ఈ మూడు ఆత్మాహుతి దాడుల్లో ఇప్పటివరకూ 18 మంది మృతిచెందగా 42 మంది గాయపడినట్లు బోర్నో రాష్ట్ర ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అధికారులు తెలిపారు. మృతిచెందిన 18 మందిలో చిన్నారులు, మహిళలు, గర్భిణీలు కూడా ఉన్నట్లు తెలిపారు. 2014లో ఉత్తర బోర్నో ప్రాంతంలో ఉన్న గ్వోజా పట్టణాన్ని బోకోహరామ్ తీవ్రవాదులు స్వాధీనంచేసుకున్నారు. కెనడియన్ ఆర్మీసాయంతో నైజీరియన్ సైన్యం ఆపట్టణాన్ని తిరిగి 2015లో స్వాధీనంచేసుకుంది. అప్పటినుంచి ఆ పట్టణానికి సమీపంలోని కొండలనుంచి హరామ్ మిలిటెంట్లు దాడులకు తెగబడు తున్నారు. ఇప్పటివరకూ దాడుల్లో 40 వేల మంది చనిపోగా 20 లక్షలమంది వరకూ నిరాశ్రయులయ్యారు.

# హిందూ ఓటుబ్యాంకుపై బ్రిటన్ పార్టీల గురి

## స్వామినారాయణ్ మందిరాల్లో కన్సర్వేటివ్స్, లేబర్‌పార్టీ నేతలు

**లండన్, జూన్ 30:** బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. పోలింగ్‌కు ముందు చివరి వీకెండ్‌కావడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు విస్తృత ప్రచారంలో మునిగిపోయారు. ఈ క్రమంలో అక్కడ హిందూ ఓటర్లపై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి పెట్టాయి. ఇందులోభాగంగా కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడు ప్రధాని రిషిసునక్, లేబర్‌పార్టీనేత కీర్ స్టార్మర్‌లు అక్కడ హిందూ దేవాలయాలు సందర్శించి తమ విధానాలతో ఆ వర్గం ఆకర్షించే ప్రయత్నంచేస్తున్నారు. జులై4న బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో లండన్‌లో ఉన్న శ్రీ స్వామి నారాయణ్ ఆలయాన్ని సందర్శించిన సునాక్ దంపతులు ప్రత్యేక పూజలు చేసారు. సునాక్ మాట్లాడుతూ టి20లో ప్రపంచకప్‌లో భారత్ విజయం మొదలు హిందూమతంపై విశ్వాసం వరకూ అనేక విషయాలు ప్రస్తావించారు. తానూ హిందువునేనని ఆ మతంనుంచి ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. బ్రిటన్ పార్లమెంటు సభ్యుడిగా భగవద్గీతపై ప్రమాణంచేయడం ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. హిందువులు గర్వించేలా విధానాలను కొనసాగిస్తానని ప్రవాసభారతీయులకు హామీ ఇచ్చేందుకు యత్నించారు. మరోవైపు లేబర్‌పార్టీ నాయకుడు కీర్ స్టార్మర్ కూడా కింగ్స్‌బరిలో ఉన్న మరో స్వామినారాయణ్ ఆలయం సందర్శించారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూనే హిందూ ఆలయాల రక్షణ ఈ వర్గంపై దాడులను ధీటుగా ఎదుర్కొనే చర్యలు తమ మేనిఫెస్టోలో ఉన్నాయన్నారు.



2021 గణాంకాలప్రకారం బ్రిటన్‌లో సుమారు 10లక్షలమంది హిందువులున్నారు.వీరిలో ఓటర్ల సంఖ్యకూడా ఎక్కువే. దీనితో ఈ వర్గం ఓట్లు ఆకర్షించేందుకు హిందూ మేనిఫెస్టో పేరుతో ప్రధానపార్టీలుముందుకు పోతున్నాయి. మరోవైపు తాజా ఎన్నికల్లో రిషిసునక్ కాస్త వెన కబడినట్లు పలు సర్వేలు చెపుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రవాస భారతీయుల ఓట్లవైపు ఇరువర్గాలు భారీ స్థాయిలో ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి.

# మాజీ గవర్నర్ తమిళిసైకి జాతీయ పదవి!



**చెన్నై,జూన్ 30:** బిజెపి అధిష్టానం ఆదేశాలను శిరసావహించి రెండురాష్ట్రాల గవర్నర్‌పదవిని వదలుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌కు జాతీయస్థాయి పదవి రానుంది. ప్రస్తుతం కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మునుపటిలా స్వీయ మెజార్టీతో కాకుండా మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం నడపాల్సి వచ్చినందుకుగల కారణాలపై బిజెపి హైకమాండ్ ఇప్పటికే సమీక్ష మొదలుపెట్టింది. ముఖ్యంగా తమిళనాట పార్టీ ఘోర పరాజయానికి గల కారణాలపై కూడా చర్చలు జరుపుతోంది. ఈ నేపథ్యంలో బిజెపి తక్కువ సీట్లలో గెలిచినరాష్ట్రాలు, ఘోరపరాజయం చూసిన రాష్ట్రాలకు సంబంధించి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జిలను మార్చేందుకు వ్యూహరచనలు చేస్తున్నారు. ఈక్రమంలో రెండురోజులకుముందు తమిళిసై ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలవడం కలకలం సృష్టించింది. తమిళిసైకి జాతీయ స్థాయి పదవి నిచ్చే విషయంగా అమిత్‌షా ఆమెతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో ముమ్మరంగా పాల్గొంటున్న తమిళిసై జాతీయస్థాయి పార్టీ పదవికోసం పావులు కదుపుతున్నట్లు చెపుతున్నారు. అయితే అధిష్టానం తమిళిసైకి పార్టీపరంగా జాతీయ స్థాయి పదవిని ఇస్తుందా కేంద్ర ప్రభుత్వ అధికారంలోని నామినేటెడ్ పోస్టుఏదైనా ఇస్తుందా అనేదే ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది.

# పూరీ జగన్నాథుడి రథయాత్రకు 315 ప్రత్యేక రైళ్లు



**న్యూఢిల్లీ, జూన్ 30:** పూరీ జగన్నాథుడి విశ్వప్రసిద్ధ రథయాత్ర మహోత్సవాలు జూలై 6 నుంచి 19 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 315 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, డిప్యూటీ సిఎంలు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడలకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ సమాచారమిచ్చారు. ఒడిశాలో అన్ని ప్రధాన పట్టణాల మీదుగా రైళ్లు నడిచేలా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. బాదం పహాడ్, రూర్కెలా, బాలేశ్వర్, సోనేపూర్, దస్‌పల్లా, జునాగఢ్‌రోడ్, సంబల్‌పూర్, కేందుజుహర్‌గఢ్, పారాదీప్, భద్రక్, అనుగుల్, గుణుపూర్ నుంచి ప్రత్యేక రైళ్లు ప్రారంభమవుతాయని ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. సంధ్యాదర్శన్, బహుదాయాత్రకు వచ్చే భక్తుల కోసం కూడా ప్రత్యేక రైళ్లను నడిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొంది.

దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి కూడా కొన్ని ప్రత్యేక రైళ్లను నడిపే అవకాశం ఉంది. అయితే, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. వేడుకలు కొనసాగినన్నాళ్లు భక్తులతో పూరీ రైల్వేస్టేషన్ రద్దీగా మారే అవకాశమున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ఫకువాల్ తెలిపారు. రైల్వే శాఖ తరఫున సుమారు 15 వేల మంది భక్తులకు ఆశ్రయం కల్పించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆనవాయితీ ప్రకారం జగన్నాథుడు సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి గుండిచా మందిరానికి మూడు వేర్వేరు రథాల్లో చేరుకుంటారు. ఆషాఢ శుక్ల పక్షమి హరిశయన ఏకాదశి రోజున నిర్వహించే అపురూప ఘట్టం కోసం లక్షలాది మంది ఎదురు చూస్తుంటారు. ఆ రోజుల పెద్ద మొత్తంలో రైళ్లు నడపాలని అధికారులు భావిస్తున్నారు.

## నా మరణానంతరం 'గేట్స్'కు విరాళాలు ఉండవు

### ప్రపంచ కుబేరుడు వారెన్ బఫెట్



**వాషింగ్టన్, జూన్ 30:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన వారెన్ బఫెట్ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌కు పెద్ద మొత్తంలో విరాళాలు ఇస్తూ వస్తున్నారు. ఇటీవల కూడా రూ. కోట్ల విలువైన షేర్లను కేటాయించారు. అయితే, తాను చనిపోయిన తర్వాత ఆ విరాళాలు ఉండవని చెప్పారు. వాటిని తన ముగ్గురు కుమారులు నిర్వహిస్తారని, ఇందుకు సంబంధించి వీలునామాలో మార్పులు చేసినట్లు తాజా నివేదిక వెల్లడించింది. 'నా మరణం తర్వాత బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు డబ్బులు రావు. నా పిల్లలకు వీటిని నిర్వహించగల సామర్థ్యం ఉందని విశ్వసిస్తున్నా' అని వారెన్ బఫెట్ తన వీలునామాలో పేర్కొన్నారు. ఇప్పటికే వారు వేర్వేరు దాతృత్వ సంస్థలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన మరణానంతరం ఆ వారసత్వాన్ని కొనసాగిస్తారని అన్నారు. సంపదలో 99శాతం తన కుటుంబానికి చెందిన నాలుగు దాతృత్వ సంస్థలతోపాటు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు కేటాయించినట్లు బఫెట్ గతంలో వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను వీలునామాలో పేర్కొన్నారు. అయితే, వీలునామాను ఇప్పటికే పలుమార్లు సవరించిన ఆయన.. తన మరణానంతరం గేట్స్ ఫౌండేషన్‌కు వాటిని నిలిపివేయనున్న విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో బఫెట్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి మాత్రం బిల్‌గేట్స్ సంస్థకు విరాళాలు కొనసాగుతాయన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంవిఎ కూటమి సంయుక్తపోటీ!

**పూణె, జూన్ 30:** మహారాష్ట్ర అసెంబ్లీకి వచ్చే అక్టోబరులో ఎన్నికలు జరగనున్నందున అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎంవిఎ కూటమిగా ఏర్పడి పోటీచేస్తుందని నేతలుప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ, శివసేనథాకరేపార్టీ, ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీలు సంయుక్తంగా కలిసి పోటీచేస్తామని ప్రకటించారు. పవార్ కూడా అదే రీతిలో స్పందిస్తూ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో చిన్నపార్టీల శ్రేయస్సును పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉందని, 2024 లోక్‌సభ ఎన్నికల్లోప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారని అసెంబ్లీలోకూడా ప్రజాప్రయోజనాలు పరిరక్షించేందుకు ఎంవిఎ కూటమి మళ్లీ పోటీచేస్తుందని ప్రకటించారు. గతంలో 2019 నవంబరునుంచి 2022 జూన్ వరకూ ఎంవిఎ కూటమి పార్టీప్రభుత్వం ఏర్పాటు చేసింది. తదనంతరం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోజరిగిన తిరుగుబాటుతో బిజెపి షిండే వర్గం కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. రాష్ట్రంలో మార్పు అనివార్యం అని అందుకు ప్రతిపక్షాలు ఆబాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని పవార్ అన్నారు. మహాభారతంలో అర్జునుడు ఒకచేపను ఎలా గురిపెట్టాడో ఇపుడు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై నే మాకళ్లన్నీ గురిపెట్టి ఉన్నాయని అన్నారు. థాకరే మాట్లాడుతూ సీట్ల వాటాలు ఇవన్నీ కూడా సమీపించే కొద్దీ చర్చలు జరుగుతాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్సీపీ ఎస్‌పీ, శివసేన యుబిటి, కాంగ్రెస్ పార్టీలపట్ల ఆదరణ పెరిగిందని ఈ మూడు పార్టీల తరహా లోనే వామపక్ష పార్టీలు, రైతులు, కార్మికుల పార్టీ కూడా మాతోనే ఉన్నాయని, వాటికి మేం లోక్‌సభలో సీట్లు ఇవ్వలేకపోయామని, ఇపుడు ఈ పార్టీలను కూడా తమలో భాగంచేసు కోవా లని, అందుకే వారినిసైతం కూటమిలోకి ఆహ్వా నిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈచిన్నపార్టీలతోకూడా కలిసి వెళతామన్నారు. రాష్ట్రబడ్జెట్‌పై స్పందించిన శరద్‌పవార్ ఖాళీ జేబుతో మార్కెట్‌లోకి వెళితే ప్రయోజనం ఏముంటుందని, ఇది కేవలం కొద్దిరోజులకేనని వాస్తవాలు మీకే తెలుస్తాయని అన్నారు.

PUBLIC SUMMONS
IN THE COURT OF HON'BLE 2ND ADD. CIVIL JUDGE, AHMEDABAD (RURAL) AT. OLD HIGH COURT BUILDING BLOCK B ROOM NO.20, NAVRANGPURA, AHMEDABAD

SMST R No. 151/2017
Plaintiff Advocate : M. M. Shah

**Plaintiff (s):**
**M/S. ACULIFE HEALTHCARE PRIVATE LIMITED.**
**Address- REG. OFFICE:** COMMERCE HOUSE -V, BESIDES VODAFONE HOUSES, PRAHLADNAGAR CORPORATE ROAD, AHMEDABAD-380051
**Versus**
**Defendant (s) :**
**PAVANI PHARMA AND SURGICALS THROUGH ITS PROPRIETOR MR. PALLAKILA RAVI**
**Address:** 32-34-59, MASJID STREET, DIST. KRISHNA, VIJAYWADA-520004, ANDHRA PRADESH, INDIA.
**Suit Valued at Rs. 129442/- for recovery**

WHEREAS you the defendant is hereby informed that summons issued by the Hon'ble Court/RPAD has been returned Unserved and you wherebouts are not known hence this summons is published as per order.
Whereas The plaintiff above named has instituted a suit against you under Order XXXVII of the Code of Civil Procedure, 1908 for Rs. 129442/- and interest, you are hereby summoned to cause an appearance to be entered for you, within Ten days from the publication hereof, in default whereof the plaintiff will be entitled, after the expiration of the said period of ten days, to obtain a decree for any sum not exceeding the sum of Rs. 129442/- and the sum of Rs. 129442/- for costs, together with such interest, if any, as the Court may order.
If you cause an appearance to be entered for you, defendant above named the plaintiff will thereafter serve upon you a summons for judgement at the hearing of which you will be entitled to move the Court for leave to defend the suit.
Leave to defend may be obtained if you satisfy the Court by affidavit or otherwise that there is a defence to the suit on the merits or that it is reasonable that you should be allowed to defend.
Given under my hand and seal of the Court, this 03rd day of May, 2024.

Order By
**(H. G. Rathod)**
Registrar,
Principal Senior Civil Court,
Ahmedabad (Rural),
At. Navrangpura,
Ahmedabad

Prepared by
**(B. C. Makwana)**
Assistant

Checked by
**(S. D. Suthar)**
Superintendent

# అయోధ్యలో రామ్‌పథ్ రోడ్డుకు భారీ గుంతలు



**లక్నో,జూన్ 30:** అయోధ్యలో రూ.311 కోట్ల ఖర్చుతో నిర్మించిన రామ్‌పథ్ ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడ కుంగిపోతోంది. రామమందిరానికి దారితీసే 14 కిలోమీటర్ల ఈ వలయాకార రహదారిపై ఆలయ గేటుకు అరకిలోమీటరు దూరంలోనే ఒక మీటరు వ్యాసార్థం కలిగిన గొయ్యితోపాటు ఆలయానికి 1.5 కిలోమీటర్ల దూరంలో ఆరుమీటర్ల వ్యాసార్థంతో మరో రెండు భారీ గోతులు ఏర్పడ్డాయి. ఇక అయోధ్యధామ్ రైల్వేస్టేషన్‌లో నిర్మించిన 40 మీటర్ల పొడవైన ప్రహరీ సైతం కుప్పకూలింది. పలు ఇళ్లతోపాటు ప్రభుత్వ కార్యాలయాలను వాననీరు ముంచెత్తింది. పట్టణంలో కొత్తగా ఏర్పాటుచేసిన డ్రైనేజి వ్యవస్థ ధ్వంసం అయిందని, ఆలయ నిర్మాణానికి ముందు ఇలాంటి సమస్యలు ఎప్పుడూ లేవని స్థానికులు చెపుతున్నారు. రాజకీయ లబ్ధికోసం ప్రభుత్వం హడావిడిగా నిర్మాణాలు పూర్తిచేయడమే దీనికి కారణమని ఆరోపిస్తున్నారు. కాగా పలు ప్రాంతాల్లో రోడ్డు కుంగిపోయిననేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈ పనుల కోసం రోడ్లను దిగ్బంధించడంతో యాత్రీకులు అవస్థలు పడుతున్నారు. రోడ్లనిర్మాణంపరంగా విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరుగురు మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేసింది. మరోవైపు భారీ వర్షాలతో రామమందిరం గర్భగుడిపైకప్పు లీకయిందని ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రదాస్ ఇటీవలే ఆరోపించిన సంగతి తెలిసిందే. అయోధ్య రామమందిరం నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు బిజెపిపై విరుచుకుపడ్డారు. ప్రార్థనా స్థలాలు కూడా బిజెపికి దోపిడీ వనరులుగా మారాయని యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు కూడా.

# ఆరోగ్యరీత్యా నువ్వు పోటీచేయకపోవడమే మంచిది

## జో బైడెన్‌కు బాల్యస్నేహితుడు జేపారిని లేఖ

**వాషింగ్టన్,జూన్ 30:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆరోగ్యరీత్యా బైడెన్ పోటీచేయకపోవడమే మంచిదని ఆయన బాల్యస్నేహితుడు ప్రముఖ రచయిత జెపారిని స్పందించారు. ఆయన రాసిన బహిరంగ లేఖ సిఎన్‌ఎన్ ఒపినియన్ పేజీలో ప్రచురించారు. అమెరికాలో చాలా కొద్దిమంది నాయకులు విశాల హృదయాన్ని మితవాద భావాలనుకలిగి ఉన్నారని వారిలో బైడెన్ కూడా ఉంటారన్నారు. కానీ ఇపుడు నువ్వుకూడా నాలాగా చాలా ముసలాడివి అయి పోయావు. రోజంతా పనిచేసేందుకు బలవంతంగాశక్తిని కూడదీసుకోవాల్సి రావడం ఎలా ఉంటుందో నాకు తెలుసు అని మనకు వయసు పైబడిపోయింది. ఒకప్పుడు సహకరించినట్లుగా శరీరాలు ఇపుడు సహకరించవని ఒక్కోసారి ఉదయం లేవడానికి కూడా ఇబ్బంది పడిపోతామని అన్నారు. అట్లాంటాలో గురువారం హాజరయిన డిబేట్ చూసాకా నాకు ఏడుపొచ్చినంత పనైందని వేదికపైకి రావడానికే నువ్వు ఇబ్బంది పడడటం కనిపించిందన్నారు. వేదికపై నువ్వు తడబడడం అయోమయంగా చూడటం నాకు స్పష్టంగా అర్థమైందని, నువ్వు ఎప్పటివాడివో నీలో గట్టిదనంలేదు. పెళుసు బారిపోయావు. నీ పరిస్థితి చూసాక నాకు తెలియకుండానే ఏడ్చేశానని అన్నారు. నీకోసం దేశం కోసం కన్నీరుపెట్టానని జేపారిని తన బహిరంగ లేఖలో వెల్లడించారు.



1-7Pg6exHMNWJQE.qxd:1-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:03 AM Page 1



# తిరుమల సమాచారం

## టిటిడి ఇఓ శ్యామలరావు ప్రత్యేక చొరవ
## 2023-24 టిటిడి బోర్డు నిర్ణయాలు వెబ్‌సైట్లో



**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు ధార్మికసంస్థలో ప్రక్షాళన చేసే దిశగా అడుగులేస్తున్నారు. ఇప్పటికే భక్తుల సౌకర్యాల కల్పన దిశగా మెరుగైన చర్యలు తీసుకున్న ఆయన తాజాగా 2023-24 మధ్యకాలంలో టిటిడి ధర్మకర్తలమండళ్ళు తీసుకున్న నిర్ణయాలను వెబ్‌సైట్లో పెట్టకపోవడం వెనుక ఆరోపణలతో ఆయన స్పందించారు. 07-08-2023 నుండి 11-03-2024 వరకు ధర్మకర్తలమండలి సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను ప్రస్తుతం టిటిడి వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయించారు. ఈ విషయంగా ఇఒ శ్యామలరావు టిటిడి అధి కారులపై తీవ్ర ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యాలపై, అభివృద్ధి పనులపై తగిన నిర్ణయాలుతీసుకున్న అంశాలకు సంబంధించి మరింత పారదర్శకత పాటించేలా చూడాలని సూచించారు. కదలిన టిటిడి యంత్రాంగం ఆదివారం ఉదయానికి టిటిడి ధర్మకర్తలమండళ్ళు నిర్ణయాలను వెబ్‌సైట్లో ఉంచారు.

**క్యూకాంప్లెక్స్‌లలోని భక్తులకు అన్నప్రసాదాలు**

ఏడుకొండలవాడా వేంకటరమణా... గోవింద.... ఆపదమొక్కులవాడా అనాధరక్షకా గోవిందా అంటూ తిరుమలకు వచ్చిన భక్తులు దర్శనం కోసం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ లలో వేచివుండే సమయంలో అన్నప్రసాదాలు అందించే వారే లేకపోయారు. గతంలో భక్తులకు కంపార్టుమెంట్లలో నిరంతరాయంగా రుచిగా అన్నప్రసాదాలు అందించేవారు. గత ఐదేళ్ళలో ఈ విధానంలో లోపభూయిష్టంగా తయారైంది. దీనిపై భక్తులు అనేకమార్లు ఆందోళన కూడా చేశారు. తమ నిరసన తెలిపారు. అయినా టిటిడి అధికారుల్లో మార్పు రాకపోయింది. తాజాగా రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలన మొదలవడంతో టిటిడిలో ప్రక్షాళన చేస్తానని హామీ ఇచ్చారు.ఆ మేరకు టిటిడి ఇఒగా పనిచేసిన ఏవి ధర్మారెడ్డిని తప్పించారు. ఆ స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి జె,శ్యామలరావును నియమించారు. ఆయన టిటిడిపై, భక్తుల సౌకర్యాలపై, జరుగుతున్న లోపాలపై తొలిరోజు నుండి అవగాహనతో, పట్టుకలిగి ఉండేలా కలియతిరుగుతూ విషయాలు తెలుసుకుంటున్నారు. తదనుగుణంగా భక్తుల సౌకర్యాలపై అవగాహనతో ముందుకు కదులుతున్నారు. ఇందులో భాగంగా తొలి అడుగు కిలోమీటర్లు దూరం వ్యాపించిన క్యూలైన్లు కుదింపు, భక్తులకు సంతోష దర్శనం, తాజాగా వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో రుచికరంగా అన్నప్రసాదాలు భక్తులకు అందించే ప్రక్రియ మొదలుపెట్టారు. క్యూలైన్లలో ఉండే భక్తులకు ప్రత్యేకించి పిల్లలు, అనారోగ్య కారణాలతో బాధపడే వారికి ,వృద్ధులకు ఈ మహాప్రసాదం అందించడం మొదలవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని ఇలాగే నిరంతరాయంగా కొనసాగించాలని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ యేడాది గోవిందునికి నవరాత్రి బ్రహ్మోత్సవాలే

## అక్టోబర్ 4 నుండి 12వరకు వాహనసేవలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవమ్ మాత్రమే నిర్వహించనున్నారు. నవరాత్రిబ్రహ్మోత్సవాల పేరుతో తొమ్మిదిరోజులు జరిగే ఈ ఉత్సవాలు అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగవైభవంగా చేపట్టనున్నారు. సాధారణంగా అధికమాసం వస్తే రెండుదఫాలు (సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌మాసంలో, నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ మాసంలో) నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడాది ఒకేబ్రహ్మోత్సవమ్ జరుగుతుంది. అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాల కార్యాచరణను టిటిడి ఖరారుచేసింది. భగవంతుని వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు రూపొందించనున్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు ప్రణాళికలు రూపొందించే దిశగా చూడనున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దు ఉంటుంది. నవరాత్రి బహ్మోత్సవాలకు తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 3వతేదీ సాయంత్రం అంకురార్పణం, 4న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి.



**వాహనసేవల వివరాలు**

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| అక్టోబర్4 శుక్రవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| అక్టోబర్ 5 శనివారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 6 ఆదివారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 7 సోమవారం | కల్పవృక్షవాహనం | సర్వభూ పాలవాహనం |
| 8 మంగళవారం | మోహనీఅవతారం | గరుడ వాహనం |
| 9 బుధవారం | హనుమంతవాహనంస్వర్ణరథం(సాయంత్రం) | గజవాహనం |
| 10 గురువారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 11 శుక్రవారం | రథోత్సవం | అశ్వవా హనం |
| 12 శనివారం | పల్లకీ ఉత్సవం, చక్రస్నానం | ధ్వజావరోహణం |

# కుటుంబ కలహాలతో తల్లీబిడ్డల ఆత్మహత్య

**సోమల, జూన్ 30, ప్రభాతవార్త:** కుటుంబ కలహాలతో ఓ యువతి తన ఇద్దరి బిడ్డలతో సహా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తూరు జిల్లా సోమల మండలం ఆవులపల్లి పంచాయితీ పత్రపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చెందిన వెంకటరామయ్య కుమార్తె రాణిని (26) ఏడు సంవత్సరాల క్రితం రాయలపేటకు చెందిన దిలీప్ అనే వ్యక్తితో వివాహం చేశారు. వారికి ఇద్దరు పిల్లలు కలిగారు. పిల్లలతో కలిసి రాణి గంగ జాతర కోసం శనివారం సాయంత్రం పత్రపల్లికి వచ్చింది. ఆదివారం ఉదయం బిడ్డలతో కలిసి పొలంకు వెళ్లిన రాణి బిడ్డలతో కలిసి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. పెద్ద కుమార్తె హిమ శ్రీ(6), రెండవ కుమార్తె జ్యోతి (3) సంవత్సరాలు బిడ్డలు మృతి చెందడం పై గ్రామంలో విషాదం నెలకొంది.

ఎంత కష్టం వస్తే ఆ తల్లి ఇద్దరు బిడ్డలతో సహా ఆత్మహత్యకు పాల్పడిం దోనని గ్రామ ప్రజలు విలపించడం కనిపించింది.

# వన్డే టెస్ట్‌క్రికెట్‌లో రోహిత్, కోహ్లీ జట్టును విజయపథంలో నడిపించాలి

## మాజీక్రికెటర్ గౌతమ్‌గంభీర్

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** వన్డే టెస్ట్‌క్రికెట్‌లో రోహిత్, కోహ్లీ ప్రత్యేక పాత్రలను పోషించి జట్టును విజయపథంలో నడిపిస్తారని అశిస్తున్నానని మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ అన్నారు. ప్రపంచకప్ సాధించిన తరువాత రోహిత్‌శర్మ, కోహ్లీ టి 20కి రిటైర్డ్‌మెంట్ ప్రకటించడం చాలా సముచితమన్నారు. టి 20 ప్రపంచకప్ విజయంతో 140కోట్లమంది భారతీయులు గర్వపడేలా చేశారని, టీమ్ ఇండియాకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన గంభీర్ ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



ఆలయం వెలుపలకు వచ్చిన ఆయనతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.



## గత ప్రభుత్వ అవకతవక నిర్ణయాలతో అన్ని రంగాలు నిర్వీర్యం
## హామీలు నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తాం, శ్రీవారి సేవలో సమాచార మంత్రి పార్థసారథి

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వం హయాంలో కొన్ని అవకతవక నిర్ణయాలతో, దురాలోచనలతో ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో నిర్వీర్యమైపోయిందని రాష్ట్రసమాచార, పౌరసంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. గత ఐదేళ్ళలో రాష్ట్రం ఎదుర్కొన్న కష్టనష్టాల నుండి గట్టెక్కించి, రాష్ట్రప్రజలకు,రైతులకు, మహిళలకు మంచి భవిష్యత్తు నివ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటుతో పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, ఉపాధి పరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ప్రణాళికలు సిద్దం చేస్తున్నామన్నారు. ఇందుకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహం, ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు తన మొదటి సంతకంలోనే ఐదు హామీలు నెరవేర్చారన్నారు. జులై 1వతేదీ(నేడు)ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్‌ను 4వేలరూపాయలు, దివ్యాంగుల ఫెన్షన్‌ను 15వేల రూపాయలు, తదితర ఫెన్షన్లు మొత్తం 65లక్షలు మందికి 4,500కోట్ల రూపాయలు లబ్ధిని ప్రజలందరికీ ఇంటివద్దకే వెళ్ళి ఇచ్చే కార్యక్రమం మొదలవుతుందని చెప్పారు. రాష్ట్రప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన అందించే దిశగా తగిన శక్తిని ఇవ్వాలని, రాష్ట్రప్రజలను ఆశీర్వదించాలని ప్రార్థించినట్లు మంత్రి పార్థ సారథి తెలిపారు.ఆదివారంఉదయం కుటుంబంతో కలిసి తిరుమలకు వచ్చిన మంత్రి ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భక్తులే భగవంతుడుగా సేవలందించాలి: ఇఓ నాగేశ్వరరావు

## ఇఓ ఉద్యోగ విరమణ సభలో వక్తలు

**శ్రీకాళహస్తి, జూన్ 30 ప్రభాతవార్త:** దేవాలయాలకు వచ్చే భక్తులే భగవంతులుగా వారి సేవలే పరమావధిగా సిబ్బంది పని చేయాలని, దేవాలయాల్లో పని చేసే భాగ్యం అందరికి దక్కదని ఆ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒనాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ ప్రతి భక్తుని సహాకారంతోనే దేవాలయాలు నడుస్తున్నాయని కాబట్టి వారిని భగవంతులుగా భావించాలన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారిగా ఆరునెలలు పని చేసిన ఎస్‌వి నాగేశ్వరరావు ఆదివారం ఉద్యోగ విరమణ చేసారు. ఆయనకు తిరుపతి జిల్లా ఏపి ఎన్‌జిఓ సంఘం సన్మాన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ సభకు ఏపి పంచాయతీరాజ్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు సంఘం తరపున దుశ్శాలువతో సత్కరించారు. భారీపూల మాలలతో ముంచెత్తారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒగా ఆరునెలల పాటు బాధ్యతలు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ చేసిన నాగేశ్వరరావు పని చేసిన ప్రతి చోటా ప్రసంశలందుకున్నారు. అభివృద్దియే అజెండా పని చేసారని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చొరవ ఆయనను అభినందిం పజేసిందన్నారు. రెవెన్యూ శాఖలో ఆర్‌డిఓగా పని చేసిన ఆయన డిఆర్‌ఓగా పదోన్నతి పొందారన్నారు. కొంత కాలం ఉమ్మడి చిత్తూరుజిల్లా సిఇఓగా పని చేసిన ఆయన అమరావతిలో డిఆర్‌గా ఉంటూ శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని సేవా భాగ్యం లభించగా ఇక్కడకు వచ్చి ఆరు నెలల పాటు సేవలందించారన్నారు.ఆయన హయాంలో వివాదాలకు అతీతంగా పని చేసాం న్నారు. శివయ్య సన్నిధానంలో ఉద్యోగ విరమణ చేయటం ఆయన పూర్వ జన్మ సుకృతమన్నారు.



ఉద్యోగ విరమణ చేసిన ఎస్‌వి నాగేశ్వరరావును సత్కరించిన ఏపి ఎన్‌జిఓల సంఘం అధ్యక్షుడు చెంచురత్నంయాదవ్ తదితరులు

**ఇక్కడ పని చేయటం అదృష్టం: ఉద్యోగ విరమణ సాధారణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే భాగ్యం ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుడు కల్పించటం తన అదృష్టం అని కార్యనిర్వాహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు అన్నారు.ప్రభుత్వంలో కొలువు చేయటం ఉద్యోగ విరమణ చేయటం సర్వసాధారణం అన్నారు.తాను ఇక్కడ స్వల్ప కాలం పని చేసినా మహాశివరాత్రి నిర్వహించే భాగ్యం కల్గిందన్నారు.తాను పని చేసిన కాలంలో ఉద్యోగుల సహకారం మరువరానిదన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏపి ఉద్యోగ సంఘాల నాయకులు అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్,కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు భాస్కర్, ఆనంద్‌బాబు, కమిటిసభ్యులు గోవిందస్వామి, రంగమనాయుడు, సురేష్, మునిశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి హుబ్లీ-గుంతకల్లు రైలు పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, జూన్ 30 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీల మధ్య తిరిగిన పాసింజర్ రైలు సర్వీసులను సోమవారం (నేటి) నుంచి పునరుద్ధరించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని హొస్పేట-బళ్లారి సెక్షన్‌లో రైలు మార్గం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 07337/08 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను తోరణగల్లు-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ పనులు పూర్తి కావడంతో హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 07337/08 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను సోమవారం నుంచి పునరుద్ధరించారు. ఈ రైళ్ల నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తిరుగుతాయని రాకపోకలలో ఎలాంటి మార్పులు లేవని తెలిపారు.

## ప్రజల ఆశలు నెరవేర్చటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, జూన్ 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలు నెరవేర్చటమే కూట మి ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని టిడిపి జాతీయ కోశాధికారి, ఎంఎల్‌ఏ శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) అన్నారు. సామాజిక పింఛన్ విధానానికి ఆధ్యుడు దివంగత ఎన్‌టి రామారావు పేరుతో ఎన్‌టిఆర్ భరోసాగా ఇక నుండి లబ్ధిదారుల ఇండ్ల వద్దనే సామాజిక పింఛన్ల పంపిణీ జూలై 1వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్ల పెంపు వలన ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్ల భారం పడుతుందన్నారు. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించారు. పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి బస్‌స్టేషన్ పక్కనగల స్మైల్ మల్టీస్పెషాల్టీ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ,ఇహెచ్ఎస్ సేవలను రాజగోపాల్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.

**విద్యుఘాతంతో వ్యక్తి మృతి:** జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం గ్రామంలో జగ్రిపోతుల యా కోబు అనే వ్యక్తి ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను మృతుని నివాసానికి వెళ్ళి నివాళులర్పించారు.



## విభజన హామీలు అమలుకు తెలుగురాష్ట్రాలు కలసి నడవాలి
## తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో హామీల అమలుకోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రెండు తెలుగురాష్ట్రాలు కలసి నడవాలని తెలంగాణా మంత్రి పొన్నంప్రభాకర్ పిలుపునిచ్చారు. తిరుమల శ్రీవారి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తిరుమలలో తెలంగాణా భక్తులు దర్శనాలకు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అలాంటి ఇబ్బందులు కొత్త ప్రభుత్వంలో తెలంగాణా భక్తులకు కలగకుండా చూడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాన్ కొండగట్టులో సాంప్రదాయంగా స్వాగతం పలికామని, దర్శనం ఏర్పాట్లుచేశామన్నారు.తెలంగాణా భక్తులకు తిరుమలలో అదే ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన నూతన ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తెలంగాణా మంత్రి పొన్నం అభినందనలు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో తిరుమల ఆలయంలోనికి చేరుకున్న పొన్నంప్రభాకర్ ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయఅధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలేశుని దర్శించిన శ్రీలంకమంత్రి విజయదశరాజపక్ష

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శ్రీలంక మంత్రి విజయదశ రాజపక్ష కుటుంబంతో కలిసి ఆదివారం సందర్శించారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# పుంగనూరులో ఎంపి మిధున్‌రెడ్డికు నిరసన సెగ

## పుంగనూరులోకి ఐదేళ్లు అనుమతించబోమని హెచ్చరిక, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆందోళన

**పుంగనూరు,జూన్ 30 ప్రభాతవార్త:** రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి పట్టణానికి రావడంను నిరసిస్తూ పుంగనూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఉదయంపట్టణంలో ఆందోళన చేపట్టారు. ఆదివారం ఉదయం పుంగనూరు నియోజకవర్గ వైకాపా నాయకులతో సమావేశం నిర్వహిస్తానని ఎంపి మిధున్‌రెడ్డి శనివారం ప్రకటించారు. దీంతో ఆదివారం ఉదయం కల్లా పట్టణంలో తెలుగుదేశంపార్టీ నాయకులు ఆందోళనకు సిద్దమయ్యారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పెద్ద ఎత్తున చేరుకున్న నాయకులు ఎంపి మిధున్, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి డౌన్‌డౌన్ అంటూ నిరసనలు వ్యక్తం చేశారు. వారు కనుక పట్టణంలోనికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈసందర్భంగా మదనపల్లి,చౌడేపల్లి మార్గాలలో రాకపోకలను అడ్డుకుని ఆందోళన చేశారు.దేశం నాయకుడు సయ్యద్‌సుహేల్ బాషా మాట్లాడుతూ పదేళ్లుగా పుంగనూరులో ప్రశాంతత లేకుండా చేసి, అన్నింటా అక్రమాలు,అవినీతికి పాల్పడిన పెద్దిరెడ్డి వ్యవహారాలపై దర్యాప్తు జరగాలన్నారు. ఐదువందల కుటుంబాలను నాశనం చేసి పోలీసు కేసులు పెట్టి దారుణంగా హింసించిన పెద్దిరెడ్డి, మిధున్‌రెడ్డిల వ్యవహారం ప్రజలు ఇంకా మరువలేదన్నారు. వారు పుంగనూరుకు చేసింది చాలని, ఇకపై వారు పుంగనూరుకు రాకుంటేనే ప్రజలు ప్రశాంతంగా ఉంటారన్నారు. పుంగనూరులో ఆందోళనకరంగా పరిస్థితులు ఉండడంతో తిరుపతి నుంచి మిధున్‌రెడ్డి రావడం సరికాదని పోలీసు వర్గాలు సమాచారం అందించాయని తెలుస్తోంది.దీంతో మిధున్‌రెడ్డిని పుంగనూరుకు వెళ్ళకుండా తిరుపతిలోని ఇంటిలోనే హౌస్ అరెస్టు చేసినట్లు తెలిసింది. అయితే ఈసందర్భంగా దేశం నాయకుడు సుహేల్ మాట్లాడుతూ మొన్నటి ఎన్నికలలో కొన్ని బూత్‌లలో పెద్దిరెడ్డి రిగ్గింగ్ చేసుకోవడంతోనే తృటిలో గెలవగలిగారని, పెద్దిరెడ్డి అక్రమాలపై తాము దర్యాప్తు కోరుతున్నట్లు ప్రకటించారు.



ఆదివారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

# పేదల ఇళ్లు కూల్చడం అమానుషం

## నేను బిజెపిలోకి వెళ్ళుతున్నానని దుష్ప్రచారం
## అరెస్టుకైనా,ప్రాణత్యాగానికైనా సిద్ధం
## రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి

**తిరుపతిరూరల్, జూన్ 30 ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ కొత్త సంస్కతికి తెరలేపడమే కాకుండా భౌతికదాడులు పాల్పడటమే కాకుండా, పేదల ఇండ్లు కూల్చడం దారుణమని రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేసారు. ఎన్నికల సమయంలో రాజకీయంగా పోరాడితే అందరం స్వాగతిస్తాం...కానీ పేదల ఇండ్లపై దాడులు చేయడం, భౌతికదాడులు చేయడం దారుణమని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పుంగనూరులో ఫ్యాక్షన్ సంస్కృతికి నెలకుందన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తల చేతులలో గాయపడిన వైసిపి నాయకులను, కార్యకర్తలపై భౌతిక దాడులకు గాయపడినవారిని పరామర్శించటానికి వెళుతున్న తనను పోలీసులు అడ్డగించడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులను స్పీకర్ దృష్టి తీసుకెళ్ళతానని తెలిపారు. ఆదివారం ముత్యాలరెడ్డిపల్లి, మారుతినగర్‌లో ఎంపి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మిధున్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 40శాతం ఓటర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసారని, వైకాపాకు ఓటు వేసినవారందర్ని రాష్ట్రం నుండి తరిమెస్తారా! అని ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పార్టీ మారాలని బెదిరింపులు, భౌతికదాడులు చేయించడం దారుణం అన్నారు. భవిష్యత్‌లో పుంగనూరుకు ఏలాంటి పరిశ్రమలు రాకుండా ఇలాంటి సంస్కృతికి పాల్పడుతున్నారని, ఇన్ని గొడవల నేపథ్యంలో ఎలక్ట్రిక్ బస్సుల ఫ్యాక్టరీ యాజమాన్యం సందిగ్ధంలో పడిందన్నారు. టిడిపి నాయకులు కొందరు బుద్ధిలేకుండా తాను బిజెపిలోకి వెళ్ళుతున్నట్లుగా దుష్ప్రాచారం చేస్తున్నారని ఎంపి మిథున్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. టిడిపి నేత చల్లా బాబును ఎన్నో సంవత్సరాలు చూస్తున్నాం కానీ ఇలాంటి సంస్కృతి ఎన్నడూ లేదన్నారు. చంద్రబాబునాయుడు ట్రాప్‌లో చల్లా బాబు పడరాదని సూచించారు. గతంలో పోలీసులపై చల్లా బాబు దాడి చేసి జైలుకు వెళ్ళిన సంగతిని గుర్తుచేసారు. రాంప్రసాద్‌రెడ్డి మంత్రి పదవి భద్రపరుచుకోవటానికి మాపై అరోపణలు, విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.



1-7P□g7exHMNWJQE.qxd:1-7P□g7exHMNWJQE.qxd 01/01/01 7:35 AM Page 1





ఆదివారం సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని

# పెనాల్టీకాదు..శిక్ష

**కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కొరడా**

**విజిలెన్స్‌తోపాటు శాఖాపరంగానూ చర్యలు**

**ఫిర్యాదులకు ప్రత్యేక టోల్‌ఫ్రీ సెంటర్**

**గుంటూరు జిల్లా కలెక్టర్, విజిలెన్స్ ఎస్పీకి కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని ఆదేశం**

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుల బలహీనతలపే ఆధానంగా చేసుకుని ధరలు పెంచేస్తున్నారని, విత్తనాల శాంపిల్స్ పరీక్షలు సకాలంలో జరగటం లేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నకలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగుమందులు అమ్మేవారిపై కఠిన చర్యలు అమలు చేయాల న్నారు. రైతు సంబంధిత సమస్యలకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ సంబందిత సమస్యలు, రైతులు ఇక్కట్లు తదితర అంశాలపై కలెక్టరేట్‌లో ఆదివారం కేంద్ర మంత్రి పెమ్మసాని వీడియో సమావేశంలో జిఆల్లలో సమీక్ష చేశారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో రైతాంగం నేడు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు. నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగుమందుల కారణంగా రైతులు ఆరుగాలం కష్టపడ్డ పంటను కోల్పోతున్నారని చెప్పారు. ఆ రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి పెమ్మసాని ఈసందర్భంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**డిస్‌ప్లే బోర్డుల జాడ ఏదీ?:**

విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి షాపుల ముందు ధరకు సంబంధించిన పట్టికల బోర్డు ఎందుకు ఉంచటం లేదని మంత్రి నాదెండ్ల అధికారులను ప్రశ్నించారు. ప్రతి షాప్‌లో ఎంత స్టాక్‌కొన్నారు? ఎంత స్టాక్ నిల్వ ఉంది.. ఏ స్థాయిలో అమ్మకాలు జరిగాయి? అన్న వివరాలు కూడా ఆ డిస్‌ప్లే బోర్డులో నమోదు చేయాలనానరు. కానీ అలా జరుగటం లేదన్నారు.



## ఉప ముఖ్యమంత్రి పవన్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

### జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా్లలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మూడు రోజుల పర్యటన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో జరుగు తున్న ఏర్పాట ్లను ఆదివారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఉప్పాడ తీర ప్రాంతంలో కోతకు గురవుతున్న ప్రదేశాలను సందర్శించారు. సూ రాడపేట గ్రామంలో ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెల్సు కు న్నారు. అదేవిధంగా గొల్ల్రప్రోలు హైవే పక్కన ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, సభా ప్రాంతాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెల్సు కున్నారు. పిఠాపురం శాసన సభ్యులుగా ఎన్నికైన కొణిదెల పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో జరుగుతున్న తొలి పర్యటన నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికా రులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాల న్నారు. సభా వేదిక వద్ద ఎటువంటి తోపులాట జరగకుండా సజావుగా జరిగేందుకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ క్రాంతు, జిల్లా మత్స్యశాఖ అధికారి కరుణాకర్, కాకినాడ ఆర్డీఓ కిషోర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# టిటిడిలో పంతం నెగ్గించుకోని ధర్మారెడ్డి!

## పదవీ విరమణ సమయంలో కొండకు రాలేకపోయిన వైనం

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రరక్షణ శాఖలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌కేడర్ చెందిన ఐడిఇఎస్ అధికారి ఏవి ధర్మారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఇఒగా పదవీవిరమణ సమయంలో తన పంతం నెగ్గించుకోలేకపోయారు. ఆయన తన పూర్తిస్థాయి పదవీకాలం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పాదాలచెంత నిర్వహించాలని ఆశించినా అది చివరకు కొన్ని కారణాలతో నెరవేరలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారడం, ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు రావడంతో టిటిడి ఇఒగా కొనసాగిన ధర్మారెడ్డిని జూన్ 10వతేదీ నుండి వారంరోజులపాటు సెలవుపై వెళ్ళేందుకు అనుమతించారు. ఆ తరువాత ఆయన సెలవును పొడిగించుకుని తన మకాం తిరుమలలోగాక హైదరాబాద్‌లోనే ఉన్నట్లు తెలిసింది. సాధారణంగా టిటిడి ఇఒ పోస్టుకు ఎంతో అనుభవం, సీనియర్ హోదా ఐఎఎస్ అధికారులను నియమించడం ప్రభుత్వం నిబంధనలు, అయితే గతంలో 2004లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో



కేంద్ర రక్షణశాఖ నుండి ధర్మారెడ్డిని తిరుమలకు ప్రత్యేక అధికారిగా పోస్టింగ్ ఇచ్చారు. ఆయన అప్పట్లో మూడు సంవత్సరాలుపాటు ప్రత్యేక అధికారి పాలనలో విధులు నిర్వహించినా ఆ సమయంలో టిటిడి డాలర్లు కుంభకోణం వెలుగుచూడటంతో ధర్మారెడ్డిని తప్పించారు. మళ్ళీ ఆయన టిటిడికి రావాలని ప్రయత్నాలు ఫలించలేదు. ఆ తరువాత తిరిగి 2019లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావడంతో ఆయన ఏకంగా ఏరికోరి ధర్మారెడ్డిని కేంద్ర సర్వీసుల నుండి మళ్ళీ రాష్ట్రానికి తెప్పించుకున్నారు. ఏకంగా టిటిడిలో తన ప్రాబల్యం పెంచుకునేలా అదనపు ఇఒ పేరుతో కొత్తపోస్టును సృష్టింపజేసి ఆ పోస్టులో ధర్మారెడ్డి నియమితులయ్యారు. రెండేళ్ళు ఇదే పదవిలో కొనసాగిన ఆయన టిటిడిలో తను చెప్పిందే వేదంగా,చేసిందే శాసనంగా పాలన సాగించారనేది ఉద్యోగుల్లో చర్చ. అయితే వైసిపి ప్రభుత్వంలో, జగన్ కుటుంబానికి మరింత సన్నిహితంగా మారారు. అప్పట్లో ఈ విషయాలపై ప్రతిపక్షాలు పెద్ద దుమారంరేపాయి. అయినా ఇఒగా బేఖాతర్ చేశారు. 2022లో టిటిడిఇఒ పోస్టులో ధర్మారెడ్డిని ఎఫ్ఎసిగా నియమించారు. గత రెండేళ్ళుగా ఆయన ఇఒగా కొనసాగుతూ వచ్చారు. ఆయన కొంతవరకు భక్తులకు సంతృప్తికర దర్శనమ్ అమలుచేయాలని భావించినా తన సన్నిహితులు, అనుచరులకు పెద్ద అందలం వేశారని ఆరోపణలు లేకపోలేదు. ఏకంగా దళారీ వ్యవస్థను నిర్మూలించే ప్రయత్నంలో కొంతవరకు దళారులను తిరుమలకొండ క్రిందకు దింపేసినా ఆయన వద్ద పనిచేసే వారిలో ఒకరిద్దరు తమ ఇష్టారాజ్యంగా వ్యాపారం చేసుకున్నారనేది బలమైన ఆరోపణలు. గత ఏడాది ఆగస్టులో టిటిడిలో ఆయన డిప్యూటేషన్ పదవీకాలం ముగిసినా ముఖ్యమంత్రి జగన్ ద్వారా మళ్ళీ కేంద్ర హోంశాఖ నుండి కొనసాగింపు తెచ్చుకున్నారు. తన చివరి సర్వీసు దేవుని పాదాలచెంత ముగించాలని తపన పడినా అది సాధ్యం కాలేకపోయింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ధర్మారెడ్డి గత ఇరవైరెండు రోజులుగా తిరుమలకు దూరంగానే ఉండటం కొసమెరుపు. చివరకు ఆయన శనివారమే పదవీవిరమణ చేయాల్సి ఉండగా ఆదివారం కూడా తిరుమలకు రాలేదు. ఇప్పటికే టిటిడి ఇఒగా జె.శ్యామలరావును రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నియమించి టిటిడిలో పాలన ప్రక్షాళన దిశగా పనిచేయిస్తున్న విషయం విదితమే.



ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న డా కొండారెడ్డి నరహరి వరప్రసాద్

## అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

### సిఎం చంద్రబాబుకు సచివాలయ ఉద్యోగుల వినతి

**విజయవాడ, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సచివాలయ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగుల సంఘం కోరింది. ఆదివారం గ్రామ వార్డు సచివాలయ ఉద్యో గుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎస్సి, ఎస్టి కమీషనర్ మాజీ సభ్యులు డా కొండారెడ్డి నరహరి వరప్రసాద్ పాల్గొనగా, సభాధ్యక్షుడుగా పాల్గొన్న గునిపే రాజేష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో 423 జిఒ జారీ చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిం దన్నారు. విఆర్వో గ్రేడ్ 2 లకు పదోన్నతినిచ్చి గ్రేడ్ 1 విఆర్ఓలుగా జీవో ఇచ్చినా అమలు చేయలేదన్నారు. యూనిఫాం ఏర్పాటు చేసి ప్రభుత్వఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు వేరువేరని భావన కల్పించింది. విధి నిర్వహణలో మరణించిన ఎనర్జీ అసిస్టెంట్లు కుటుంబాలకు న్యాయం చేయలేదన్నారు. వారికు టుంబీకులను మహిళా సంరక్షణ కార్యదర్శిగా విధుల్లోకి తీసుకున్నారని, వీరిని పోలీస్ డిపార్ట్ మెంట్లో విలీనం చేస్తున్నామనిచెప్పారు కానీ వీరిలో చాలామంది వయసురీత్యా హోం డిపార్ట్‌మెంట్లో చేయలేమని వేడుకున్నప్పటికి ఇచ్చిన విధులు నిర్వహించాల్సిందేనని గత ప్రభుత్వం చెప్పిందన్నారు. పెన్షన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేయాలని సచివాలయ ఉద్యో గులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ అజయ్ కుమార్ కోరారు. తమ అపరిష్కృత సమస్యలన్నింటిని నూతన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పరిష్కరిస్తారనే ఆశాభావంతో వున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

# కుప్పం రెస్కోలో పేరుకున్న బకాయిలు 150కోట్లు

**ప్రభుత్వశాఖల నుంచే 100 కోట్లు**

**వినియోగదారులు..రైతులు ఇతర బకాయిలు 50 కోట్లు!**

**వన్‌టైమ్ సెటిల్మెంట్ విధానంతో అంతో..ఇంతో వసూళ్లు వచ్చే ఛాన్స్**

**కుప్పం, జూన్ 30 ప్రభాతవార్త:** కుప్పం ప్రాంత రైతులు, ప్రజలకు విద్యుత్ సేవలు అందిస్తున్న కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో) పరిధిలో మొండిబకాయిలుపేరుకు పోయాయి.సంస్థ పరిధిలో మొత్తం పేరుకుపోయిన బకాయిలు దాదాపు 150.5కోట్ల రూపాయల మేర ఉంది. ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల నుంచే దాదాపు 100 కోట్ల దాకా విద్యుత్ బకాయిలు రెస్కోకు రావాల్సి ఉంది. అదేవిధంగా వినియోగదారులు, రైతులు, దేవాలయాలు, మసీదులు ఇతరత్రా వాటి బకాయిలు దాదాపు యాభై కోట్ల దాకా ఉందని సమాచారం. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల వీధి దీపాలు, నీటి ట్యాంకులు, నీటి సరఫరా తదితరాలకు సంబంధించి గత కొన్నేళ్లుగా బకాయిలు పేరుకుపోయాయి. 2022లో అప్పటి ప్రభుత్వం పంచాయతీలకు మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులలో విద్యుత్ బకాయిలు చెల్లించాలని పేర్కొంది. అప్పట్లో అంతో ఇంతో ఆదాయం వచ్చిన పంచాయతీలు కొంతమేర విద్యుత్ బకాయిలు చెల్లించాయని సమాచారం. తదనంతరం మరలా రెండేళ్లుగా పంచాయతీల్లో బకాయిలు చెల్లించలేని పరిస్థితి కొనసాగుతూ వస్తోంది. పంచాయతీల నిధులు దారి మళ్లడంతో పంచాయతీలు అప్పులపాలయ్యాయని సర్పంచులే ఆవేదన వ్యక్తం చేశారు. 2022లోనే ఒక్క కుప్పం మండలంలోని పంచాయతీలనుంచే రెస్కోకు 14 కోట్ల మేర బకాయిలు ఉండేవి. గత కొన్నేళ్లుగా ప్రభుత ్వ శాఖలు, కార్యాలయాలు చెల్లించాల్సి న బకాయిలు చెల్లించకపోవడంతో బకాయిల మొత్తం అంచెలంచెలుగా పేరుకుపోయింది. ఇక రెస్కో పరిధిలో సుమారు 34వేలమంది రైతులు విద్యుత్ సర్వీసులు కలిగి ఉన్నారు. వీటితో పాటు డొమెస్టిక్ సర్వీసులు, పరిశ్రమలకు సర్వీసులు ఉన్నాయి. వీరి ద్వారా సైతం కుప్పం రెస్కోకు దాదాపు 50 కోట్ల మేర బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ఇలా రెస్కో సంస్థకు 150 కోట్ల ఆదాయం రావాల్సి ఉన్న నేపథ్యంలో సంస్థకు రావాల్సి న బకాయిలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే కొంత పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉంది.

**వన్‌టైంసెటిల్మెంట్ విధానంతో వసూళ్లు అయ్యే అవకాశం :** కుప్పం రెస్కో పరిధిలో పేరుకుపోయిన బకాయిలు దాదాపు 150 కోట్ల మేర ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బకాయిలు, మొండిబకాయిల వసూళ్లకు సంబంధించి 'వన్‌టైం సెటిల్మెంట్' విధానం అమలు చేస్తే సంస్థకు రావాల్సి న అప్పులు అంతో ఇంతో వసూలయ్యే అవకాశాలు ఉన్నాయి. వన్‌టై ం సెటిల్మెంట్ విధానంలో ఒకో ్క దశలో ఉన్న అప్పులకు 'రాయితీ' సౌకర్యం కల్పిస్తే అటు వినియోగదారులు, ఇటు కొన్ని ప్రభుత్వ శాఖలు సైతం బకాయిలు చెల్లించే అవకాశాలు ఉంటాయి.

వెయ్యిరూపాయలు అంతకుపైబడి ఉన్న బకాయిలకు ఒక్కో దశలో ఒక్కో రాయితీ ఇస్తే మొండిబకాయిలు కొంత వసూలు కావడంతో పాటు సంస్థ ఆర్థికకష్టాలనుంచి కొంత కోలుకునే అవకాశం ఉంటుంది. మరి ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## జిఎంసిలో ఉద్యోగుల విరమణ సత్కారం

**అమరావతి, జూన్ 30, ప్రభావార్త ప్రతినిధి:** నగర పాలక సంస్థ నందుసుదీర్ఘకాలం పాటు వివిధ హోదాల్లో ఉత్తమ సేవలు అందించి, పదవీ విరమణ అయిన ఉద్యోగులను విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్ స్టాఫ్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధనయంలో పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని అసోసియేషన్ హాలులో జరిపారు. ముఖ్యఅతి థులుగా నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమి షనర్-2, మేనేజర్ బి.శ్రీనివాసరావు, అసోసి యేషన్ లీగల్ అడ్వయిజర్ రమణరెడ్డిలతో పాటుగా అసోసియేషన్ అధ్యక్షుడు దార రాంబాబు, సెక్రటరీ చలం తదితరుల పాల్గొని సేవలు గుర్తుచేశారు. కాగా నేడు పదవీ విరమణ పొందిన వారిలో చైన్‌మెన్ రామారావు, పగిడమ్మ, టైం స్కెల్ ఎస్.యం.ఆర్‌లను అతిథులుగా శాలువా కప్పి సత్కరించారు.

## పిఆర్సీ వ్యవహారంలో ఉద్యోగుల పక్షాన డి.శ్రీనివాస్ మద్దతు

### ఎన్నటికీ మర్చిపోలేను: టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి, ఉమ్మడి ఎపి రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ మరణం పట్ల సంతాపం తెలియ జేస్తున్నామని టిడిపి ఎమ్మెల్సీ,మాజీ ఎపి ఎన్జీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.అశోక్ బాబు పేర్కొన్నారు. డి. శ్రీనివాస్‌ఉద్యోగుల పక్షపాతి అని పేర్కొన్నారు. 2010 అక్టోబర్‌లో తాను ఎపి ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షునిగా ఉన్నపుడు 9వ పిఆర్సీ వ్యవహారంలో ఉద్యోగుల పక్షాన నిలబడి డి.శ్రీనివాస్ మద్దతు తెలపటం ఎన్నటికీ మర్చిపోలేనని తెలిపారు. నాటి రోశయ్య ప్రభుత్వం 38శాతం ఫిట్మెంట్ ప్రతిపాదించగా, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా 39 శాతం ఇవ్వాలని డి.శ్రీనివాస్ ఉద్యోగుల తరపున గట్టిగా వాదించారని అన్నారు. నాడు డి. శ్రీనివాస్ రోశయ్యతో మాట్లాడుతూ, నేనే గాని, ముఖ్యమంత్రి పదవిలో ఉంటే ఒక్క శాతం కోసం ఉద్యోగులు ప్రభుత్వాన్ని ఈ విధంగా బ్రతిమాలుకునే చేసేవాడినే కాదని ఆయన రోశయ్యతో చెప్పారని అన్నారు. దీంతో రోశయ్య నువ్వే ఈ కుర్చీలోన కూర్చొని ఆ 29 శాతం ఫిట్మెంట్ నువ్వే వారికి ఇవ్వు అని వ్యంగ్యంగా మాట్లాడారని అన్నారు.

## థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ: ఇలాంటివి నేనెప్పుడూ చూడలేదు

**ఓ పార్టీ కార్యాలయంలోకి మరో పార్టీ వాళ్లు వెళ్లడం సమంజసం కాదు**

**విసిల వ్యవస్థపై ఆరోపణలు సరికాదు**

**మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ**



**విజయనగరం, జూన్ 30 ప్రభాతవార్త ప్రతినిధి :** నాది థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ నా రాజకీయ చరిత్రలో ప్రజాప్రతినిధగా ఉన్నవాళ్లు రాజకీయ పార్టీల కార్యాలయాలంలోకి వెళ్ళడం, అక్రమ నిర్మాణం అని పరిశీలించి నిర్ధారించడం సరికాదు ఈ మాటలు అన్నది ఈ సుద్దులు చెప్పిందే ఎవరో కాదు. ఇంకెవరో కాదు సాక్షాత్తూ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశోక్‌గజపతిరాజు చాలా సీనియర్ నాయకులని కొనియాడారు. అలాంటి ఆయనే ఎప్పుడూ ఇతర పార్టీ కార్యాలయాల్లోకి అడుగు పెట్టలేదని పొగిడారన్నారు. అలాగే తాము కూడా వ్యవహరించాం మంటూ ఆత్మ స్తుతి చేసుకొచ్చారు. ప్రభుత్వం తమదేనని అధికారం ఉందని ఏది పడితే అదే చేకూడదని బొత్స సూక్తి ముక్తావళి వల్లించారు. వైసీపీ కార్యాలయాల నిర్మాణం అక్రమమైతే విచారణ చేయించే చర్యలు తీసుకోవచ్చు గాని ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి వందల మందిని వెంటబెట్టుకుని కార్యాలయాలను పరిశీలించే సంప్రదాయం మంచిది కాదని ఇటువంటిది మానుకోవాలని వాఖ్యానించారు. ఈ మధ్య కాలంలో రెండు మూడు ఘటనలు బాధ కలిగించాయన్నారు. అధికారంలోకి వచ్చిన టీడీపీ నాయకులు అత్యుత్సహంతో పార్టీ కార్యాలయాలను పరిశీలించడం వైస్ చాన్సలర్లపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. వైసీపీ కార్యాలయాలకు కొన్ని అనుమతులేవని దీనిపై వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసులు ఇచ్చారని బొత్స చెప్పుకొచ్చారు. వారం రోజుల్లో దానికి సమాధానం చెప్పిన తరువాత దానిపై అధికారులు నిర్ణయం తీసుకోవాలి గానీ, ఈలోపే ఎమ్మెల్యేలు, ఇతరులు వైసిపి కార్యాలయం చూసేందుకు వెళ్ళడం సరికాదన్నారు. వైస్ చాన్సలర్ల వ్యవస్థపై విమర్శలు తగదని విచారణ చేయించి చర్యలు తీసుకోవచ్చని సూచించారు. తాము ఇప్పటికీ మూడు రాజధానులకే కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

# 6 నుండి ఆషాఢం సారె సమర్పణలు

**19 నుండి శాకంబరి ఉత్సవాలు**

**6 నుండి వారాహి నవరాత్రోత్సవాలు**

**హైదరాబాద్ పాతబస్తీ బోనాలజాతరలో అమ్మవారికి దుర్గమ్మ పట్టువస్త్రాలు**

**ఇంద్రకీలాద్రి, జూన్ 30, ప్రభాతవార్త :** అమ్మల గన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో జూలై 6 నుండి ఆగస్టు 4 వ తేదీవరకు ఆషాఢమాసం సందర్భంగా ఆషాఢమాస పూజలు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆషాఢ మాసం సారె సమర్పించే కార్యక్రమాన్ని పలువురు భక్తులు, భక్తబృందాలు పాల్గొంటారన్నారు. దుర్గమ్మకు ఏటా నిర్వహించే శాకంబరి ఉత్సవాలను జూలై 19 నుండి 21 వరకు నిర్వహిస్తామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. 19వ తేదీ ఉదయం విఘ్నేశ్వర పూజతో శాకంబరి ఉత్సవాలుప్రారంభించి, 21న పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు. దుర్గమ్మకు గత 15 ఏళ్ళుగా బోనాలుసమర్పిస్తున్న భాగ్యనగర్



ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఒ కెఎస్ రామారావు

మహంకాళి దేవాలయం వారు ఈ సంవత్సరం జూలై 14వ తేదీన బోనాలు సమర్పిస్తారని ఇఒ తెలిపారు. హైదరాబాద్‌లోని పాతబస్తీలో నెలవైయున్న అమ్మవారికి బోనాల సందర్భంగా జరిగే జాతర ఉత్సవాల్లో పట్టువస్త్రాలను సమర్పిస్తున్నామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పిస్తామన్నారు. దుర్గమ్మ ఆలయంలో జూన్ 6 నుండి 15 వరకు నవరాత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ అమ్మవారికి వారాహి మంత్రములు, బృహద్ వారాహి, లఘు వారాహి, స్వప్న వారాహి, ధూమ్ర వారాహి, కిరాత వారాహి మరియు చండీ పారాయణలు, రుద్రపారాయణ, మంత్ర హోమములు, ఉదయం, సాయంత్రం మండపపూజలు, మంత్రపుష్పములు, నివేదనలు నిర్వహిస్తామన్నారు. 15న జరిగే పూర్ణాహుతితో కార్యక్రమం ముగిస్తామన్నారు.

**దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస్:** దుర్గమ్మను ఆదివారం ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మదర్శనం ఏర్పాటుచేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తులకు మ్యాంగోజ్యూస్ పంపిణీ:** దుర్గమ్మను దర్శించుకున్న భక్తులకు ఆదివారం మ్యాంగోజ్యూస్‌ను ఇఒ కెఎస్ రామారావు పంపిణీ చేశారు. విజయకృష్ణ ఆగ్రోఫుడ్ ప్రాసెసింగ్ ప్రై.లి.కు చెందిన ఆర్ లలితకుమారి ఈ మామిడి రసాన్ని భక్తులకు ఉచితంగా అందించారు.

## ఓపెన్ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ సెలక్షన్ టోర్నీ

**జగ్గయ్యపేట, జూన్ 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్2024 నేషనల్ సెలక్షన్ టోర్నమెంట్స్‌ను మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ప్రారంభించారు. జగ్గయ్యపేట పట్టణం లోని మున్సిపల్ ఇండోర్ స్టేడియం కమిటి ఆధ్వర్యంలో ఆదివారం ఈటోర్నమెంట్స్‌ను ప్రారంభించిన రఘురామ్ క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి విచ్చేసిన క్రీడాకారులు పోటీల్లో తలబడ్డారు. పోటీల అనంతరం విజేతలకు రఘురామ్ బహుమతులను ప్రధానంచేశారు. ఈసందర్భంగా క్రీడాకారులు రఘురామ్‌కు ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమాల్లో టిడిపి నాయకులు గింజుపల్లి రమేష్, కళ్యాణం సూర్యప్రకాష్, ఇండోర్ స్టేడియం మేనేజర్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మేడూరు సీతారామయ్య, ఏపి కిక్ బాక్సింగ్ సెక్రటరీ నరేంద్రాచారి, కృష్ణాజిల్లా అధ్యక్షులు వాకా భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు



కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్2024 నేషనల్ సెలక్షన్ టోర్నీని ప్రారంభిస్తున్న నెట్టెం రఘురామ్

# డిఎస్‌కు కన్నీటి వీడ్కోలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** మాజీమంత్రి డి.శ్రీనివాస్ అంత్యక్రియలు ఆదివారం నిజామాబాద్ బైపాస్‌రోడ్డు సమీపంలోని ఫామ్‌హౌజ్‌లో జరిగాయి. ఆయన అంత్యక్రియలకు ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు నిజామాబాద్‌లోని ప్రగతినగర్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు డిఎస్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమ యాత్ర, కంఠేశ్వర్, బైపాస్ రోడ్డుమీదుగా ఆయన వ్యవ సాయ క్షేత్రం వరకు సాగింది. అక్కడ అంత్యక్రియలకు అన్ని ఏర్పాట్లను ముందేచేసి ఉంచారు. ఈ అంతిమ యాత్రలో రాజకీయ పార్టీల నేతలు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు. అంతకుముందు నిజామాబాద్‌లోని నివాసంలో శ్రీనివాస్ పార్థివ దేహానికి సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం డిఎస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిసిసి చీఫ్‌గా, మంత్రిగా డిఎస్ సేవలు అందించారని తెలిపారు.పిసిసి అధ్యక్షుడుగా 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డిఎస్ ఎంతో కృషి చేశారని తెలిపారు. 2009లోనూ డిఎస్ సారధ్యంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చిందన్నారు. విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొంతకాలం పార్టీకి దూరమైనా పార్లమెంట్‌లో డిఎస్‌ను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించేవారని తెలిపారు. పదవులపై తనకు ఎప్పుడూ ఆశలేదని డిఎస్ అనేవారన్నారు. నిజామాబాద్ నుంచి బలహీన వర్గాల వారికి అవకాశం కల్పించిన డిఎస్సే అని కొనియాడారు. డిఎస్ చనిపోయినప్పుడు కాంగ్రెస్ జెండా తనపై కప్పాలని ఆయన కోరికను నెరవేర్చడానికే కాంగ్రెస్ జెండాను ఆయనపై కప్పామని తెలిపారు. ఇలా ఆయన చివరి కోరికను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే కాలనీలో ఆయన నివాసానికి పంపించి నెరవేర్చామన్నారు. కుటుంబ సభ్యులతో చర్చించి జ్ఞాపకార్థం ఏం చేయాలో డిఎస్‌ను గుర్తుపెట్టుకునే విధంగా నిర్ణయం తీసుకుంటుమన్నారు.ఒజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో డిఎస్ శనివారం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, రాజకీయ పార్టీ నాయకులు, అభిమానుల సందర్శనార్థం ఆయన పార్థివ దేహాన్ని నివాసంలో ఉంచారు. అనంతరం భౌతిక కాయాన్ని అంబులెన్స్‌లో నిజామాబాద్‌లోని నివాసానికి తరలించారు.



ఆదివారం వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన అంత్యక్రియలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు విహెచ్ తదితరులతోపాటు బిజెపి ఎంపి ఈటల రాజేందర్

1-7pg10.qxd:1-7pg10.qxd 01/01/01 6:30 AM Page 1






## ఛాంపియన్ జట్టుపై కోట్ల వర్షం

### టీమిండియాకు రూ.20 కోట్లు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ఛాంపియన్‌కు ప్రైజ్ మనీ మొత్తాన్ని భారీగా అందుకుంది. విశ్వ విజేత టీమిండియాకు 20 కోట్ల రూపాయలు దక్కాయి. ఈ 9వ ఎడిషన్‌కు మొత్తం 11.25 మిలియన్ యూఎస్ డాలర్ల (దాదాపు 93.50 కోట్ల రూపాయలు) మేర ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రైజ్ మనీగా ఉంచింది. ఇందులో వరల్డ్ కప్ ఛాంపియన్ అయిన భారత్ జట్టుకు 2.45 మిలియన్ డాలర్లు (20 కోట్ల రూపాయలు) బహుమతిగా అందించింది. టీ 20 వరల్డ్ కప్ చరిత్రలో ఛాంపియన్ జట్టుకు ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందచేయడం ఇదే తొలిసారి. ఇక రన్నరప్ జట్టు, అంటే ఫైనల్‌లో ఓడిన దక్షిణాఫ్రికా జట్టుకు 1.28 మిలియన్ డాలర్లు (10.64 కోట్ల రూపాయలు) దక్కాయి. దీంతో పాటు సెమీ ఫైనల్స్‌కు చేరిన ఇంగ్లండ్‌కు 6.5 కోట్ల రూపాయలు లభించాయి. అదే సమయంలో ఫైనల్స్‌కు చేరిన ఆఫ్ఘనిస్థాన్‌కు అదే మొత్తంలో ప్రైజు మనీ లభించింది. కాగా టోర్నీలో పాల్గొనే జట్టుకు కనీసం 2 కోట్ల రూపాయలు అందచేస్తారు. సెమీ ఫైనల్‌లో ఓడిన జట్లకు 6.54 కోట్ల రూపాయలు లభిస్తాయి. సూపర్-8 దశ నుండి నిష్క్రమించిన 4 జట్లుకు 3.17 కోట్ల రూపాయలు ఇవ్వనున్నాయి. 9,10,11,12 స్థానాల్లో అన్న జట్లకు 2 కోట్ల రూపాయలు, 13 నుండి 20వ ర్యాంక్‌లో నిలిచిన జట్లకు 1.87 కోట్ల రూపాయలు ఇస్తారు. సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మినహా తమ మ్యాచ్‌లలో గెలిచిన జట్లకు దాదాపు 26 లక్షల రూపాయలు అదనంగా ఇవ్వనున్నారు.

## తొలి ట్రోఫీతో ఎంటర్.. రెండో ట్రోఫీతో సెండాఫ్

### 17 యేళ్ల టీ 20 కెరీర్‌కు రోహిత్ గుడ్‌బై

### భారత్ క్రికెట్‌లో ముగిసిన ఒక శకం



**ఢిల్లీ:** విశ్వ విజేత టీమిండియా సారధి రోహిత్‌శర్మ 17 ఏళ్ల టీ 20 కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్ ఫస్ట్ టోర్నీ 2007లో జరిగింది. ఈ టోర్నీ మొదటి ఎడిషన్‌లో ధోనీ నేతృత్వంలోని టీమిండియా తొలిసారిగా వరల్డ్ కప్ సాధించింది. అప్పటి నుండి ఛాంపియన్ కోసం 2వ ఎడిషన్ నుండి 9వ ఎడిషన్ వరకూ నిరీక్షిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆ నిరీక్షణ ఫలించి టీ 20 వరల్డ్ కప్-2024, 9వ ఎడిషన్‌లో ప్రపంచ విజేతగా రోహిత్ శర్మ కెప్టెన్సీలోని టీమిండియా రెండో సారి నిలిచింది. అయితే టీ20 వరల్డ్ కప్-2007ల ప్రారంభమైన ఫస్ట్ టోర్నీ ఛాంపియన్‌గా టీమిండియా అవతరించి టైటిల్‌ను దక్కించుకోకా, ఆ జట్టులో తొలిసారిగా రోహిత్ శర్మ స్థానం సంపాదించి అంతర్జాతీయ టీ 20లో ఎంట్రీ ఇచ్చాడు. వరల్డ్ కప్‌లో టీమిండియా తరపున ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో రోహిత్ శర్మ ఆడాడు. అప్పటి నుండి ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ఇప్పటి వరకూ 9 ఎడిషన్లు జరిగాయి. ఈ 9 ఎడిషన్లలో నూ ఫస్ట్ నుండి ఇంత వరకూ రోహిత్ శర్మ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో టీమిండియా తరపున ఆడాడు. కాగా 2013 నుండి గత 11 ఏళ్లలో భార్ జట్టు ఒక్క ఐసీసీ టైటిల్ కూడా గెలవ లేదు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ కెప్టెనీసలో టీమిండియా జట్టు ఫైనల్‌కు చేరుకుంది. కానీ ఓడిపోయింది. ఇప్పుడు 2024 టీ 20 ప్రపంచ కప్‌లో, అదే రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా చరిత్ర సృష్టించి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. టీమిండియాను విశ్వ విజేతగా నిలిపిన తర్వాత హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అంతర్జాయ టీ 20లకు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చాడు. అంతకు ముందు విరాట్ కోహ్లీ కూడా ఈ మ్యాచ్ తర్వాత అంతర్జాతీయ టీ 20 నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఆలౌ రౌండర్ రవీంద్ర జడేజా కూడా అంతర్జాతీయ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంటే ఈ ఫార్మాట్‌లో భారత్‌కు ఇప్పుడు ఒక శకం ముగిసిందనేది అర్థమవుతోంది. ఇక అన్ని ఐసీసీ టీ 20 ప్రపంచ కప్‌లు ఆడిన ఏకైక భారత్ ఆటగాడు రోహిత్ శర్మ. అతను 2007 వరల్డ్ కప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆ తర్వాత ఇప్పుడు 2024లో అతని కెప్టెన్సీలో టీమిండియా టోర్నీని గెలుచుకుంది. అంటే 2007 వరల్డ్ కప్ ఛాంపియన్ సాధించిన టీమిండియా జట్టులో ఎంటరైన రోహిత్ శర్మ 2024లో కెప్టెన్‌గా టీమిండియాను నడిపించి మరోసారి వరల్డ్ ఛాంపియన్‌ను చేశాడు. ఈ దీంతోనే అంతర్జాతీయ టోర్నీలకు సెండాఫ్ చెప్పడం విశేషం. రోహిత్‌శర్మ తన లాంగ్ కెరీర్‌లో మొత్తం 159 టీ 20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 4,231 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధికంగా 5 సెంచరీలు చేసిన రికార్డు కూడా అతని పేరిట ఉంది. టీ 20 ఇంటర్నేషనల్‌లో రోహిత్ మొత్తం 32 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇప్పుడు ఈ చారిత్రక రికార్డుతో తన ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాడు.



## ప్రపంచ కప్‌లో హీరో హార్థిక్

### ట్రోలింగ్ చేసిన వారే ప్రశంసలు.. ఎమోషనల్ జర్నీ

**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9లో టిమిండియా ఛాంపియన్‌గా నిలవడం వెనుక హార్థిక్ పాండ్య కీలకమయ్యాడు. దీంతో ఇప్పుడు అతడే నిజమైన హీరో అంటూ అన్ని వైపుల నుండి ప్రశంలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ టీ 20 ప్రపంచ కప్‌లో భారత్ క్రికెట్ స్టార్, ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్యఎమోషనల్ జర్నీ చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. రోహిత్ శర్మ స్థానంలో ముంబై ఇండియన్ టీమ్‌కు కెప్టెన్‌గాపగ్గాలు చేపట్టిన హార్థిక్ తొలిమ్యాచ్‌నుండే ట్రోలింగ్‌కు గురయ్యాడు. ఓవైపు కెప్టెన్‌గా, మరోవైపు బ్యాటర్‌గా ఘోరంగా విఫలమవుతున్నాడని పెద్ద ఎత్తున, దారుణంగా ట్రోల్ చేశారు. చివరకు తన జట్టులోనే కొందరు సహాయ నిరాకరణ కూడా చేశారు. దీనికి తోడు వ్యక్తిగతంగా హార్థిక్ జీవితం అంత సాఫీగా లేదు. ఈ నేపథ్యంలో టీ 20 వరల్డ్ కప్-2024కు ముందు పాండ్య తీవ్ర ఒత్తిడిలో కనిపించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల విఫలం కావడంతో ఒక దశలో పాండ్యకు వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కడం అనుమానంగా మారింది. అయితే జట్టు యజమాన్యం అతని మీద నమ్మకం ఉంచడమే కాకుండా ఏకంగా వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించింది. దీంతో మరో సారి నెటిజెన్లు పాండ్యపై నెగెటివ్ కామెంట్స్ చేశారు. వైస్ కెప్టెన్సీ ఇచ్చి తప్పు చేశారనే ట్రోలింగ్స్ ఎదుర్కొన్నాడు. అయితే వీటన్నింటినీ దిగమింగి, ధైర్యంగా ఎదుర్కొంటూ తనపై చేస్తున్న విమర్శలు, కామెంట్లు, ట్రోలింగ్‌కు చెక్ పేట్టేశాడు. టీ 20 వరల్డ్‌కప్‌లో అదరగొట్టాడు. కీలక సమయంలో బ్యాటింగ్, బౌలింగ్‌లో తన సత్తా చాటుతూ ఆల్ రౌండర్ పదానికి న్యాయం చేశాడు. బౌలింగ్‌లో 4 ఓవర్ల కోటా పూర్తి చేసిన పాండ్య, బ్యాటింగ్‌లోనూ రాణజంచి భారత్ వరల్ కప్ గెలవడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ముఖ్యంగా సూపర్-8లో హార్థిక్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆఫ్గనిస్థాన్‌పై జరిగిన తొలి మ్యాచ్‌లో 24 బంతుల్లో 32 కీలకమైన పరుగులు చేశాడు. ఇక బంగ్లాదేశ్‌పై జరిగిన మాయచ్లఓ 27 బంతుల్లో 50 పరుగులు చేసి టీమిండియా భారీ స్కోర్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. బౌలింగ్‌లోనూ రాణిస్తూ 11 వికెట్లు పడగొట్టాడు. ఇక వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిపోయే దశలో క్లాసన్ వికెట్ పడగొట్టి మ్యాచ్‌ను యూ టర్న్ చేశాడు. ఇక చివరి ఓవర్లో మిల్లర్ లాంటి బ్యాటర్‌ను కంట్రోలు చేసి 16 పరుగులను డిఫెండ్ చేశాడు. భాతర్ విశ్వ విజేతగా నిలిచిన తర్వాత ఎమోషనల్ కంట్రోల్ చేసుకోలేక చిన్న పిల్లాడిలా గ్రౌండ్‌లోనే కంట తడి పెట్టుకున్నాడు.

## ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌లో భారత్‌కు పతకాల పంట



**ఢిల్లీ:** ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత రెజ్లర్లు అసాధరారణ ప్రతిభను ప్రదర్శించి పతకాల పంట పండించారు. జోర్డాన్‌లోని అమ్మన్ వేదికగా అండర్‌న-23 విభాగంలో జరిగిన ఈ టోర్నీలో భారత్ రెజ్లర్లు తమ సత్తా చూపించారు. ఈ టోర్నీలో పోటీ పడ్డ ముగ్గురు మహిళలు 3 బంగారు పతకాలు సాధించగా, గ్రీక్ రోమన్‌లో బరిలోకి దిగిన పురుష రెజ్లర్లు, రజత, కాంస్యాలతో మెరిశారు. మహిళల 50 కిలోల విభాగంలో మీనాక్షి స్వర్ణం సాధించగా, పుష్ప యాదవ్, ప్రియా మాలిక్ పసిడి పతకాలు దక్కించుకున్నారు. కాగా అండర్-17 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లర్లు 4 స్వర్ణాలు, 2 రజతాలు, 5 కాంస్యాలతో సహా 11 పతకాలతో ఆకట్టుకున్నారు. మొత్తం 4 స్వర్ణ పతకాలను సాధించడం ద్వారా భారత్ మహిళల జట్టు ఆధిపత్యం చెలాయించింది. 46 కేజీల విభాగంలో దీపాంషి, 53 కేజీల విభాగంలో ముస్కాన్, 61 కేజీల విభాగంలో రజనిత, 69 కేజీల విభాగంలో మాన్సీ లూథర్‌కు స్వర్ణ పతాకాలు లభించాయి. అలాగే 40 కేజీల మహిళల విభాగంలో రాజా బాలా, 55 కేజీల పురుషుల విభాగంలో సమర్థ్ గజానన్ మ్హాకవేకు రజత పతకాలు, పురుషుల రెజ్లర్లలో 65 కేజీల విభాగంలో ఆకాష్, 71 కేజీల విభాగంలో సచిన్ కుమార్, 48 కేజీల విభాంలో బికాష్ కచ్చప్‌కు కాంస్య పతకాలు లభించాయి.

## టెస్టు మూడో రోజు 232 రన్స్‌తో దక్షిణాఫ్రికా

### టీమిండియా దెబ్బకు విలవిల్లాడిన సఫారీలు

**ఢిల్లీ:** సొంత గడ్డపై జరుగుతున్న ఏకైక మహిళా టెస్టులో టీమిండియా బౌలర్లు దక్షిణాఫ్రికా బ్యాటర్లను నియంత్రించారు. ఇందులో భాగంగా భారత్ మహిళా జట్టు దెబ్బక దక్షిణాఫ్రికా బ్యాటర్లు విలవిల్లాడారు. కెరీర్‌లోనూ సంచలన బౌలింగ్‌తో పర్యాటక జట్టును కుప్పకూల్చింది. స్పిన్నర్ రానా విజృంభణతో సఫారీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 266 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం టెస్టు మూడో రోజు ఆదివారం ఫాలో ఆన్ ఆడిన దక్షిణాఫ్రికా జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. అయితే సునే లస్ 109 పరుగులతో సెంచరీ చేసి కదం తొక్కగా, లారా వోల్వార్డ్ 93 పరుగులు, కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. దాంతో ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 232 పరుగులు చేసింది. ఇంకా 105 పరుగులు వెనకబడి ఉంది. రెండో రోజు బ్యాటర్లు కొండంత స్కోర్ అందించగా, బౌలర్లు తమ ప్రతాపం చూపించారు. స్పిన్నర్ స్నేహ్ రానా (8/77) కెరీర్ బెస్ట్ స్పెల్‌తో దక్షిణఫ్రికా నడ్డి విరిచింది. దాంతో ఫాలో ఆన్ ఆడిన సఫరీలు రెండో ఇన్నింగ్స్‌లో పట్టుదల కనపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో అర్థ శతకంతో మెరిసిన సునే లస్ 109 పరుగులు చేసి మరోసారి దక్షిణాఫ్రికా జట్టుకు ఆపద్బాంధవురాలైంది. టీమిండియా బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న సునే సెంచరీతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది. ఆమె అండగా కెప్టెన్ లారా వోల్వార్డ్ 93 పరుగులతో నాటౌట్‌గా కీలక భాగస్వామ్యం నిర్మించింది. రెండో వికెట్‌కు 190 పరుగులు చేసిన ఈ జోడీని హర్మన్ ప్రీత్ విడదీసింది. ఆ తర్వాత ఆల్ రౌండర్ మరిజానే కాప్ 15 పరుగులతో నాటౌట్‌గాకు తోడు, లారాలు జాగ్రత్తగా ఆడారు. దీప్తి శర్మ రెండు క్యాచ్‌లు నేలపాలు




చేయడంతో బంతికి పోయిన ఈ ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. కాగా తొలి ఇన్నింగ్స్‌ను హర్మన్ ప్రీత్ కౌర్ సేన 603 వద్ద డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. సఫారీలను ఉతికేసిన ఓపెనర్ షఫాలీ వర్మ 205 పరుగులతో డబుల్ సెంచరీ చేసి రికార్డులు బద్దలు కొట్టింది. వన్డే సిరీస్‌లో రెండుసెంచరీలతో మెరిసిన స్మృతి మంధానా 149 పరుగులతో సుదీర్ఘ ఫార్మాంట్‌లోనూ సఫారీలను బాదేసింది. ఈ జోడీ 192 పరుగుల రికార్డు భాగస్వామ్యంతో బిత్తరపోయిన దక్షిణాఫ్రికా బౌలర్లను జెమీమా రోడ్రిగ్స్ 55 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 69 పరుగులు, రీచా ఘోష్ 86 పరుగులతో మరింత మైండ్ వాష్ చేశారు. క్రీజులో పాతుకుపోయిన ఈ ముగ్గురూ అర్థ సెంచరీలతో జట్టుకు కొండంత స్కోర్ అందించారు.

## లిస్టెడ్ కంపెనీల లాభాలు ఓకే..డివిడెండ్లు నో..

**ముంబై, జూన్ 30:** దేశీయ లిస్టెడ్ కార్పొరేట్లు గతేడాది (2023-24)కి డివిడెండ్లను ప్రకటించడంలో ఆచితూచి అడుగేస్తున్నాయి. దీంతో సగటున అంతకుముందుతో పోలిస్తే డివిడెండ్ చెల్లింపులు 4.7శాతం తగ్గింది. రూ.4.03లక్షల కోట్లను పంచిపెట్టాయి. అయితే 2022-23లో సరికొత్త రికార్డును లిఖిస్తూ చెల్లించిన రూ.4.23 లక్షల కోట్లతో పోలిస్తే తక్కువే. ఇక నికర లాభాల విషయానికి వస్తే గతేడాది వార్షికంగా 30శాతం వృద్ధితో రూ.14.75 లక్షల కోట్లను ఆర్జించాయి. ఇవి చరిత్రాత్మక గరిష్టం కాగా, 2022-23లో రూ.11.36 లక్షల కోట్ల నికర




లాభాన్ని సాధించాయి. కరోనా మహమ్మారి తదుపరి గత మూడేళ్లుగా దేశీయ కార్పొరేట్ లాభాలు రెండంకెల స్థాయిలో వృద్ధి చెందుతూ వస్తున్నాయి. దీంతో డివిడెండ్ చెల్లింపులు కూడా 2020-23 కాలంలో వార్షిక పద్ధతిన 29.5 శాతం చొప్పున ఎగశాయి. వార్షిక చెల్లింపులు 2023కల్లా 4.23లక్షల కోట్లకు జంప్ చేసింది. 2020లో ఇవి రూ.1.95లక్షల కోట్లు మాత్రమే. ఇదే కాలంలో మొత్తం లిస్టెడ్ కంపెనీల నికర లాభం దాదాపు 34శాతం దూసుకెళ్లాయి. అయినప్పటికీ గతేడాది లాభాల పంపకం డీలాపడడం విశేషం. గత మూడేళ్ల తో పోలిస్తే ఈక్విటీ డివిడెండ్ల చెల్లింపులు కొవిడ్-19కు ముందు తక్కువగానే నమోదయ్యాయి. 2017-20 కాలంలో లిస్టెడ్ కంపెనీల ఈక్విటీ డివిడెండ్ల పంపకం వార్షికంగా కేవలం 3శాతం వృద్ధిని అందుకుంది. దీంతో 2017లో నమోదైన రూ.1.78 లక్షల కోట్ల డివిడెండ్లు 2020 కల్లా రూ.1.95 లక్షల కోట్లకు మాత్రమే బలపడ్డాయి. ఇందుకు నికర లాభాలు నీరసించడం కారణ మైంది. 2017లో మొత్తం లిస్టెడ్ కంపెనీల నికరలాభం రూ.4.81లక్షల కోట్లుకాగా, 2020కల్లా రూ.4.75లక్షల కోట్లకు పరిమితమైంది. కాగా ప్రస్తుతానికి వస్తే గత ఐదేళ్లలో తొలిసారి వార్షికంగా డివిడెండ్ పేఔట్ రేసియో గతేడాది తగ్గింది. ఇది ఇంతకుముందు 2019లోనూ పేఔట్‌లో క్షీణత నమోదైంది. 2018లో రూ.1.87 లక్షల కోట్లు కాస్తా 2019లో రూ.1.85 లక్షల కోట్లకు బలహీన పడింది. గతేడాది లాభాలు, డివిడెండ్లు వ్యతిరేక దిశలో నమోదయ్యాయి. గత 9యేళ్లలోనే కనిష్టంగా డివిడెండ్ పేఔట్ నిష్పత్తి 27శాతానికి పరిమితమైంది. 2023లో ఇది 37శాతం కాగా, 2020లో ఆల్‌టైమ్ గరిష్టం 41శాతానికి చేరింది. సగటున పేఔట్ రేషియో నీరసించడానికి మార్కెట్ విశ్లేషకులు కొన్ని కారణాలను ప్రస్తావిస్తున్నారు. గతేడాది కొన్ని కీలక రంగాలలో కార్పొరేట్ ఆర్జన మందగించింది. దీంతో కొన్ని కంపెనీలు నగదును అంతర్గత వనరుల కోసం పక్కన పెట్టుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నిపుణులు తెలియచేశారు. పిఎస్‌యూ బ్యాంకులు, చమురు కంపెనీలు అధిక లాభాలను ఆర్జించగా, అధిక డివిడెండ్లు పంచే ఐటి, ఎఫ్‌ఎంసిజి తదితర రంగాలలో డిమాండ్ తగ్గింది.

## టెక్ కంపెనీల్లో కొనసాగుతున్న లేఆఫ్స్..

**న్యూఢిల్లీ, జూన్ 30:** దేశీయ ఐటి కంపెనీల్లో బయటకు తెలియకుండా చాలా తంతు కొనసాగుతోంది. దీంతో చాలా మంది టెక్కీలు ప్రభావితం అయ్యారని తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇది మిగిలిన టెక్ ఉద్యోగులను కూడా ఆందోళనల్లోకి నెట్టేస్తోంది. దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీలైన టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ సహా మొదలైన కంపెనీల వ్యాపారం ఆందోళనకర స్థాయిలకు దిగజారింది. కొత్త ప్రాజెక్టులు, పెద్ద ప్రాజెక్టులు లేకపోవడంతో ఉద్యోగుల తొలగింపులు గుట్టుచప్పుడు కాకుండా టెక్ కంపెనీలు 2023-24ఆర్థిక సంవత్సరంలో కొనసాగించాయి. గ్లోబల్ టెక్ కంపెనీల్లో తొలగింపుల మ్యాటర్ పెద్ద చర్చకు దారితీయగా, దేశీయ ఐటి కంపెనీల్లో ఇది సైలెంట్‌గా జరిగిపోయింది. గడచిన ఆర్థిక సంవత్సర కాలాన్ని పరిశీలిస్తే గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలు కూడా సిలికాన్ వ్యాలీలో భారీ ఎత్తున తమ ఉద్యోగుల తొలగింపులు చేపట్టాయి. దీంతో వేలాది మంది తమ ఉద్యోగులను కోల్పోయిన విషయం విదితమే.




ఆర్థిక మందగమనం, ఆటోమేషన్, కంపెనీల ఖర్చుల మదింపు తొలగింపులకు దారితీశాయని తెలుసోనతంది. ఇక్కడ గ్లోబల్ కంపెనీలు లేఆఫ్స్ బాహాటంగా చేపడుతుంటే, ప్రముఖ భారతీయ టెక్ కంపెనీలు వీటిని రహస్యంగా కొనసాగిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. తమకు అక్కర్లేదు అనుకున్న ఉద్యోగులను సదరు కంపెనీలు తొలగించడం లేదా వారిని రాజీనామా చేయాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దాదాపు 20వేల మంది టెక్ నిపుణులు ఉద్యోగాలను కోల్పోయినట్లు ఆల్ ఇండియా ఐటి అండ్ టెక్ ఎంప్లాయీస్ యూనియన్ అంచనా వేసింది. తగ్గింపుకు ముందు తమ కంపెనీలో ఇతర చిన్న ఉద్యోగాలను ఎంచుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. దీంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. అలాగే చాలా కంపెనీలు తమ తమ కార్యాలయసమయాన్ని 10-12గంటల నుంచి 14-16 గంటలకు పెంచాయి. దీంతో ఉద్యోగులపై ఒత్తిడి పెరిగిపోతోంది. అంతేకాకుండా ఉద్యోగులు భరించలేని పనిభారాన్ని కంపెనీలు మోపుతున్నాయనేఆరోపణలున్నాయి. ఇలాంటి చర్యల వల్ల ఉద్యోగులే విధులకు దూరమవుతున్నారని అంటున్నారు.

## వాణిజ్యం

## ఎలక్ట్రిక్ వాహనాలకు బిఐఎస్ కొత్త ప్రమాణాలు..

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రస్తుతం భారతీయ ఆటోమొబైల్ మార్కెట్ అంతా ఎలక్ట్రిక్ వాహనాల వైపు చూస్తోంది. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు కూడా పెద్ద ఎత్తున మన రోడ్లపై చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఎలక్ట్రిక్ వాహనాల భద్రత విషయంలో చాలా మందికి అనుమానాలున్నాయి. ముఖ్యంగా బ్యాటరీలు పేలుతున్న సంఘటనలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో అందరికీ వీటి భద్రతపై సందేహాలు నెలకొన్నాయి. అంతేకాకుండా ఇప్పటి వరకూ వాటికి క్రాష్ టెస్ట్‌లు కూడా ఎప్పుడు నిర్వహించలేదు. ఈ క్రమంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) చర్యలకు ఉపక్రమించింది. ఎలక్ట్రిక్ వాహనాల భద్రత, నాణ్యతను పెంచే లక్ష్యంతో రెండు కొత్త ప్రమాణాలను తీసుకొచ్చింది. అవి 'ఐఎస్ 18590:2024' 'ఐఎస్ 18606:2024. ఇవి ఎలక్ట్రిక్ వాహనాల కీలకమైన భాగాల భద్రత, నాణ్యతతో పాటు పవర్ ట్రెయిన్‌పై దృష్టిసారిస్తాయి. ఈ రెండు కొత్త ప్రమాణాలు మూడు విభాగాల్లోని వాహనాలకు వర్తిస్తాయి. అవి ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, గూడ్స్ ట్రక్కులు మూడు కేటగిరీల కింద ఉన్న అన్ని ఈవీలు కఠినమైన భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉన్నాయని బిఐఎస్ నిర్ధారిస్తుంది. ఈ కొత్త ప్రమాణాలు బ్యాటరీల భద్రత, పనితీరును నొక్కి చెప్పారు. అవి శక్తివంతమైనవి, సురక్షితమైనవి అని నిర్ధారిస్తాయి. దేశవ్యాప్తంగా ఈ-కార్ట్‌లు, ఈ-రిక్షాలకు ఆదరణ పెరుగుతుండడంతో ఇవి ఈవీలకు వేగంగా మారుతున్నాయి. ఇవి కార్లు, ట్రక్కుల కన్నా ఎక్కువగా ఉంటాయని బిఐఎస్ అభిప్రాయపడింది. దీనిని పరిష్కరించడానికి, బిఐఎస్ ఐఎస్ 18294: 2023ని ప్రవేశపెట్టింది. ఇది ప్రత్యేకంగా ఈ-రిక్షాలు, ఈ-కార్ట్‌ల భద్రతా ప్రమాణాల కోసం ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రమాణాలు నిర్మాణం నుంచి కార్యాచరణ వరకు వివిధ అంశాలు కవర్ చేస్తాయి. డ్రైవర్లు, ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయి. తాజా చేర్పులతో, బిఐఎస్ ఇప్పుడు ఛార్జింగ్ సిస్టమ్‌లతో సహా ఎలక్ట్రిక్



వాహనాలు, వాటి ఉపకరణాలకు సంబంధించి మొత్తం 30అంశాలలో కొత్త ప్రమాణాలను నిర్ధారించింది. బిఐఎస్ గతంలోనే ప్రమాణిక ఛార్జింగ్ ప్రొటోకాల్‌ని ప్రవేశపెట్టింది. అంతకుముందు సెప్టెంబర్ 1, 2022, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ద్విచక్ర, మూడు చక్రాల వాహనాలకు ఈవీ బ్యాటరీ పరీక్ష ప్రమాణాల ఏఐఎస్-156, నాలుగు చక్రాల కోసం ఏఐఎస్-038కి సవరణలను జారీచేసింది. కొత్త ఏఐఎస్-156, ఏఐఎస్-038 ప్రమాణాలను వాహన తయారీకి అవసరమైన సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రవేశ పెట్టింది.

## ఆన్‌లైన్ స్కామ్‌ల రక్షణకు 'ట్రూకాలర్ ఫ్రాడ్ ఇన్సూరెన్స్'

**ముంబై, జూన్ 30:** ప్రముఖ కాలర్ ఐడి సంస్థ ట్రూకాలర్ కొత్తగా ఒక ఫీచర్‌ను తీసుకొచ్చింది. వినియోగదారులను ఆన్‌లైన్ స్కామ్‌ల నుంచి రక్షించడానికి ఇన్సూరెన్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిని 'ట్రూకాలర్ ఫ్రాడ్ ఇన్సూరెన్స్' పేరుతో పిలుస్తారు. ఈ కొత్త పాలసీని తీసుకున్న వారు, ఆన్‌లైన్‌లో మోసపోయినట్లయితే వారికి రూ.10వేల వరకు కవరేజ్ లభిస్తుంది. అయితే ఇది ప్రస్తుతం ట్రూకాలర్ వార్షిక ప్రీమియం సబ్‌స్క్రైబర్‌లకు మాత్రమే అందుబాటులో ఉందఇ. ఈ పాలసీని ఆండ్రాయిడ్, ఐఒఎస్ రెండింటిలోనూ ట్రూకాలర్ యాప్‌లో పొందవచ్చు. మొదట ఇది ఇండియాలో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలో మిగతా దేశాల్లో వినియోగదారులకు లభిస్తుంది. భారతీయ యూజర్లకు ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ కల్పించడానికి హెచ్‌డిఎఫ్‌సి ఎర్గోతో కలిసి ఈ పాలసీని తీసుకొచ్చినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. దీనిని నేరుగా ట్రూకాలర్ యాప్‌లో పొందవచ్చు. వినియోగదారులు పాలసీని యాక్టివేట్ చేసుకున్న తర్వాత ఆన్‌లైన్‌లో మోసపోయినట్లయితే వారికి కవరేజ్ కింద రూ.10వేలు లభిస్తాయని అధికారులు తెలిపారు. ప్రీమియం సబ్‌స్క్రైబర్‌లను డిజిటల్ మోసాల నుంచి రక్షించడానికి ఇది బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



## చిక్కుల్లో క్వాంట్ ఫండ్స్ హౌస్..

**ముంబై, జూన్ 30:** ఫైనాన్షియల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఇటీవల జరిపిన సెర్చ్ ఆపరేషన్స్‌లో క్వాంట్ ఫండ్ హౌస్ చిక్కుల్లో పడింది. సదరు సంస్థపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం సన్నగిల్లు తోంది. ఈ నేపథ్యంలో పలువురు ఆయా స్కీమ్స్‌లో పెట్టిన తమ పెట్టుబడిని తిరిగి తీసుకునేందుకు ఎగబడుతున్నారు. ఇది కాస్తా మార్కెట్లలో గందరగోళానికి దారితీస్తోంది. పలువురు క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్స్ ప్రస్తుతం ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫ్రంట్ రన్నింగ్ కేసులో సెబి దర్యాప్తు తర్వాత 3 రోజుల్లోనే సుమారు 1,400 కోట్ల విలువైన పెట్టుబడులను రిడీమ్ చేసుకున్నారు. అంతేకాకుండా సంస్థకు చెందిన వివిధ స్కీమ్‌లలో తాజా పెటుట్బడులు, సిప్‌లను ప్రారం భించాలా లేదా అనే సందేహిస్తున్నారు. ఇప్పటికే కొనసాగుతున్న వాటిని కూడా నిలిపివేసేందుకు సిద్ధమవుతున్నారు. పెట్టుబడులను రిడీమ్




చేయడం అనేది వ్యక్తిగత నిర్ణయం. అది ఇన్వెస్టర్ అవస రాలపై పూర్తిగా ఆధారపడి ఉంటుంది. అయితే ఇప్పటికే ఉన్న పెట్టుబడులను కొనసాగించడం మంచి విధానం. పరిస్థితిపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఇన్వెస్టర్లు సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు అని మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ప్రతినిధి అన్నారు. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో ఇదే మొదటి ఫ్రంట్ రన్నింగ్ కేసు కాదని కూడా గుర్తుచేశారు. రెండేళ్ల క్రితం మరో పెద్ద ఎఎంసి విషయంలోనూ ఇలాగే జరిగినట్లు చెప్పారు. అయితే ఇప్పుడు ఆ ఫండ్ హౌస్ బలంగా బౌన్స్ అవుతుందని స్పష్టం చేశారు. ఎక్కువ కాలం ఇన్వెస్ట్‌మెంట్‌లో కొనసాగే వారు మంచి రాబడిని సొంతం చేసుకోవచ్చన్నారు. ఈ తరహా వ్యవహారాలు సర్వసాధారణమైనప్పటికీ, మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ భారీగా నియంత్రించబడుతుందని వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14